www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 38 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఆషాఢ బహుళ నవమి
29 జూలై-04 ఆగస్ట్ 2024
వెల : ₹20/-





# మసీదులైన మందిరాలు

ఇప్పుడున్న మసీదు హిందూ దేవాలయం శిథిలాల మీదే నిర్మించారు. అంతకు ముందు అక్కడ ఉన్నది హిందూ దేవాలయమేనని ఎలాంటి శషభిషలు లేకుండానే ఏఎస్ఐ లోకానికి వెల్లడించింది

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# ఖాండ్వాలోనూ కలియుగ దైవం

తిరుమల తిరుపతి ఏడుకొండలవాడు మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో మరింత దివ్యంగా దర్శనమిస్తున్నాడు. **81** అడుగుల ఎత్తయిన శ్రీవేంకటేశుని ప్రతిమను అక్కడ రాష్ట్ర పర్యాటక శాఖ ఏర్పాటు చేసింది. పర్యాటక రంగం విస్తరణ కోసం ఈ ఏర్పాటు చేశారు. దివ్యబాలాజీనగర్‌లో ప్రతిష్ఠించిన ఈ ప్రతిమ ఆధునిక కాలపు శిల్పకళా అద్భుతంగా చెబుతున్నారు. పట్టువస్త్రాలు, వజ్రవైఢూర్యాలతో నిత్యం దర్శనం ఇచ్చే ఈ ప్రతిమకు అన్ని రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. అగ్ని వల్ల, విద్యుత్ వల్ల ఎలాంటి ఆపద రాకుండా ఈ ఏర్పాట్లు ఉన్నాయి. ఒక వనంలో, ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించిన ఫౌంటేన్ సహా స్వామివారి ప్రతిమను దర్శించుకోవచ్చు. ఇక ఉన్నత ప్రమాణాలు కలిగిన లేజర్ దీపాల కాంతులు సరేసరి. ఈ స్వామివారితో మొత్తం **50** కుటుంబాల వారు ఉపాధి పొందుతారు.





భారతీయ సాహితీ ద్రష్ట
భండారు సదాశివరావు స్మారక

# కథల పోటీ

జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం
ప్రఖ్యాత సాహితీవేత్త భండారు సదాశివరావు స్మారక
'కథల పోటీ - 2024' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..

**ప్రథమ బహుమతి : రూ. 12000/-**
**ద్వితీయ బహుమతి : రూ. 7000/-**
**తృతీయ బహుమతి : రూ. 5000/-**

## నిబంధనలు :

1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 2 కథలకు మించి పంపరాదు.
4. కథ స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో డిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి.
6. పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
7. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.
8. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.

**కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 31 ఆగస్ట్, 2024**

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040–27561453 / 9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ –
సబ్ ఎడిటర్ : – 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

పెను తుపానులో, ఎదురుగాలిలో ఓడ నడిపే సరంగుకే అస్తిత్వ పోరాటం, దానిని నిలుపుకునే సామర్థ్యం జాజ్జ్వల్యమానంగా ఉంటాయి. వచ్చే సంవత్సరమే నూరో ఏటి మైలురాయి దగ్గరకు చేరుకునే మహోన్నత చారిత్రక సందర్భాన్ని దర్శించబోతున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చరిత్ర ఇందుకు నిదర్శనం. బ్రిటిష్ ప్రభుత్వం నిఘా మధ్య, ఆపై స్వతంత్ర భారతదేశం లోను కార్యకలాపాలు సాగించింది సంఘం. నేటికీ అప్రతిహతంగా సాగిస్తున్నది. రేపూ సాగుతాయి. కానీ శ్వేతప్రభుత్వం కంటే, నల్లదొరల కాంగ్రెస్ ప్రభుత్వమే సంఘం దారిని కంటకప్రాయం చేసింది. గాంధీజీ హత్య నెపంతో, అత్యవసర పరిస్థితి కాలంలో, అయోధ్యలో కట్టడం కూలినప్పుడు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించారు. మొదటి రెండు నిషేధాలలో ఆర్ఎస్ఎస్‌ను కూకటివేళ్లతో పెళ్లగించే ఉద్దేశం కనిపిస్తుంది. స్వతంత్ర భారతంలో ఎక్కువ కాలం పరోక్ష నిర్బంధంలోనే ఆర్ఎస్ఎస్ మనుగడ సాగించింది. అందులో భాగమే ప్రభుత్వోద్యోగులు సంఘంలో చేరడం మీద ఉన్న నిషేధం. 1966లో ఇందిరాగాంధీ తెచ్చిన ఈ నిషేధాన్ని జూలై 9, 2024న కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం తొలగించింది. ఇది చరిత్రాత్మక నిర్ణయం.

ఉద్యోగులు ఆర్ఎస్ఎస్‌లో సభ్యులు కారాదంటూ 'సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ 1964' కింద మొదట 1966లో కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధం తెచ్చింది. ఇందిర ఎంతో అసబద్ధంగా, క్రూరంగానే వ్యవహరించారు. ఒక దేశభక్త సంస్థను, ఏదో ఒక సందర్భంలో ఆమె తండ్రి నెహ్రూ, ఆ నెహ్రూకు మార్గదర్శకుడు గాంధీజీ మంచిమాటలు చెప్పిన ఆర్ఎస్ఎస్‌ను నిషేధించారామె. పైగా జమాత్ ఎ ఇస్లామ్‌ను, ఆర్ఎస్ఎస్‌ను ఒకే గాట కట్టారు. 'సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్ 1964'లో 1నుంచి 5 వరకు ఉన్న ఉప నిబంధనల ప్రకారం, ఎన్నికలలో భాగస్వాములైన రాజకీయ పార్టీలకి అనుబంధంగా ఉండే ఏ సంస్థలోను ఉద్యోగులు సభ్యులుగా ఉండరాదు. వాటి కార్యకలాపాలలో పాల్గొనకూడదు. మొదట లేకున్నా 1969లో ఆనంద్‌మార్గ్‌ను కూడా ఇందులో చేర్చారు. అత్యవసర పరిస్థితి కాలంలో ఈ నిబంధననే ఇంకాస్త కఠినం చేశారు. జూలై 3,4, 1975 ఇచ్చిన ఆదేశాల ప్రకారం

**శాలివాహన 1946 శ్రీ క్రోధి ఆషాడ బహుళ నవమి**

## లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

**మసీదులైన మందిరాలు**

6లో



17

ధారావాహిక నవల
**జన్మ**
– సంబరాజు లీల (లట్టుపల్లి)

20లో



సత్యం

**ఏమి 'సేతు'రా రామా..!**

26లో

# జాగృతి

## సంపాదకీయం

ఆర్ఎస్ఎస్, జమాత్ ఎ ఇస్లాం, ఆనందమార్గ్, సీపీఐ (ఎంఎల్)లలో ప్రభుత్వోద్యోగులు సభ్యులు కారాదు. ఇది 1971 నాటి డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ మేరకు అమలులోకి తెచ్చారు. సంబంధం ఉన్నట్టు రుజువైతే ఏడేళ్ల జైలు, జరిమానా కూడా అనుభవించవలసి ఉంటుంది. కానీ జనతా ప్రభుత్వం హయాంలో ఈ నిషేధం ఎత్తివేసినా, ఇందిర తిరిగి అధికారంలోకి వచ్చాక మళ్లీ అక్టోబర్ 28, 1980న ప్రవేశపెట్టారు.

దేశంలో చాలా ప్రభుత్వ రంగ సంస్థలు సీపీఐ, సీపీఐ (ఎం) అనుబంధ కార్మిక సంఘాల అదుపాజ్ఞలలో ఉండేవి. ఇప్పటికీ కొన్ని వాటి చెప్పుచేతులలోనే

# తొలగిన నిషేధం

నడుస్తున్నాయి. బ్యాంకులు, తపాలా, కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమలు అన్నింటిలోను చిరకాలం ఆ సంఘాలే గుత్తాధిపత్యం సాగించాయి. వామపక్షాలు నామమాత్రంగా మిగిలినా నాటి కార్మిక సంఘాల క్రీనీడలు ఇప్పటికీ ప్రభుత్వాలను వేధిస్తున్నాయి. వాటి మీద లేని నిషేధం ఆర్ఎస్ఎస్ అభిమానుల మీద విధించాయి కాంగ్రెస్ ప్రభుత్వాలు.

ప్రథమ ప్రధాని నెహ్రూ మొదలు ఇవాళ్టి రాహుల్ గాంధీ వరకు ఆర్ఎస్ఎస్‌ను ద్వేషించేవారే. ఆర్ఎస్ఎస్‌ను నిందించి పబ్బం గడుపుకోవడం గాంధీ-నెహ్రూ వంశీకుల తొలి అర్హత. దేశం మీద ప్రేమ, ఇక్కడి జీవన విధానం పట్ల గౌరవం, సంస్కృతి ఎడల గాఢ అనుబంధం కలిగి ఉన్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. భారతదేశంలో జన్మించిన ప్రతి పౌరుడు తమ సోదరుడేనని భావించడమే స్వయం సేవకుల తొలిపాఠం. ఆర్ఎస్ఎస్ మత సంస్థ కాదని 1949లోనే భోగరాజు పట్టాభిసీతారామయ్య స్పష్టంగా చెప్పారు. గాంధీజీ హత్యానంతరం కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాలతోనే, రాజ్యాంగబద్ధంగానే సంస్థ నడుస్తుందని నాడు పెద్దలు హామీ ఇచ్చి, అదే విధంగా నడిచారు. ఈ సందర్భంగా మైసూరు హైకోర్టు 1966లో ఇచ్చిన తీర్పును గుర్తు చేసుకోవాలి. ఆర్ఎస్ఎస్ సభ్యత్వం న్యాయాధికారి ఉద్యోగానికి అనర్హత కాజాలదని ఆ కోర్టు చెప్పింది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం సెక్యులరిజానికి వ్యతిరేకం కాదనీ, అహింసాయుత పంథాలోనే ఆ సంస్థ పనిచేస్తున్నదనీ అదే కోర్టు విస్పష్టంగా చెప్పింది. భారతదేశం సంఘాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకుంటున్న కాలమిది. మారనిదల్లా కాంగ్రెస్ ఆలోచనా ధోరణే. దేశ విద్రోహక చింతనలతో, అవినీతితో, విభజన రాజకీయాలతో, మాఫీయాల ప్రభావంతో సర్వ భ్రష్టమైన కాంగ్రెస్, సర్వోత్కృష్ట సంస్థగా ప్రపంచం ముందు నిలిచిన ఆర్ఎస్ఎస్‌ను విమర్శించడమే ఈ శతాబ్దపు వికృతి. జాతీయతకు వ్యతిరేకంగా నిర్మాణమవుతున్న వాతావరణాన్ని స్వాగతించడానికి కాంగ్రెస్ కూటములు కదుతున్నది. నాలుగు స్థానాలకోసం, పది ఓట్లకోసం వందేమాతరం అనడానికి అంగీకరించనివారితో చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నది.

ఈ నేపథ్యంతో చూస్తే కేంద్రం తీసుకున్న నిర్ణయం జాతి శ్రేయస్సును కోరేదే. స్వయంసేవకులు ఏ రంగంలో ఉన్నా దాని అస్తిత్వాన్ని రక్షించేవారే తప్ప, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల అనుబంధ సంస్థల మాదిరిగా విధ్వంసానికి ఒడిగట్టే వారే కాదు. అయినా ఈ నిషేధం తొలగింపు లాంఛనమే. దేశం పట్ల కనీస జవాబుదారీతనం ఉన్న ఎవరైనా వారి మనసులో సంఘం ఉంటుంది. చేతలలో సంఘ కార్యం ఉంటుంది. అర్బన్ నక్సల్స్‌తో, దేశం పట్ల పౌరుడికో బాధ్యత ఉంటుందన్న స్పృహ కాస్తయినా లేని వారితో, లంచగొండులతో ప్రభుత్వ రంగాలు నిండిపోకుండా ఇది కాపాడుతుంది కూడా. సంఘ్ నిర్మాణం, ప్రయాణం, సిద్ధాంతం ఎప్పటికీ మార్గదర్శకమే. మౌన విప్లవానికి కేంద్ర బిందువు సంఘం. ★

**29 జూలై 2024, సోమవారం** | **అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్**



34లో

కథ

**బోడి గుట్ట**

- ఆర్.సి. కృష్ణస్వామిరాజు





| | | |
|---|---|---|
| 'ప్రపంచాన్ని స్తంభింపచేసిన మైక్రోసాఫ్ట్ అంతరాయం!' | - | 12 |
| డేటాబేస్ గల్లంతు..మరోసారి సమగ్ర సర్వే...!! (తెలంగాణ) | - | 14 |
| విధ్వంసం నుంచి ప్రగతిపథంలోకి... (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| బంగ్లాదేశ్‌లో 'కోటా' మంటలు (అంతర్జాతీయం) | - | 24 |
| రంగస్థల లక్ష్మీకళ (మహిళ) | - | 28 |
| నగర్వాలా ఎవరో ఇందిరకు తెలియదా? (పుస్తక పరిచయం) | - | 30 |
| జమ్ములో ఏం జరుగుతోంది? (జాతీయం) | - | 34 |
| టెన్నిస్ 'హాల్ ఆఫ్ ఫేమ్'లో ఇద్దరూ ఇద్దరే! (క్రీడ) | - | 43 |
| బాలజాగృతి | - | 46 |
| అంచనాలు అందుకోలేక తడబడిన 'డార్లింగ్'! (సినిమా) | - | 50 |

అదంతా లాంఛనమని ప్రపంచానికి తెలుసు. ఎన్ని సర్వేలు చేసినా వెలుగు చూసేది ఆ ఒక్క వాస్తవమేనని తెలుసు. అది తిరుగులేని చారిత్రక సత్యమేనని తెలుసు. భారతభూమిలోని వేలాది హిందూ దేవాలయాలు ముస్లిం దురాక్రమణదారుల మతోన్మాదంతో అపవిత్రమైనాయని, ధ్వంసమైపోయాయని చరిత్ర ఘోషిస్తున్న సంగతీ తెలుసు. మధ్యప్రదేశ్‌లోని భోజ్‌శాల 'కట్టడం' గురించి వెల్లడైనది అలాంటి మరొక సత్యమే. ధార్ అనే చోట ఇది ఉంది. ధార్ ఒకప్పటి సంస్థానం. భోజ్‌శాల ఆలయం-కమాల్ మౌలానా మసీదు అంటూ పిలుస్తున్న ఈ కట్టడం అంతకు ముందే ఉన్న హిందూ దేవాలయం మీద నిర్మించినదేనని భారత పురావస్తు పరిశోధన శాఖ (ఏఎస్ఐ) తేల్చి చెప్పింది. మార్చి 22, 2024-జూన్ 30, 2024 వరకు ఆ ఆలయం-మసీదు ప్రాంగణంలో జరిపిన సర్వే చాటిన వాస్తవమిదే. ఈ మేరకు 150 పేజీల నివేదికను ఇండోర్‌లోని ఎంపీ హైకోర్టు ధర్మాసనానికి జూలై 15న సమర్పించింది. ఇప్పుడున్న మసీదు హిందూ దేవాలయం శిథిలాల మీదే నిర్మించారు. అంతకు ముందు అక్కడ ఉన్నది హిందూ దేవాలయమేనని ఎలాంటి శషభిషలు లేకుండానే లోకానికి వెల్లడించింది. ఈ నివేదిక రూపొందించినది ఏఎస్ఐ అయినా, సమర్పించినది హైకోర్టుకే అయినా యథాప్రకారం ముస్లిం మత పెద్దలకు ఆగ్రహం వచ్చింది. పనిలో పనిగా ఉదారవాదులకి పూనకం వచ్చింది.





# మసీదులైన

భోజ్‌శాలను తిరిగి సాధించుకోవడానికి హిందువులు పెద్ద పోరాటమే ఆరంభించవలసి వచ్చింది. ఎప్పుడో 1552లో ఆరంభమైంది. మొగలులు, ఆంగ్లేయులు, స్వతంత్ర భారతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు హిందువులను చాలా హింసించారు. కాంగ్రెస్ హయాంలో వివక్ష సుస్పష్టం. అయినా సాధారణ హిందువులు ఆరంభించిన ఈ ఉద్యమం పాక్షికంగానే అయినా ఇప్పటికి విజయం సాధించింది. ప్రాంగణంలోకి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిషేధించిన ప్రవేశహక్కును తిరిగి సాధించుకున్నారు. ఇక్కడి అమ్మవారి విగ్రహాన్ని బెంగాల్ విభజన కుట్రదారు కర్జన్ ఇంగ్లండ్ తరలించాడు. ఇప్పుడు న్యాయపోరాటం ద్వారా హిందువులు భోజ్‌శాలమీద కాషాయ జెండా ఎగురవేసే ప్రయత్నంలో ఉన్నారు. తమవైన ప్రార్థనా స్థలాల కోసం, పురాణ ప్రశస్తి కలిగిన పుణ్యతీర్థాల కోసం హిందువులు ఆరంభించిన న్యాయపోరాటాలు అయోధ్యతోనే ఆగిపోలేదు. దేశంలో పలుచోట్ల కొత్త పోరాటాలు జరుగుతున్నాయి. కొందరి వాదన ప్రకారం ముస్లింల పాలనలో 60,000 హిందూ దేవాలయాలు ధ్వంసమైనాయి. ఇంకొందరి వాదన ప్రకారం 30,000 నుంచి 40,000 హిందూ దేవాలయాలు ముస్లిం మతోన్మాద కరవాలానికి ఛిద్రమయ్యాయి. వీటిలో ప్రతి ఒక్క హిందూ దేవాలయం మాకు పవిత్రమైనదేనని కొన్ని హిందూ సంఘాలు గర్జిస్తున్నాయి. వీటి కోసమే ఇప్పుడు న్యాయపోరాటం ఆరంభమైంది. ఒకదాని తరువాత ఒకటిగా వీటిని స్వాధీనం చేసుకోవాలన్నదే హిందూ సంఘాల ఆశయం.

## సర్వే సాక్షిగా అది వాగ్దేవి ఆలయం

భోజ్‌శాల పేరుతో ప్రసిద్ధమైన ధార్‌లోని ఆ కట్టడం ఒకప్పటి హిందూ ఆలయం, అంటే సరస్వతి అమ్మవారి ఆలయం. కాబట్టి అక్కడ ముస్లింల నమాజ్‌ను నిషేధించాలని హిందువులు న్యాయ స్థానాన్ని కోరుతున్నారు. ఈ మేరకు హిందూ సంఘాలు దాఖలు చేసిన వ్యాజ్యంతో మధ్యప్రదేశ్ హైకోర్టు సర్వే జరపవలసిందిగా మార్చి 11, 2024న ఏఎస్ఐని ఆదేశించింది. సర్వేలో నిగ్గు తేలిన నిజాలన్నీ పొల్లుపోకుండా హిందువులు చెబుతున్నదానికీ, వాదిస్తున్న దానికీ అనుగుణంగానే ఉన్నాయి. ఆ సర్వే ప్రకారం ఈ ప్రాంగణంలో 94 గ్రంథాలు దొరికాయి. 106 స్తంభాలు, 82 పిలాస్టర్లు,



# మందిరాలు

31 పునాతన నాణేలు, 150 శాసనాలు బయటపడ్డాయి. వినాయకుడు, బ్రహ్మదేవుడు దేవేరులతో కలసి ఉన్న ప్రతిమలు దొరికాయి. నరసింహ, భైరవ మూర్తులు కూడా బయటపడ్డాయి. ఈ ఆధారాలను బట్టి ఇది పూర్వం సరస్వతీ అమ్మవారి కోసం లేదా చారిత్రకంగా ప్రసిద్ధమైన వాగ్దేవి కోసం నిర్మించిన ఆలయం కావచ్చునని ఏఎస్ఐ వెల్లడించింది. ఇది సరస్వతీ అమ్మవారి ఆలయమేనని చిరకాలంగా ధార్ ప్రాంతం లేదా మాల్వా ప్రాంత హిందువులు విశ్వసిస్తున్నారు.

నివేదిక ఇంకా ఇలా చెప్పింది. శాస్త్రీయ పరిశోధనలు, సర్వే, పురావస్తు తవ్వకాలు, జరిపిన అధ్యయనం, విశ్లేషణ, తవ్వకాలలో బయల్పడిన శిథిలాలు, శిల్పాలు, శాసనాలు, వాస్తు, శైలి, శిల్పశైలిలను బట్టి ఇప్పుడు ఉన్న కట్టడం పూర్వం ఉన్న వేరొక కట్టడం మీద నిర్మించినదేనని చెప్పగలమని కోర్టుకు సమర్పించిన ఏఎస్ఐ నివేదిక వెల్లడించింది. ఇందుకు సంబంధించిన కొన్ని బలమైన ఆధారాలు కూడా ఏఎస్ఐ కోర్టు ముందు ఉంచింది. మొదట ఉన్న ఒక రాతి కట్టడం పైననే ఇప్పుడున్న రాతి కట్టడాన్ని మలిచారని, దానినే మసీదుగా మార్చారని దొరికిన శిలాశాసనాల భాగాలు, శిథిలశిల్పాలు, వాస్తుజాడలను బట్టి చెప్పవచ్చునని నివేదిక స్పష్టం చేసింది. మొదటి కట్టడం 11వ శతాబ్దానికి చెందినదనీ, దాని మీదనే ప్రస్తుత కట్టడాన్ని నిర్మించారనీ, ఇది 14వ శతాబ్దానికి చెందినదనీ నివేదికలో తెలియచేశారు. కొత్త కట్టడం ఆదరబాదరా నిర్మించినదేనని తేలింది. పాత కట్టడంలోని కొంత పాలరాయిని, కొంత సున్నపు రాయిని కొత్త కట్టడం కోసం ఉపయోగించారు.



భోజ్‌శాల వెలుపల నుంచి

## హిందూ ప్రతీకలు, చారిత్రక ఆధారాలు

హిందూధార్మిక గ్రంథాలలో, శిల్పాలలో కనిపించే సింహం, ఏనుగు, గుర్రం, కుక్క, కోతి, పాము, తాబేలు, హంస, పక్షి బొమ్మలు కూడా లోపల కనిపించాయి. ఒక రాయి మీద కూర్మావతారం కనిపించింది. విష్ణువు గురించి ప్రాకృత భాషలో ప్రస్తావించే పంక్తులు చెక్కారు. రెండు సర్పబంధ శాసనాలు దొరికాయి. వాటిలో ఒక దాని మీద సంస్కృత శ్లోకం ఉంది. ఈ శాసనాలు 11,12 శతాబ్దాలకు చెందినవి. అనుష్టుప్ ఛందస్సులో రాసిన మరొక రెండు శ్లోకాలు కూడా రాళ్ల మీద దొరికాయి. అందులో ఒకటి భోజుడి వారసులు ఉదయాదిత్య, నరవరమాన్‌లను కీర్తించింది. కాబట్టి ఇది నిస్సందేహంగా భోజుడు నిర్మించగా, ఆయన వారసులు పోషించిన విద్యా సంస్థ, అదే ఆలయం కూడా. మొదట ఇది ఆలయంగానే ఉండేది. ఈ సంగతిని మదన్ అనే కవి తన నాటకంలో ప్రస్తావించాడు. ఆయన వర్ణించిన సరస్వతి మాత విగ్రహమే ఇప్పుడు లండన్ మ్యూజియంలో ఉంది. అచ్చం అలాగే ఉండే మరొక శిల్పాన్ని చెక్కి అక్కడ ప్రతిష్ఠించారు. శివపురాణం ప్రస్తావించే కీర్తిముఖం కూడా ఈ ప్రాంగణంలో లభ్యమైంది. దక్షిణపు గోడ, పశ్చిమ ప్రాంతంలోని నిర్మాణం మీద అనేక చిన్న చిన్న బొమ్మలు యథాతథంగానే ఉన్నాయి. మనుషుల బొమ్మలు లేదా జంతువుల బొమ్మలు మసీదుల మీద నిషేధం. స్తంభాలు, గోడల మీద కొన్ని ఆకృతులను ధ్వంసం చేశారు. ఖిల్జీ వంశీకుడు ఒకటో మహ్మద్ షా (1455) స్మారక కట్టడం (ధార్‌లోనే) మీద అబ్దుల్లా షా ఛంగాల్ వేయించిన శాసనం ప్రకారం తమ మనుషులు కొందరు అక్కడి ప్రార్థనాలయాన్ని ధ్వంసం చేసి మసీదుగా మార్చారు. ఈ కట్టడం గురించి ఆ శాసనంలో చేసిన వర్ణన కూడా సరిపోలుతున్నది.

ఈ నివేదిక పట్ల హిందూ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. కాశీ, అయోధ్యల మాదిరిగానే భోజ్‌శాల కూడా తన పూర్వపు అస్తిత్వాన్ని తిరిగి చాటుకుంటుందని తమకు తెలుసునని హిందూ ఫర్

ఇవేమీ ఉండవు. ఫలితాలు కూడా ఈ పోరాటంలో వేగంగా, స్పష్టంగా లభిస్తున్నాయి. మొదట హిందూ సంఘాలు కింది కోర్టులకు వెళుతున్నాయి. తరువాత ఆ వివాదాలు పై కోర్టులకు వస్తున్నాయి. వారణాసిలోని జ్ఞానవాపి మసీదు వివాదం కూడా కోర్టుల ప్రమేయంతో అనేక మలుపులు తిరిగి వేగంగానే ఒక కొలిక్కి వచ్చింది. అక్కడ కూడా హిందూ దేవాలయ శిథిలాల మీదనే మసీదు వెలిసిందని ఏఎస్ఐ తేల్చింది. అయితే మథురలో కూడా సర్వే జరగవలసిన ఉన్నప్పటికీ సుప్రీంకోర్టు స్టేతో ఆగిపోయింది. ఈ వ్యాజ్యాలన్నింటిలోను హిందూ సంఘాల వాదన ఒక్కటే. మధ్య యుగాల నాటి ఏ ముస్లిం కట్టడమైనా హిందూ దేవాలయ అవశేషాల మీద నిర్మించినవే. కాబట్టి హిందువుల ఆలయాలను హిందువులకు తిరిగి అప్పగించాలి. కానీ 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం ప్రకారం ఆగస్ట్ 15, 1947కు ముందు కట్టడాలు ఏ అస్తిత్వానికి చెందినవే దానికే చెందాలంటూ ముస్లింలు వాదిస్తున్నారు. ఈ చట్టం మీద న్యాయ



భోజ్‌శాల అంతరాలయాలు..



జస్టిస్ సంస్థ సభ్యుడు ఆశిష్ గోయెల్ అన్నారు. కానీ ముస్లిం సంఘాలు మాత్రం, అప్పుడే ఏమైంది? దీని మీద తుది నిర్ణయం తీసుకోవలసినది సుప్రీంకోర్టు మాత్రమే అంటున్నాయి.

**చిచ్చు రేపిన కాంగ్రెస్**

ఈ ప్రాంగణంలో ఇరువర్గాలు ప్రార్థనలు చేసేవే. హిందువులు కట్టడంలో కేంద్ర బిందువు వంటి, గుమ్మటి కింది ప్రదేశంలో పూజలు చేస్తారు. ముస్లింలు ఒక్క శుక్రవారం మాత్రం నమాజ్ చేస్తారు. నిజం చెప్పాలంటే ఇలా ప్రశాంతంగానే రెండు వర్గాలు ప్రార్థనలు చేసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1997లో వివాదం రేగడానికి వీలుగా సాధారణ ప్రజల ప్రవేశం మీద నిషేధం విధించింది. కాని నమాజ్ చేసుకోవడానికి ముస్లింలను అనుమతించింది. అంటే నిషేధం హిందువుల మీదే. ఆ నేపథ్యంలో ఏప్రిల్ 7, 2003న ఏఎస్ఐతో రెండు వర్గాలు ఒక ఒప్పందం చేసుకున్నాయి. దాని ప్రకారం మంగళవారం హిందువులు పూజలు చేసుకోవచ్చు. శుక్రవారం ముస్లింలు నమాజ్ చేయవచ్చు.

నిజానికి భోజ్‌శాల వివాదానికీ, వారణాసి, మథుర ఆలయాల వివాదానికి చాలా సామ్యం ఉంది. హిందూ దేవాలయాలను తిరిగి హిందువులకు అప్పగించాలంటూ ఇటీవలి కాలంలో మొదలైన ఉద్యమం భిన్నమైది. కొన్ని హిందూ సంఘాలు తమ విశ్వాసాలను కాపాడుతూ తమ ఆలయాలను తిరిగి అప్పగించాలని న్యాయపోరాటం చేస్తున్నాయి. ఇందులో ఊరేగింపులు చేయడం, సెక్యులర్ పోలీసుల చేత లాఠీ దెబ్బలు తినడం, ప్రాణత్యాగాలు పరమైన సందేహాలు ఉన్నాయి.

భోజ్‌శాలను 1909లో రక్షిత కట్టడంగా, 1951లో జాతీయ ప్రాధాన్యం కలిగిన పురావస్తు అవశేషమని ప్రకటించారు. ప్రస్తుతం ఇది ఏఎస్ఐ సంరక్షణలో ఉంది. అంటే 1958లో తీసుకువచ్చిన చట్టం మేరకు ఏఎస్ఐ రక్షణ కిందకు వచ్చింది. కాబట్టి 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం పరిధిలోకి భోజ్‌శాల రాదు. భోజ్‌శాల కట్టడంలో నమాజ్‌ను వ్యతిరేకిస్తూ మే, 2022లో హిందూ ఫ్రంట్ ఫర్

జస్టిస్ అనే హిందూ హక్కుల సంస్థ కోర్టును ఆశ్రయించింది. అందుకు కారణం 2003లో ఇక్కడ హిందువులు నిత్య పూజలు జరపకుండా ఏఎస్ఐ నిషేధించింది. హిందూ సంఘం వ్యాజ్యం మేరకు ఇందోర్ హైకోర్టు ధర్మాసనం శాస్త్రీయ సర్వే జరపాలని ఆదేశించింది. మొదట సర్వే నివేదిక సమర్పణకు ఆరు వారాలే ఇచ్చినా, తరువాత పద్నాలుగు వారాలకు పెంచింది. ముస్లింల వైఖరిని అనూహ్యం కాదు. ఎన్ని ఆధారాలు చూపించినా అవి హిందూ కట్టడాలుగా అంగీకరించడానికి వారు సిద్ధంగా లేరు. ఇక హిందువులకు అప్పగించడం అన్న ప్రక్రియ కోర్టుల ద్వారా మాత్రమే జరుగుతుంది.

**ఏమిటీ భోజ్‌శాల?**

భోజ్‌శాల మూలాలు ఎక్కడ ఉన్నాయి? ఆ కట్టడం పేరులోనే అందుకు సంబంధించిన ఆధారం ఉంది. అది భోజుడి (క్రీస్తుశకం 1000–1055) జీవితంతో ముడిపడి ఉన్న కట్టడం. పార్మార్ వంశానికి చెందిన పాలకునిగా చరిత్రలో ఆయనకు సుస్థిర స్థానం ఉంది. సరస్వతి అమ్మవారి ఆలయం క్రీస్తుశకం 1034 సంవత్సరంలో నిర్మించారని చరిత్రకారులు భావిస్తారు. రాజస్తాన్ నుంచి ఒడిశా వరకు, ఇటు మధ్యప్రదేశ్ నుంచి మహారాష్ట్ర వరకు సామ్రాజ్యాన్ని విస్తరించిన భోజుడే దీని నిర్మాత. ధార్‌లోనే ఆ ఆలయం ఉంది. అదే భోజుడి రాజధాని. భోజ్‌శాల అంటే భోజున మందిరం లేదా సభ అని అర్థం. కాళిదాసు, వరాహ మిహిరుడు వంటి వారు ఆయన ఆస్థానంలోని వారేనని చరిత్ర. ఆయనే భోజ్‌శాల పేరుతో విద్యాలయం ఆరంభించారు. సుదూర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడకు విద్యార్థులు వచ్చేవారు. హిందువులు సరస్వతీ అమ్మవారి ఆలయంగా, అంటే వాగ్దేవి ఆలయంగా భావిస్తారు. తరువాత ఈ విద్యాకేంద్రాన్ని భోజుని వారసులు పోషించారు. చాలా ఆలయాల మాదిరిగానే భోజ్‌శాల వెనుక గాథ కూడా ఇటీవలి వరకు మరుగున ఉండిపోయింది. అక్కడ శాస్త్రీయ సర్వే నిర్వహించాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఏఎస్ఐని ఆదేశించడంతో ఒక్కసారిగా దేశం దృష్టిలో పడింది. ఆ సర్వే సరికాదంటూ ముస్లిం సంఘాలు సుప్రీం కోర్టుకు వెళ్లడం, అక్కడ కూడా సర్వేను నిరోధించలేమంటూ సమాధానం రావడం కట్టడం గురించి ఇంకాస్త ఆసక్తి రేపింది.



కోనేరు

**మౌలానా మసీదుగా ఎలా మారింది?**

భోజ్‌శాలను ముస్లింలు కమాల్ మౌలానా మసీదుగా చెబుతారు. భోజుడు పాలించిన ఉజ్జయినీ తదితర ప్రదేశాలు ఉన్న మాల్వా ప్రాంతానికి ముస్లిం ఫకీర్‌గా చెప్పుకునే కమాల్ మౌలానా క్రీస్తుశకం 1269లో మొదట వచ్చాడు. ఆనాడే అతడు హిందువులను ఇస్లాంలోకి మార్చడానికి కిరాతకంగా వ్యవహరించాడు. ఇతడే మాల్వా గురించి పూర్తి వివరాలు సేకరించి అల్లావుద్దీన్ ఖిల్జీకి అందచేశాడు. అల్లావుద్దీన్ బానిస వంశీకులలో అత్యంత క్రూరుడిగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వాడు. ఇతడే 1305 ఆ ఆలయం మీద దాడి చేశాడు. ఇదే ఆ ఆలయం మీద జరిగిన తొలి ముస్లిం దాడి. రాజా మహాకాల్ దేవ్‌ను యుద్ధంలో ఓడించి ఇతడు ఆలయం మీదకు వెళ్లాడు. అక్కడ ఉన్న 1200 మంది విద్యార్థులు మతం మారడానికి నిరాకరించారు.

సరస్వతి అమ్మవారి ఆలయంలోనే విజయ్ మందిర్ లేదా సూర్య మందిర్‌ను ధ్వంసం చేసినవాడు దిలావర్ ఖాన్. 1401 ఇతడే ఆలయంలో కొంత భాగం దర్గాగా మార్చాడు. సరిగ్గా ఇప్పుడు ముస్లింలు నమాజ్ చేసే ప్రదేశం ఒకప్పుడు సూర్య మంటపం ఉన్నదే. దిలావర్ నిర్మించిన దర్గాయే తరువాత లాత్ మసీదు అయింది. 1514లో దాడి చేసిన మహమ్మద్ షా ఆలయం మొత్తాన్ని దర్గాగా మార్చాలని అనుకున్నాడు. కానీ ఆలయానికి బయట ఉన్న భూమిని ఆక్రమించి అక్కడ కమాల్ మౌలానా మక్బారా నిర్మించాడు. అప్పటికి కమాల్ మౌలానా మరణించి 204 ఏళ్లు గడిచాయి. ఈ పరిణామాల ఆధారంగానే భోజ్‌శాల ఒక దర్గా మాత్రమేనని నిరూపించడానికి కుట్రలు సాగాయి. 1552లో మేదినీరాయ్ అనే హిందూవీరుడు సైన్యాన్ని సమీకరించుకుని మహ్మద్ ఖిల్జీని ఓడించాడు. మేదినీరాయ్ ధార్ కోటలో వేలాదిమంది ముస్లిం సైనికులను చంపాడు. 900 మందిని నిర్బంధించాడు. ఆ సమయంలోనే మార్చి 25, 1552లో ధార్ కోటలో పనిచేసే ఒక ముస్లిం సైనికుడు సయద్ మసూద్ అబ్దుల్ సామర్ఖండ్ వెన్నుపోటు పొడిచి ముస్లిం సైనికులను విడిపించాడు. తరువాత ఇతడిని మేదినీరాయ్ చంపాడు. చిత్రంగా ఇప్పటికీ ధార్ కోటలో సయద్ మసూద్‌ను బందీ ఛోడ్ దాతా పేరుతో పూజిస్తారు.

**ఇంగ్లండ్‌కు తరలిన వాగ్దేవి ప్రతిమ**

1703లో మాల్వా మరాఠాల పరమైంది. దీనితో ముస్లింల పాలన అంతమైంది. 1826లో మాల్వాను ఈస్టిండియా కంపెనీ ఆక్రమించింది. కంపెనీ కూడా భోజ్‌శాల మీద దాడి చేసింది. ఆలయంలో కొంత భాగం ధ్వంసం చేసింది. 1902లో కర్జన్ ఇక్కడి అమ్మవారి విగ్రహం (వాగ్దేవి)ని ఇంగ్లండ్ తరలించాడు (కొందరి వాదన ప్రకారం 1857 నాటికే ఆ ప్రతిమ ఇంగ్లండ్ చేరింది). 1930లో ముస్లింలు భోజ్‌శాలలో నమాజ్ చేయడానికి ప్రయత్నం చేశారు. ముస్లిం పాలన అంతమైన తరువాత జరిగిన ఆ



మరోక అంతరాలయం







భోజ్‌శాలలో...

ప్రయత్నం విఫలమైంది. ఆర్యసమాజ్, హిందూ మహాసభ కార్యకర్తలు ముస్లింలను దిగ్విజయంగా నిరోధించారు. 1952లో భోజ్‌శాలను భారత పురావస్తు శాఖకు అప్పగించారు. ఆ సంవత్సరమే ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభ హిందువులను చైతన్యవంతం చేసే పని ఆరంభించాయి. శ్రీమహా రాజా భోజ్‌స్మృతి వసంతోత్సవ్ సమితి ఏర్పడింది.

ఈ పరిణామాల తరువాత హఠాత్తుగా భోజ్‌శాలకు చెందిన నిజమైన అమ్మవారి ప్రతిమ గురించిన సమాచారం వెల్లడైంది. 1961లో డాక్టర్ విష్ణు శ్రీధర్ వాకంకర్ అనే పురావస్తు శాస్త్రవేత్త, రచయిత లండన్ మ్యూజియంకు వెళ్లారు. అక్కడ ఆయన చూసిన అమ్మవారి ప్రతిమ భోజ్‌శాల లోనిదేనని గుర్తించారు. అప్పుడే ఆయన ఆ మ్యూజియం అధికారులతో చర్చించారు. స్వదేశానికి వచ్చి 1961లో ప్రథమ ప్రధాని నెహ్రూను, 1977లో ఇందిరాగాంధీని కలుసుకుని వాగ్దేవి ప్రతిమ వివరాలు అందించారు. కానీ ఆ ఇద్దరూ కూడా ఆ ప్రతిమను వెనక్కి తెచ్చే ప్రయత్నమేదీ చేయలేదు. సరిగ్గా రెండు దశాబ్దాలకు మళ్లీ ముస్లిం పాలన ప్రవేశించినంత పనైంది. మార్చి 12, 1997లో నాటి ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ చిరకాలంగా హిందువులు చేసుకుంటున్న పూజలను నిషేధించాడు. అయితే ముస్లింలు నమాజ్ చేయడానికి అనుమతి యథాతథంగా కొనసాగించాడు. ముస్లింలు యథాప్రకారం శుక్రవారం నమాజ్ చేయవచ్చు. హిందువులు లోపలికి వెళ్లవచ్చు. పూజలు చేయరాదు.

### తలొగ్గిన దిగ్విజయ్‌సింగ్

హిందువులలో అప్పటికే పెరిగిన చైతన్యం కారణంగా భక్తుల రాక పెరిగింది. 2002లో వసంత పంచమికి జనం పోటెత్తారు. ఇది చూసి సెక్యులరిస్టులు కమాల్ మౌలానా జయంతి కార్యక్రమం ఆరంభించారు. ఆ రోజు మధ్యాహ్నం 1 గంట వరకే హిందువులను అనుమతించారు. తరువాత ముస్లింల కార్యక్రమాలు మొదలు పెట్టాలి. రద్దీ బాగా ఎక్కువైంది. అదుపు చేసే సాకుతో పోలీసులు హిందువులను

## భోపాల్ జామా మసీదు కూడా..



మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో చౌక్ బజార్ ప్రాంతంలో ఉన్న 19వ శతాబ్దానికి చెందిన జామా మసీదు శివాలయం మీద కట్టారని, దీనిని హిందువులకు అప్పగించాలని సంస్కృతి బచావ్ మంచ్ 2022 మే మాసంలో ఒక ఉద్యమం ఆరంభించింది. అంతకు ముందు కూడా ఈ డిమాండ్ ఉన్నప్పటికీ మే 20 ప్రాంతంలో కొందరు హిందువులు నాటి హోంమంత్రి నరోత్తమ్ మిశ్రాను కలుసుకుని ఈ మేరకు డిమాండ్ చేయడంతో కలకలం ఆరంభమైంది. ఈ మసీదు గురించి వాస్తవాలు చెప్పడానికి భారత పురావస్తు శాఖ సర్వే నిర్వహించాలని మంచ్ కోరింది. భోపాల్ తొలి మహిళా నవాబు ఖుద్సీ బేగమ్ రాసిన 'హయతే ఖుద్సీ'లో సభా మండపం పేరుతో ఉన్న హిందూ మందిరాన్ని కూల్చి మసీదు కట్టినట్టు ఆధారం ఉందని మంచ్ కార్యకర్తలు చెప్పారు. దీని నిర్మాణం 1832లో మొదలై 1857లో పూర్తయింది. ఈ మసీదులో ఇప్పటికీ సభా మండపం పేరుతో ఒక స్థలం ఉంది.

హిందువులను దారుణంగా కొట్టారు. కానీ మరుసటి సంవత్సరం హిందువులు మరింత పట్టుదలతో కార్యక్రమం నిర్వహించారు. మొదట రథయాత్రలు నిర్వహించారు. ఆ రథాలకు 9 లక్షల మంది పూజలు నిర్వహించారు. సాహసించి దాదాపు లక్ష మంది భోజ్‌శాలలో ప్రవేశించారు. వసంత పంచమి రోజున (ఫిబ్రవరి 6, 2003) విశ్వహిందూ పరిషత్ నాయకుడు డాక్టర్ ప్రవీణ్ తొగాడియా ప్రసంగించారు. ఫిబ్రవరి 18లోగా భోజ్‌శాలను అప్పగించాలని హిందువులు ఆదేశించారు. ఆ రోజు పోలీసులు కాల్పులు జరిపారు. 23 మంది భక్తులు గాయపడ్డారు. దిగ్విజయ్‌సింగ్ కర్ఫ్యూ విధించాడు. ఆఖరికి అతడే దిగివచ్చాడు. ఏప్రిల్ 8,2003న నిత్య దర్శనానికి హిందువులను లోపలికి అనుమతించాడు. తరువాత బీజేపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఈ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఇప్పుడు న్యాయ పోరాటంతో విజయం సాధించే ప్రయత్నం జరుగుతున్నది.

హిందూ ఆలయాలను కూల్చి మసీదులు కట్టారని గట్టి ఆరోపణలు, ఆధారాలు ఉన్న ప్రతి మసీదు మీద హిందూ సంఘాలు గురిపెట్టాయి. డజన్ల కొద్దీ వ్యాజ్యాలు వేశాయి. కోర్టులు ఈ ఫిర్యాదులను విచారణకు ఆమోదిస్తున్నాయి కూడా. ఢిల్లీలోని కుతుబ్ మీనార్, ఆగ్రాలోని తాజ్‌మహల్ మీద కూడా ఇదే విధమైన వ్యాజ్యాలు నడుస్తున్నాయి.

అయోధ్య తరువాత ప్రస్తుతం కాశీలోని జ్ఞాన్‌వాపి మసీదు పెద్ద ఎత్తున వార్తలలో నిలుస్తున్నది. దీని మీద కూడా న్యాయపోరాటమే జరుగుతున్నది. భోజ్‌శాల కంటే ముందే ఇక్కడ అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు సర్వే కూడా జరిగింది. భోజ్‌శాలలో ఇప్పుడు రుజువైన అంశమే ఆనాడు అక్కడ నిరూపణ అయింది. దొరికినవన్నీ హిందూ ఆనవాళ్లే. ఇలాంటి పోరాటం చేస్తున్నవాళ్ల మీద కొందరు చరిత్రకారులు సహా, సెక్యులరిస్టు పార్టీలు, కమ్యూనిస్టులు చరిత్రను మార్చాలని చూస్తున్నారంటూ విమర్శలకు దిగుతున్నారు. లేదా చరిత్ర కాషాయీకరణ అంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. అయోధ్య ఉద్యమం నుంచి ఇదే వరస. హిందూ సంఘాలు న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందుతున్నాయి. మెజారిటీలే అయినప్పటికీ, ఉన్నది 'హిందూ ప్రభుత్వమే' అయినప్పటికీ మధ్య యుగాల ముస్లిం మతోన్మాదుల పంథాను ప్రదర్శించడం లేదు. అయినా ఈ హిందూ వ్యతిరేక శక్తులు హద్దు మీరి మాట్లాడుతూనే ఉన్నాయి. అయోధ్య విషయంలో చరిత్రకారులు చేసిన మోసం గురించి సాక్షాత్తు సుప్రీంకోర్టు అభిశంసించిన విషయం ఇక్కడ గుర్తు చేసుకోవాలి. అయోధ్య పోరాటంలోని తాత్వికత ఆధారంగానే హిందూ సంఘాలు కొత్త పోరాటాన్ని కొనసాగిస్తున్నాయి. మధుర (ఉత్తరప్రదేశ్) మొగల్ నిరంకుశుడు ఔరంగజేబ్ నిర్మించిన మసీదు పైన కూడా హిందూ సంఘాలు పోరాడుతున్నాయి. కాశీలో విశ్వేశ్వరుని ఆలయాన్ని తాకుతున్నట్టు ఉండే మసీదు గుమ్మటాల మాదిరిగానే మధురలో కృష్ణభగవానుడి ఆలయం మీద కనిపిస్తాయి. మధుర కృష్ణుడి జన్మస్థలమని, ఇది హిందువులదేనని 12 వ్యాజ్యాలు నడుస్తున్నాయి.


ఔరంగజేబు మసీదు (కాశీ)

**జ్ఞానవాపితో పాటు..**

మసీదులుగా మారిన ఆలయాలు దేశంలో ప్రతిచోటా ఉన్నాయి. ఎందుకంటే దేశంలో ముస్లిం దండయాత్రకు గురికాని ప్రదేశాలు కొన్ని మాత్రమే. కానీ వీటి గురించి పూర్తి సమాచారం బయటపడడం లేదు. చరిత్రకారులు కొందరు సెక్యులర్ ముసుగుతో వాస్తవాలు ఇవ్వడం లేదు. రగడకు భయపడి స్థానికులు ముందుకు రావడం లేదు. అయినా అలాంటి వాటి కోసం న్యాయ పోరాటాలు ప్రారంభమయ్యాయి. ఉదాహరణకు వారణాసిలోని అలంగీర్ మసీదు. దీనినే ఔరంగజేబ్ మసీదు అని కూడా పిలుస్తారు. పంచగంగ ఘాట్ వద్ద ఉంది. వారణాసి మీద ఔరంగజేబ్ 1669లో దాడి చేసి, ఆక్రమించాడు. అక్కడే ఉన్న బిందుమాధవుడి (విష్ణువు) ఆలయాన్ని కూల్చాడు. ధార్హాదారా మసీదు లోపల ఉన్న బిందుమాధవుడికి పూజలు చేసే అవకాశం కల్పించాలని 2022లో హిందువులు కోర్టును ఆశ్రయించారు. ఆ మసీదు 12వ శతాబ్దం నాటి బిందుమాధవుని ఆలయాన్ని కూల్చి నిర్మించారని, ఔరంగజేబు కాలంలో మొదలైన నిర్మాణం అతడి వారసుడు షా ఆలం (1707-1712) వారణాసి సైనిక అధికారి అలీ


వీపీ సింగ్, బీపీ సింగ్

ఇబ్రహీం ఖాన్ పర్యవేక్షణలో పూర్తి చేశారని చరిత్ర. కృత్తివాసేశ్వర శివాలయం శిథిలాల మీద మసీదును నిర్మించాడని వివాదం ఉంది.

**బదయూన్ జామా మసీదు మొదట గుడే?**

2022లో బయటకొచ్చిన మరొక వివాదం బదయూన్ (ఉత్తరప్రదేశ్) షమ్సి జామా మసీదు. ఈ భారీ మసీదును 800 ఏళ్ల క్రితం కట్టారని, దేశంలోనే పురాతనమైనదని అంటారు. ఇది మసీదు కాదనీ, హిందూ ఆలయమనీ చెబుతూ వీపీ సింగ్, బీపీ సింగ్ అనే న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. స్థానిక ముస్లింలు ఇది బానిస వంశీకుడు ఇల్‌టుట్‌మిష్ (1223) కట్టించాడని, చిరకాలంగా అందులో ముస్లింలు నమాజ్ చేస్తున్నారని చెబుతున్నారు. అయితే ఈ వాదనను న్యాయవాది వీపీ సింగ్ అంగీకరించడం లేదు. ఇది హిందూ దేవాలయమని వాదిస్తూ హిందూ మహాసభ మద్దతుతో వారు 2022 జూలైలో కోర్టుకు వెళ్లారు. ఆ మసీదు 10వ శతాబ్దం నాటి శివాలయాన్ని మసీదుగా మార్చారని సింగ్ వాదన. కొన్ని ఇతర హిందూ దేవాలయాలు ఇప్పటికీ ఆ ప్రాంగణంలో మిగిలి ఉన్నాయని కూడా ఆయన చెబుతున్నారు.

**వాస్తవాలను దాచడమే పనిగా...**

ధార్మిక రంగం వరకు వాస్తవంగా నష్టపోయినది హిందువులేనని చరిత్ర సాక్ష్యం చెబుతున్నది. అయితే ముస్లింలే నష్టపోయారని విదేశీ రచయితలు, స్వదేశీ చరిత్రకారులు చిత్రిస్తున్నారు. ఉదాహరణకి జ్ఞానవాపి మసీదులో 1990 వరకు హిందువులకు ప్రవేశం ఉంది. సంవత్సరంలో ఒకరోజు వారికి గౌరి పూజకు అనుమతించే పద్ధతి ఉంది. దీనిని రామజన్మభూమి ఉద్యమం నేపథ్యంలో ములాయం సింగ్ యాదవ్ నిషేధించాడు. ఈ విషయాన్ని దాచి పెట్టి ముస్లింలకే చెందిన ఆ కట్టడాన్ని ఆక్రమించడానికి హిందూ సంఘాలు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపిస్తూ ఉంటారు. 1990 వరకు హిందువులకు ప్రవేశం ఉందన్న సంగతి అవాస్తవమని జ్ఞానవాపి మసీదు సంరక్షకుడు సయద్ మహమ్మద్ యాసీన్ అడ్డంగా అబద్ధం ఆడాడు. ఇందుకు సంబంధించి

కోర్టు నిర్ణయం పక్కనే ఉన్నా, యాసీన్ మాటనే విదేశీ మీడియా ప్రచురించింది. దీనికి మించిన దుర్మార్గం మరొకటి. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాయంలో చరిత్ర ఆచార్యునిగా పనిచేసే సయద్ అలీ నదీమ్ రెజ్వీ హిందువులు చేస్తున్న పోరాటాలన్నీ సమంజసమైనవి కాదని చెబుతున్నాడు. మొగలులు కొన్ని హిందూ కట్టడాలు కూల్చిన నిజమే అయినా హిందువులు చెబుతున్న అంత పెద్ద సంఖ్యలో కాదని అంటారీయన. దేశంలో ఒక చిత్రమైన పరిస్థితి ఉంది. న్యాయవాది, చరిత్రకారుడు, పత్రికా రచయిత, కళాకారుడు, ఆఖరికి జర్నలిస్ట్ ఎవరైనా సరే, వారు ముస్లింలైతే ఆ వర్గం వాదననే వినిపిస్తారు. వారి మాటలలో సత్యనిష్ట కానరాదు. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం ఆచార్యుడు చేస్తున్నది ఇదే. అరిజోనా యూనివర్సిటీ ఆచార్యుడు రిచర్డ్ ఈటన్ ముస్లింలు భారతదేశంలో నాశనం చేసినది వేలాది దేవాలయాలు కాదని, కేవలం 80 అని అంటాడు. కానీ వీరెవరూ విల్ డ్యూరాంట్ ఏం చెప్పారో దాచి పెడతారు.

భారత్ మీద ముస్లిం దురాక్రమణదారుల దాడులు విశ్వమానవ చరిత్రలోనే రక్తసిక్తమైన గాథలు అన్నారాయన. క్రూసేడ్స్ (పవిత్ర యుద్ధాలు) మీద పరిశోధన చేసిన బ్రిటిష్ చరిత్రకారుడు పీటర్ జాక్సన్ ముస్లిం చరిత్రకారులు (సమకాలికులు) ఏమి రాశారో ప్రపంచానికి గుర్తుచేశారు. భారత్‌లో ఇస్లాం వ్యాప్తిని ఆ పాలకులు పవిత్రయుద్ధంగానే భావించారని జాక్సన్ తేల్చి చెప్పారు. ముస్లిం పాలకుడి సైన్యాన్ని ఇస్లాం సేనగానే వ్యవహరించారు. లక్ష్యంగా చేసుకున్న హిందువులు కాఫిర్లు లేదా అవిశ్వాసులు. అలాంటి దృక్పథం ఉన్న క్రూర పాలకులు ఆలయాలను నిలవనిస్తారా? 1990 ప్రార్థనా స్థలాల చట్టానికి ఉన్న చట్టబద్ధత, వాస్తవికతల మీద భారతీయ న్యాయస్థానాలలోనే భేదాభిప్రాయాలు ఉన్నాయి. కానీ ఈ చట్టం ఉన్నా భారతదేశంలో అడుగున గుడులు ఉన్నాయంటూ మసీదులను కూలుస్తున్నారని వాదించేవారు విశ్వవ్యాప్తంగా ఉన్నారు.

ఇటీవలి కాలంలో హిందువులు ఏ విజయం



**సెప్టెంబర్ 2023లో భోజ్‌శాల ఆలయానికి చెందిన సరస్వతి అమ్మవారి ప్రతిమ బయటపడింది. దీనితో నలుగురిని అరెస్టు చేయడం, ఆలయం దగ్గర భద్రత పెంపు వంటి చర్యలు తీసుకున్నారు. ఆ సెప్టెంబర్ 9,10 తేదీలలో ఆ ప్రతిమ బయటపడింది. తొమ్మిదో తేదీ వేకున ఈ విగ్రహం బయటపడినట్టు ఒక వీడియో వైరల్ అయింది. కానీ ఈ వార్తను అధికారులు త్రోసిపుచ్చారు.**

సాధించినా, లేదా ఏ పోరాటం ప్రారంభించినా దానిని అయోధ్యతో ముడి పెడుతున్నారు. లేదా నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం కొలువైన 2014 సంవత్సరం తరువాతి పరిణామంగా చూస్తున్నారు. అంతేతప్ప హిందువుల ఆత్మగౌరవ పోరాటాలుగా వీటిని పరిగణించే సంస్కారం ఇంకా రాలేదు. ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావానికే ముందే (1925), బీజేపీ నిర్మాణానికి ముందే (1980) హిందువుల ఆత్మగౌరవ పోరాటాలు ఉన్నాయి. అయోధ్య రామజన్మభూమిని కేవలం న్యాయ పోరాటంతో హిందువులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. 1528 నుంచి 2019 వరకు సాగిన పోరాటమది. అంతిమంగా సుప్రీంకోర్టుకు చేరింది. భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు అక్కడ ఆలయ నిర్మాణం, ప్రాణప్రతిష్ఠ జరిగాయి. అయోధ్య న్యాయపోరాటంతో సమాంతరంగానే దేశంలో మరిన్ని న్యాయపోరాటాలు మొదలయ్యాయన్నది నిజం. ఇప్పటికే పలు మసీదుల మీద హిందూ సంఘాలు వ్యాజ్యాలు నడుపుతున్నాయి. ఈ దేశంలో మధ్యయుగాల నుంచి 30,000 నుంచి 40,000 దేవాలయాలు విదేశీ దురాక్రమణదారుల చేతులలో ధ్వంసమైనాయని ఇటీవల సాక్ష్యాలతో చూపిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నది.

దేశంలోని చాలా మసీదులు గుడుల మీద నిర్మించినవేనని లేదా గుడులను మసీదులుగా మలిచినవేనని వారి వాదన. తెలుగు ప్రాంతాలు సహా చాలాచోట్ల ఆలయాలలో దర్గాలు కనిపిస్తాయి. చాలాచోట్ల ఆలయాలు మసీదులుగా మారిపోయాయని ఆ ప్రాంగణం ఆనవాళ్లే తిరుగులేకుండా నిరూపిస్తూ ఉంటాయి. స్థల పురాణాలే కాదు, చరిత్ర కూడా మౌనసాక్షిగానే ఉండిపోయాయి. ఆ నిర్మాణం, వాస్తు, స్తంభాలు, ఆకృతి, గోడలమీద శాసనాలు, స్తంభాల మీది శిల్పాలు అన్నీ అది హిందూ ఆలయమని సాక్ష్యం చెబుతూనే ఉంటాయి. అయినా వాటి గురించి మాట్లాడరాదని, హిందువులు హక్కు కోసం ప్రయత్నించరాదని సెక్యులరిస్ట ప్రభుత్వాలు, ఉదారవాదులు గగ్గోలు పెడుతూ ఉంటారు. నివేదికలు లీక్ అయ్యాయంటూ, న్యాయస్థానాలను గౌరవిస్తాం కానీ, జరిగిన నిర్ణయాలను కాదంటూ ముస్లిం సంఘాలు ఇప్పటికీ మాట్లాడుతున్నాయి.

న్యాయస్థానాల తీర్పులను తప్పు పట్టేవారు కూడా లేకపోలేదు. మొత్తంగా చూస్తే తమదైన హక్కు కోసం, చరిత్రలో తమకు జరిగిన అన్యాయాన్ని సరిచేసుకోవడానికి కోర్టుల ద్వారా కూడా హిందువులు ప్రయత్నం చేయకూడదన్నదే, జరిగిన దానికే కాదు, జరగబోయే దానికి కూడా వారు మౌనంగా ఉండాలనే ఇక్కడ ముస్లింలు, మేధావులు, ఉదారవాదుల లక్ష్యంగా కనిపిస్తున్నది. ★


## వెంటనే కావలెను

**జాగృతిలో పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్ కావాలి. ఫొటో షాప్, పేజీ మేకర్‌లో పేజీలు డిజైన్ చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. తెలుగు టైపింగ్ వచ్చి ఉండాలి. డిగ్రీ/ఇంటర్మీడియట్ పాసైనవారు అర్హులు. ఎంపికైన అభ్యర్థి హైదరాబాద్‌లోని కాచిగూడలో గల మా కార్యాలయంలో పనిచేయాల్సి ఉంటుంది. జీతం: రూ.15,000/- నుంచి రూ.20,000/- (ప్రతిభను బట్టి). ఆసక్తి గల అభ్యర్థులు jagritiweekly@gmail.com కు పూర్తి బయోడేటాను పంపించండి. వివరాలకు: 9959991304 / 9848946354.**




# 'ప్రపంచాన్ని స్తంభింపచేసిన మైక్రోసాఫ్ట్ అంతరాయం!'

సమాచార సాంకేతిక సంస్థలు గుత్తాధిపత్యాన్ని కలిగి ఉంటే ఏం జరుగుతుందో ప్రపంచానికి అర్థమైంది. కేవలం ఒక్క సంస్థపై ఆధారపడి తమ కార్యకలాపాలను సాగిస్తున్న పరిశ్రమలన్నీ ఆ దెబ్బకు విలవిలలాడటాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. సాంకేతికత అత్యవసర సేవలను ప్రభావితం చేయడంతో బ్యాంకులు, షేర్‌మార్కెట్లు, వైమానిక సంస్థ కార్యకలాపాలు ఒక్కసారిగా కూలబడ్డాయి. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవలు, క్రౌడ్‌స్ట్రైక్‌లో ఏర్పడిన అంతరాయం వల్ల ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ విండోస్‌ను వాడుతున్న దాదాపు 80లక్షలకు పైగా కంప్యూటర్లు నాలుగు గంటలపాటు స్తంభించిపోయాయి. విమాన సేవలు నిలిచిపోగా, భారతదేశంలో ఇండిగో, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా, ఆకాశ ఎయిర్ సంస్థలు తమ కార్యకలాపాలలో సమస్యలను ఎదుర్కొన్నట్టు ప్రకటించాయి. డిజిటల్ మౌలిక సదుపాయాలు కుప్పకూలినప్పుడు దానిని ఆధునిక జీవనంలో భాగంగా స్వీకరించేయడం అలవాటు చేసుకుంటున్నాం. మైక్రోసాఫ్ట్ దానికి తగిన పరిష్కారాన్ని విడుదల చేసిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే వివిధ రంగాల కార్యకలాపాలు పట్టాలెక్కుతున్నాయి.

కానీ, ఐటి అంతరాయం వల్ల మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవలు, సైబర్ సెక్యూరిటీ సంస్థ క్రౌడ్‌స్ట్రైక్‌తో ప్రపంచవ్యాప్తంగా అనుసంధానమైన పరిశ్రమలన్నింటిలోనూ కార్యకలాపాలకు విస్తృతమైన విఘాతం కలిగింది. ప్రధానంగా, విమానసేవలు, బ్యాంకులు, మీడియా సంస్థల కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడడంతో గందరగోళ పరిస్థితులు చోటుచేసుకున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా భారీ విమానయాన సంస్థ అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా, యునైటెడ్ సహా ఈ ఐటి అంతరాయంతో స్తంభించిపోయాయి. బెర్లిన్ విమానాశ్రయం అయితే అన్ని విమానాలను రద్దు చేయగా, లండన్ స్టాక్ ఎక్స్‌చేంజీలో సేవలకు ఆటంకం ఏర్పడింది. అన్నింటికీ మించి అమెరికాలోని అనేక రాష్ట్రాలలో ప్రజా భద్రతకు ముప్పును కలిగించేలా 911 అత్యవసర సేవలు నిలిచిపోయాయి. ఈ కీలక సేవలు అందుబాటులోకి రాకపోవడం అన్నది ఈ అంతరాయ తీవ్రతను ఎత్తిచూపుతుంది.

## మీడియా ఆర్థిక సేవలలో ఆటంకం

స్కైన్యూస్ ప్రసారాలు నిలిచిపోగా, లండన్ స్టాక్ ఎక్స్‌చేంజిలో కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. కేంద్ర బ్యాంకుల కార్యకలాపాలకు విఘాతం కలిగి ఆర్థిక సేవలు, లావాదేవీలను ప్రభావితం చేశాయి. ఆస్ట్రేలియాలో వైమానిక సంస్థలు, టెలికమ్యూనికేషన్లు, మీడియా సంస్థలు కూడా ప్రభావితమైనట్టు వార్తలు వచ్చాయి.

కాగా, ఈ ప్రపంచ అంతరాయాన్ని పరిష్కరించవలసిందిగా భారతదేశంలోని మైక్రోసాఫ్ట్, దాని అనుబంధ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కోరింది. 'ఈ అంతరాయానికి కారణాన్ని గుర్తించారు, సమస్యను పరిష్కరించేందుకు అప్‌డేట్లను విడుదల చేశారు. సిఇఆర్‌టి సాంకేతికత సలహాలను జారీ చేస్తోంది. ఎన్ఐసి నెట్‌వర్క్ ప్రభావితం కాలేదు' అంటూ కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

**ప్రపంచవ్యాప్తంగా భారీ విమానయాన సంస్థ అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా, యునైటెడ్ సహా ఈ ఐటి అంతరాయంతో స్తంభించిపోయాయి. అన్నింటికీ మించి అమెరికాలోని అనేక రాష్ట్రాలలో ప్రజా భద్రతకు ముప్పును కలిగించేలా 911 అత్యవసర సేవలు నిలిచిపోయాయి.**

భారత ప్రభుత్వానికి కీలక సాంకేతిక భాగస్వామి అయిన నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) ఈ అంతరాయం కారణంగా ప్రభుత్వ సేవలు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంది. అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సాంకేతిక పరిష్కారాలను అందించే ఎన్ఐసిని 1976లో స్థాపించారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం కేవలం 10 బ్యాంకులు ఇతర బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి)లు మాత్రమే ఈ అంతరాయం వల్ల ప్రభావితమయ్యాయి. ఆదాయపు పన్ను విభాగం పోర్టల్ కూడా భారీ అంతరాయాలను, సమస్యలను ఎదుర్కొనకపోవడం అన్నది మన దేశం సాంకేతిక పరిష్కారాల విషయంలో పురోగమిస్తోందనే విషయాన్ని పట్టి చూపుతోంది.

మధ్య యుఎస్ ప్రాంతంలో క్లౌడ్ సేవలలో ఏర్పడిన అంతరాయం ప్రపంచవ్యాప్త ప్రభావాన్ని చూపిందనే విషయాన్ని మైక్రోసాఫ్ట్ అంగీకరించింది. సమస్య తీవ్రతను తగ్గించేందుకు కంపెనీ ఈ ట్రాఫిక్‌ను దారి మళ్లించేందుకు పని చేస్తున్నట్టు తెలిపింది. ప్రభావితమైన ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ వ్యవస్థలకు మళ్లిస్తున్నామని, తాము ఉపశమన చర్యలు తీసుకుంటున్నప్పటికీ తమ సేవలు నిరంతర మెరుగుదల చేస్తున్నామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఏమైనప్పటికీ, దీన్ని అందరూ ఒక గుణపాఠంగా తీసుకుంటేనే మరొకసారి ఇటువంటి పొరపాట్లు చోటు చేసుకోవు. మన మనుగడకు కీలకమైన విభాగాలు ఒక గుత్తాధిపత్య సంస్థ చేతిలో ఉండటం కన్నా స్థానికంగా దేశీయ పరిష్కారాలను రూపొందించుకోవడం ద్వారా ఇటువంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఎందుకంటే, ఒక సాంకేతిక పరిశ్రమ చేసే తప్పుల వల్ల ఆసుపత్రులను, విమానాల సేవల వంటి కీలక సేవలు నిలిచిపోతున్నప్పుడు వారు చేసిన తప్పులకు తగిన నష్టపరిహారం వసూలు చేయవలసిందే.

– జాగృతి డెస్క్

తెలంగాణ రాష్ట్రంలో అవసరమైన పబ్లిక్ డేటా బేస్ అందుబాటులో లేదా? డేటా ఎప్పటి కప్పుడు అప్‌డేట్ కావడం లేదా? ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత లోపిస్తోందా? ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో సందిగ్ధం తలెత్తుతోందా? పథకాల అమలులో, లబ్ధిదారుల కోతలో ఈ అంశం సర్కారుకు సాకుగా మారనుందా? అందుకే ఇప్పుడు పబ్లిక్ డేటా బేస్ అంశం తెరపైకి వస్తోందా? గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఏం చేసింది? అప్పటి డేటా ఎందుకు అప్‌డేట్ కాలేదు. ప్రపంచంలోనే రికార్డు సృష్టించామని గొప్పలు చెప్పుకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వ సారథి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రూపకల్పన చేసిన సమగ్ర కుటుంబ సర్వే డేటాబేస్ ఎక్కడికి వెళ్లింది? ఆ డేటా ఇప్పుడు ఎక్కడ ఉంది? ఏ సర్వర్‌లో దాన్ని నిక్షిప్తం చేశారు? ఇవన్నీ యక్షప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయా? ప్రస్తుత ప్రభుత్వానికి అదంతా ఓ మిస్టరీగా మారిపోతుందా? అనేవి విశ్లేషకులనే కాదు.. తెలంగాణ సమాజాన్ని కూడా ఆలోచింపజేస్తున్నాయి.

# డేటాబేస్ గల్లంతు..మరోసారి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక అప్పటి ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి (ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి) ప్రభుత్వం పదేళ్లపాటు అధికారం చలాయించింది. ఆ పాలనంతా అస్తవ్యస్తమయమనే అభిప్రాయం ఉంది. ఖజానా మొత్తం పరుల పాలయ్యిందన్న ఆరోపణలు, అంతులేని అధికార దుర్వినియోగం జరిగినట్లు తీవ్రస్థాయిలో విమర్శలున్నాయి. అంతేకాదు..రాష్ట్ర ప్రజల అధికారిక డేటాను కూడా రాజకీయ ప్రయోజనాలకే వాడుకున్నారన్న ప్రచారం ఉంది. చంద్రశేఖరరావు ముఖ్యమంత్రి కాగానే, సమగ్ర కుటుంబసర్వే అంటూ ఓ ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. ఆ సర్వేలో నమోదైతేనే మనిషి ఉన్నట్లు లెక్కని, లేదంటే అసలు తెలంగాణ నివాసితులే కాదు.. అనే నినాదాన్ని తెరపైకి తెచ్చారు. విస్తృతస్థాయిలో ప్రచారం చేశారు. ఇతర రాష్ట్రాల్లోనే కాదు.. విదేశాల్లో ఉన్న తెలంగాణవాసులను కూడా కేవలం సమగ్ర కుటుంబసర్వే కోసమే స్వస్థలాలకు రప్పించారు. కొన్నాళ్లపాటు ఇది పెద్ద చర్చనీయాంశమైంది.కానీ, 'కొండంతరాగం తీసి..' అన్నట్టుగా ఆ అంశాన్ని ముగించేశారు. కనీసం ఆ ప్రస్తావన కూడా గడిచిన పదేళ్లలో ఎప్పుడూ చేయలేదు. విపక్షాలు, ప్రజాసంఘాలు, విశ్లేషకులు లేవనెత్తితే బీఆర్ఎస్ పెద్దలు అంతెత్తున విరుచుకు పడ్డారు. కానీ, అప్పటి డేటా మాత్రం ఏమయ్యిందో చెప్పలేదు. ప్రభుత్వ రికార్డుల్లోకి కూడా చేర్చలేదు.

**సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎక్కడ?**

2014 ఆగస్టు 19వ తేదీన ఒకే రోజులో ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యుల వివరాలు, వారి కేటగిరీ, భూముల వివరాలు, ఇళ్లు తదితర వివరాలు సేకరించారు. ఉద్యోగం, వ్యాపారం, ఆదాయాలకు సంబంధించి ప్రతి కుటుంబంలోని పూర్తి సమాచారం సేకరించింది. కానీ, ఆ సర్వే వివరాలను అప్పటి ప్రభుత్వం బయటపెట్టలేదు. సర్వే నివేదికి వివరాలు కూడా ఎక్కడా బయటకు రాలేదు. అంతేకాదు.. ఆ సమగ్ర కుటుంబ సర్వే డేటాపై ప్రభుత్వ ఉన్నతాధికారులకు కూడా స్పష్టత లేదు.

కానీ, రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీ తన సొంత సర్వే మాదిరిగా వివిధ రకాలుగా ఆ సమాచారాన్ని వాడుకుందనే విమర్శలు ఉన్నాయి. సామాజిక వర్గాల వారీగా ఓటర్ల సమాచారం సేకరించి.. కులాల వారీగా పథకాలు అమలు చేయడానికి, తద్వారా కేసీఆర్ సొంత పార్టీకి మాత్రమే ప్రయోజనం కలిగించే నిర్ణయాలు తీసుకునేందుకు మాత్రమే ఆ సర్వే ఉపయోగపడిందనే విమర్శలున్నాయి. అయితే, ఇప్పుడు ఆ డేటాను కూడా పరిశీలించాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. కానీ, ఒకవేళ ఆ డేటా దొరికినా.. ఈ పదేళ్లలో జరిగిన మార్పులు, ఇప్పుడున్న పరిస్థితులకు అనుగునంగా ఏ రకంగా ముందుకు వెళ్లాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం వచ్చింది. ఆ సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న ఏ సమాచారం ఇప్పుడు ఉపయోగపడుతుందో కూడా తేల్చాలని అధికారులకు చెప్పినట్లు తెలిసింది.

**మరోసారి సమగ్ర సర్వే ప్రతిపాదన**

ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి సమగ్ర సర్వే చేపట్టాలన్న ఆలోచనలో ఉంది. త్వరలోనే ఆ పబ్లిక్ డేటా బేస్ రూపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారంటున్నారు. రాష్ట్ర ప్రజల సమగ్ర సమాచారంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలకే కాకుండా..ప్రభుత్వ విధానాలకు ఈ డేటాయే కీలకంగా ఉంటుంది. అందుకే రేవంత్ ప్రభుత్వం డేటాబేస్‌పై దృష్టిసారించిందంటున్నారు. ప్రధానంగా రేషన్ కార్డులకు సంబంధించి డేటా ఎప్పుడో రాష్ట్రం ఏర్పడకముందు రూపొందినది మాత్రమే అందుబాటులో ఉంది. అప్పటి డేటా ఆధారంగానే రేషన్‌కార్డులు అమల్లో ఉన్నాయి. అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను రేషన్ డేటాకు ఏమాత్రం వినియోగించ లేదు. అందుకే అసలు రేషన్ డేటా అప్‌డేట్ కావడం లేదు. గడిచిన ఐదేళ్లుగా అసలు ప్రభుత్వ డేటా అప్‌డేట్ కాలేదని అధికారులు చెబుతున్నారు. ప్రతిష్టాత్మకంగా.. భారీ ఖర్చుతో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఇప్పుడు పథకాలకు గానీ, ప్రభుత్వ విధానాలకు గానీ పనికి వచ్చే పరిస్థితి లేదంటున్నారు. అందుకే రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సమగ్ర డేటాబేస్‌ను సిద్ధం చేయాలని తెలంగాణ సర్కారు భావిస్తోంది.



సుజాత గోపగోని

# సమగ్ర సర్వే....!!

ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి, సర్కారు విధానాలను రూపొందిం చడానికి ఈ డేటాబేస్ మాత్రమే కీలకంగా ఉంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ అంశాన్ని గాలికి వదిలేసిందన్న విషయం ఇప్పుడు ప్రభుత్వ సమీక్షల్లో బయట పడుతోంది. అయితే, భవిష్యత్‌లో డేటాబేస్ ఆధారంగానే ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలనుకుంటోంది రేవంత్ సర్కారు. రాష్ట్రానికి సంబంధించి పూర్తి డేటాబేస్ అందుబాటులో ఉంటే అనర్హులు, అర్హుల లెక్క తేల్చడంతో పాటు ఏ వర్గానికి ఏం మేలు చేయవచ్చనేది కూడా స్పష్టత రానుంది. దీంతో ఇప్పటికే వివిధ రకాలుగా ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న డేటాను పరిశీలిస్తోంది.

**పథకాలకు, డేటాతో లింకు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా, ఆగస్టు 15వ తేదీ లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. దాని అమలుకు సిద్ధమయ్యారు. రుణమాఫీని అట్టహాసంగా ప్రారంభించారు కూడా.. అయితే, క్షేత్రస్థాయిలో ఇప్పుడీ అంశం ప్రహసనంగా మారింది. అనర్హులు, అర్హుల విషయంలో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి విడుదలైన జాబితాల్లో అర్హులతో పాటు.. అనర్హులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాదు.. అర్హుల్లోనూ వాళ్ల తీసుకున్న రుణం మొత్తం మాఫీ కాకుండా.. ఎంతో కొంత మాత్రమే సర్కారు ఖజానా నుంచి విడుదలైంది. దీనికి కారణం ప్రభుత్వం.. రుణమాఫీకి సంబంధించి కుటుంబాల నిర్ధారణకు రేషన్ కార్డు డేటాను ప్రామాణికంగా తీసుకోవడమే.అయితే, ఆ రేషన్ కార్డుల డేటా పూర్తి స్థాయిలో అప్‌డేట్ కాకపోవడంతో కొంత గందరగోళం ఏర్పడింది. దీంతో, ప్రభుత్వం రాష్ట్రంలోని కుటుంబాలు, ఆయా కేటగిరీల వారీగా ప్రజల సమాచారం రెడీ చేయాలనుకుంటోంది. ఇప్పటికే ఫుడ్ సెక్యూరిటీ కార్డులుగా మారిన రేషన్ కార్డులు, గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే, సీసీఎల్ఏ దగ్గర ఉన్న రైతుల సమాచారం, ప్రజాపాలనలో భాగంగా ప్రస్తుత ప్రభుత్వం ఆరు గ్యారంటీల కోసం తీసుకున్న అప్లికేషన్ల డేటాతో పాటు.. వివిధ శాఖల దగ్గర సంబంధిత సమాచారం ఉంది. కానీ, ఇన్నిరకాల డేటాను పరిశీలించి నప్పటికీ వీటిల్లో దేంట్లోనూ పూర్తి స్థాయి అధికారిక డేటా లేదు. ఇప్పుడు రేషన్ కార్డు డ్రైవ్ తీసుకుంటే ఆ రకంగానైనా క్లారిటీ వస్తుందని ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ విషయంపై త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు చెబుతున్నారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా ఎక్కడ ఎన్ని కుటుంబాలున్నాయో తెలిస్తే..విధాన రూపకల్పన సులభం అవుతుందని, స్కీముల అమలు పక్కాగా ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

వీటితో పాటు..ప్రస్తుత రేషన్ కార్డుల్లోనూ అరకొర సమాచారం ఉన్నట్లు అధికారుల సమీక్షల్లో తేటతెల్లమవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 90 లక్షలకు పైగా ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల సమాచారాన్ని ఒక్కసారి కూడా అప్‌డేట్ చేయలేదు. ఆడపిల్లల పెళ్లిళ్లు అయి.. వారికి పిల్లలు పుట్టినా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. కుటుంబంలో అన్నదమ్ములు, తల్లిదండ్రులు.. కుమారులు.. పెళ్లయి, వేరుపడినోళ్లకు కూడా కొత్త కార్డులు రాలేదు. కొంతమంది చనిపోయినా వారి పేర్లు కూడా రేషన్ కార్డులలో కొనసాగుతున్నాయి. అదే సమయంలో అనర్హులకు చాలామందికి రేషన్ కార్డులు ఉన్నట్లు ప్రభుత్వం అనుమానిస్తోంది. దీంతో రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ తప్పనిసరి చేయడంతో.. ఇప్పుడు ఈ కార్డులకు మరింత ప్రాధాన్యత ఏర్ప డింది. కొత్త కార్డులకోసం దాదాపు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పైగా ఆరోగ్యశ్రీకి రేషన్ కార్డు లింక్‌ను కూడా తొలగించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో మళ్లీ రేషన్ కార్డు డ్రైవ్ చేపడితే.. డేటా అంతా ప్యూరిఫికేషన్ అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో కోటి 30 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఇందులో కుటుంబాలు, కుటుంబ సభ్యుల వివరాలను కూడా తీసుకున్నారు. ఆయా గ్యారంటీలకోసం సర్కారు మార్గదర్శకాల మేరకు కుటుంబాల వారీగా దరఖాస్తులు చేసుకున్నారు. అయితే అప్లికేషన్‌ల డేటాను.. ఇతర డేటాతో పోల్చి అర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం దగ్గర పక్కా అప్‌డేటెడ్ సమాచారం లేదు. దీంతో గ్యారంటీల్లో కొన్ని కొందరికి డబుల్ అందేలా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇది మొదటికే మోసం తెస్తుందని.. ప్రభుత్వం అనుమానిస్తోంది. దీంతో కుటుంబాల వారీగా పూర్తి డేటా తీసుకోవాలని.. తొందరగా సమాచారం సేకరించే విషయమై ఆలోచన చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయంటున్నారు.

**మరోసారి ఇబ్బందులా...!?**

ప్రభుత్వం సర్వే చేస్తుంది సరే.. కానీ, ప్రజల చెవిలో మరోసారి పువ్వులు పెడతారా? ఇబ్బందుల పాలు చేస్తారా? అనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దేశ, విదేశాల నుంచి కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసుకొని తెలంగాణ వాసులను సొంతూళ్లకు రప్పించిన చరిత్ర ఉంది. అప్పుడు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి రాగా, స్థానికంగా జనం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిన రోజు అన్ని పనులు మానుకొని ఇళ్లకే పరిమితమయ్యారు. కానీ, దానిద్వారా వీసమెత్తు ప్రయోజనం కూడా చేకూరలేదు. కనీసం ప్రభుత్వ డేటాబేస్‌లో కూడా ఆ వివరాలు అప్‌లోడ్ చేయలేదు. బీఆర్ఎస్ పార్టీ తమ సొంత ప్రయోజనం కోసమే ఆ డేటాను వాడుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. మరి.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి డేటాబేస్ నినాదం ఎత్తుకుంది. ఈసారి కూడా అలాగే జనాన్ని ఇబ్బందులకు గురిచేసి డేటా సేకరిస్తారా? ఈసారి అయినా.. ప్రభుత్వ సంక్షేమ పథకాల పేర్లు చెప్పి డేటాను పక్కన పడేస్తారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన, విధ్వంసం, వనరులు కోల్పోవడం వంటి వాటి వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనిశ్చితిగా మారిందని రాష్ట్ర పునర్నిర్మాణం కష్టంగా ఉందని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. అయితే ఆర్థిక అనిశ్చితి నుంచి నిలకడ సాగుతూ సమ్మిళితమైన అభివృద్ధిని సాధిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చింది. రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం రాష్ట్ర వాస్తవ ఆర్థిక పరిస్థితిని తెలియచేసింది. 2024-25 ఏడాదికి ప్రవేశపెట్టనున్న బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పందిస్తూ, అయిదేళ్ల జగన్ అరాచక పాలనపై జరిగిన నష్టాలను ప్రజలకు తెలియచేసింది. 2014లో రాష్ట్ర విభజన కారణంగా జరిగిన నష్టం కంటే జగన్ లో జరిగిన నష్టమే అధికంగా ఉందని పేర్కొంది. కూటమి ప్రభుత్వం తన ముందున్న సవాళ్లను తెలియజేసింది.

# విధ్వంసం నుంచి ప్రగతిపథంలోకి...

2014లో అశాస్త్రీయ విభజన వల్ల నవ్యాంధ్రకు 46శాతం వనరులు మాత్రమే వారసత్వంగా వచ్చాయి. ఆర్థిక వ్యవస్థపై కనీవినీ ఎరుగని ఒత్తిడి కలిగించింది. 2014-19 మధ్య కాలంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి పథంలో పయనిస్తుండగా, 2019లో జరిగిన అధికార మార్పిడి, నవ్యాంధ్ర ప్రదేశ్‌కు మళ్లీ విఘాతం కలిగించింది. 2014లో రాష్ట్ర విభజన భారాన్ని చవిచూసిన రాష్ట్రం.. ఆ 2019-24 మధ్య అసమర్థ పాలన రూపంలో మరో పెద్ద పరాజయాన్ని చూసింది. ఇది దురదృష్టకరం. జగన్ ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించిన విధ్వంసం ఇటీవల పదవీకాలం ముగిసే వరకు నిరంతరాయంగా కొనసాగించింది. ఈ ఐదేళ్లలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రతీకార రాజకీయాలు రాష్ట్ర శ్రేయస్సు, అభివృద్ధి అవకాశాలను దెబ్బతీశాయి.

గత ప్రభుత్వ దుష్పరిపాలన, ఐదేళ్లలో వ్యవస్థల విధ్వంసం, విపరీతమైన అవినీతి, నిధులు వినియోగంలో అంతరాలు, దుర్వినియోగం మూలంగా రాష్ట్ర ఖజానాకు వాటిల్లిన నష్టం, సహజ వనరుల దోపిడీ తదితర అంశాలను వివరిస్తూ కూటమి సర్కారు శ్వేతపత్రాలు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును కాంక్షిస్తూ.. ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు 5 కోట్ల మంది ప్రజలు చూపిన సంకల్పాన్ని అభినందించాల్సిన అవసరం ఉంది.

నవ్యాంధ్ర వృద్ధికి కేంద్ర బిందువుగా భావించిన అమరావతి రాజధాని ప్రాంతం పూర్తిగా నాశనమైంది. అమరావతి కలను నీరుగార్చేందుకు గత ప్రభుత్వం పాలన వికేంద్రీకరణ ముసుగులో మూడు రాజధానుల ఆలోచనలతో ప్రజలను గందరగోళంలోకి నెట్టింది. మూడు రాజధానుల ఏకపక్ష ప్రకటన ఫలితంగా రాజధానివాసులు 1,631 రోజులు నిరసన చేయాల్సి వచ్చింది. రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ(సీఆర్‌డీఏ) అధికార పరిధిని 6,993 చ.కి.మీ.కు కుదించడం, ప్రాంతీయ బృహత్తర ప్రణాళికలను రూపొందించకుండా పక్కన బెట్టేయడంతో అమరావతి ప్రాంత పురోగతిని అడ్డుకున్నాయి. ఫలితంగా పెట్టుబడి అవకాశాలు, వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడింది. 7 లక్షల ఉద్యోగావకాశాలతో పాటు రూ.2 లక్షల కోట్ల సంపద నష్టం జరిగింది.

**మౌలిక వసతులేవీ..?:**

గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి అనే మాటకు దూరంగా ఉంది. కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నాటి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వలేదు. ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు పూర్తికాలేదు. కొత్త పరిశ్రమలేవీ రాలేదు. రోడ్లు, భవనాలు, ఆస్పత్రులు, తాగునీటికి సంబంధించి ఎలాంటి మౌలిక సదుపాయాలు చేపట్టలేదు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసింది. కాంట్రాక్టులను రద్దుచేసి రివర్స్ టెండరింగ్‌ను ప్రవేశపెట్టి మరల ఇతర నిర్మాణాల పేరుతో ఆర్థిక భారం మోపింది.

**వనరుల దోపిడీ**

ఐదేళ్లలో భూమి, గనులు, ఖనిజాలు, అడవుల వంటి సహజ వనరుల దుర్వినియోగం, దోపిడీ జరిగింది. భూ ఆక్రమణలు, అనర్హులకు ఇంటి స్థలాలు, భూకేటాయింపుల్లో ఉల్లంఘనలు జరిగాయి. మొత్తంగా 1.75 లక్షల ఎకరాలకు సంబంధించి రూ. 35,576 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం కలిగింది. రీసర్వే, ఏపీ భూహక్కు చట్టం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. 2019-24 మధ్య కాలంలో ఇంధన రంగానికి కోలుకోలేని విధంగా రూ.1,29,503 కోట్ల నష్టం జరిగింది. ఇసుక, ఖనిజ



సంపదను కొల్లగొట్టడంతో ఖజానాకు భారీ నష్టం వాటిల్లింది. ఈ రంగాల్లో అక్రమ కార్యకలాపాల వల్ల ప్రాథమికంగా రూ.19 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా. అసమర్థ, అసమంజస విధాన రూపకల్పన, అమల్లో అలసత్వం కారణంగా ఖనిజ రాబడిలో రూ.9,750 కోట్ల మేర నష్టం వచ్చింది. ఎర్రచందనంలో 2014-19 మధ్య రూ.1,623 కోట్ల ఆదాయం రాగా, గత ఐదేళ్లలో అక్రమ రవాణా కారణంగా ఆ ఆదాయం రూ.441 కోట్లకు పడిపోయింది. విశాఖపట్నంలోని రుషికొండ, మడ అడవుల విధ్వంసంతో ప్రకృతి వనరులను, పర్యావరణాన్ని ధ్వంసం చేశారు.

**నాణ్యత లేని మద్యం విక్రయాలు**

వైసీపీ ప్రభుత్వం నాణ్యతలేని మద్యం విక్రయిస్తూ ప్రజలతో తీవ్ర విమర్శలపాలైంది. మద్యం దుకాణాలను తామే నిర్వహిస్తూ నాసిరకంలేని మద్యాన్ని రెట్టింపు ధరలకు అమ్మిన వ్యవహారంపై దేశ వ్యాప్త చర్చ జరిగింది. అధికారంలోకి వస్తే మద్య నిషేధం విధిస్తామన్న ఆ పార్టీ అందుకు భిన్నంగా వ్యవహ

టిఎస్. భూషణ్

రించింది. ఏపీఎస్‌సీ ద్వారా పొందిన రుణాలను తిరిగి చెల్లించేందుకు కార్పొరేషన్ ద్వారా విక్రయించే మద్యం ధరలపై అదనపు రిటైల్ ఎక్సైజ్ సుంకం విధించింది. గుర్తింపులేని బ్రాండ్లను ప్రవేశ పెట్టింది. సరిహద్దు జిల్లాల్లో మద్యం అక్రమ రవాణాతో నల్లడబ్బు పెరిగింది. ఇలా రాష్ట్రంలో ఎక్సైజ్ ఆదాయ మార్గాల్ని గత ప్రభుత్వం దెబ్బతీసింది. ఇక ఈ నాణ్యతలేని మద్యం తాగి ఎంతోమంది అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైయ్యారు.

**అధికార దుర్వినియోగం**

తమ అవినీతి, అరాచకాలకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసింది. కొందరు



శాసనసభలో ప్రసంగిస్తున్న గవర్నరు అబ్దుల్ నజీర్

అధికారులు కూడా ప్రభుత్వానికి సహకరించి విమర్శల పాలయ్యారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన ప్రతిపక్షాల, ప్రజల గొంతు నొక్కేలా ప్రభుత్వం వ్యవహరించింది. విమర్శకులను, అసమ్మతి గళాలను వేధించి అణచివేసేందుకు ప్రయత్నించారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, బడుగు వర్గాలపై అఘాయిత్యాలు పెరిగాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా బిల్లుల చెల్లింపుల కోసం 25 వేల కేసులు దాఖలయ్యాయి. అనేక కేసుల్లో అధికారులు వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావడం, అరెస్టు, ధిక్కార కేసులు నమోదుతో బ్యూరోక్రసీ అవమానాల పాలైంది

**ఉపాధికి ఎసరు**

గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కరవయ్యాయి. చదువుకున్న నిరుద్యోగులు పెరిగిపోయారు. విద్యలో నాణ్యత, నైపుణ్యంపై ప్రభుత్వం దృష్టిపెట్ట లేదు. నిర్మాణరంగం, ఐటీలపై ప్రభుత్వం ఏ మాత్రం ఆలోచించలేదు. ఫలితంగా నిరుద్యోగులు అన్ని విధాలుగా నిర్లక్ష్యానికి గురై తీవ్ర నిరాశకు లోనయ్యారు. కొత్త కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాలేదు. అప్పటికే ఉన్న ఔత్సాహిక పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారు. సాగునీటి ప్రాజెక్టులు, కొత్త పరిశ్రమలు, రోడ్లు-భవనాలు, ఆసుపత్రులు, తాగునీటికి సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఇంధన రంగం, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అవగాహన ఒప్పందాల్ని రద్దు చేశారు. విధ్వంసకర నిర్ణయాలు, వాటి పర్యవసనాలు యువత, ఉద్యోగార్థుల్లో అశాంతికి దారితీశాయి. ఈ అనిశ్చితి వాతావరణం వల్ల యువత మాదకద్రవ్యాలకు బానిసగా మారింది. తద్వారా మత్తు పదార్థాల ముప్పు ఏర్పడింది. అలాగే ఇసుక విధానం వల్ల 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు.

**సూపర్‌సిక్స్ అమలు చేస్తున్నాం...**

కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రారంభించింది. సూపర్ సిక్స్ హామీల అమలుకు కట్టుబడి ఉంది. అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించాం. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, పింఛన్లను రూ.4 వేలకు పెంచడం, నైపుణ్య గణన నిర్వహించడం, పేదలకు నాణ్యమైన ఆహారాన్ని రూ.5లకు అందించేందుకు అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం, ఉచిత ఇసుక వంటి వివిధ చర్యలతో తన ప్రజా కేంద్రీకృత పరిపాలనకు శ్రీకారం చుట్టింది. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమర్థ నాయకత్వం లోని ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడాన్ని అన్ని ప్రయత్నాలూ చేస్తుంది. ఎన్నికల్లో గెలవడం, బాధ్యతలను స్వీకరించడం సంతోషకర మైన విషయమే అయినా.. దేశంలోనే మొదటిసారిగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నాం. రాష్ట్ర విభజనకు సంబంధించిన అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నందున సామరస్య పూర్వక పరిష్కారాలను త్వరగా కనుగొనాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను, అధికారులను కలిశారు. తెలంగాణ ప్రభుత్వంతోనూ సమావేశమయ్యారు.

**పునర్నిర్మాణం వైపు**

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఐదు కోట్ల మంది ప్రజలు చూపిన సంకల్పాన్ని అభినందించాలి. అలాగే ప్రస్తుత ఆందోళనకర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి సహకరించాలి. సంక్షోభాన్ని అధిగమించే మార్గాలను అన్వేషించడానికి సమష్టి ఆలోచన, మేధావులు, విద్యావేత్తలతో విస్తృతమైన చర్చలు అవసరం. 2047 నాటికి వికసిత్ భారత్ అనే నూతన అభివృద్ధి నమూనా దృష్ట్యా స్వల్ప, మధ్య స్థ, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా అభివృద్ధి సంబంధిత వ్యవస్థను ప్రారంభించే చర్యలు తీసుకుంటాం.

**కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధుల కేటాయింపు**

రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లోని నోడ్లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని తెలిపారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




33

# పాదుకా పట్టాభిషేకం – గురుస్థానంలో ధర్మం

**సంపుల్లారుణారవింద పల్లవ గర్భ
విభవభేదములు
యతివధూతిలక శాపాపనోదములు
శ్రుతిశిరోభవన విశ్రుత వినోదములు
తనదు పాదుకలు సంతత సనకాది
ముని వివాదములు రాముడు మోపి యొసగ
పనివడి రఘురామ పాదుకాయుగళ
మున రాజ్యభార మిమ్ముల నావహించి**

సీతారామ లక్ష్మణులు నిర్జరాణ్యంలో చిత్రకూట పర్వతం చెంత ఆశ్రమం నిర్మించుకున్నారు. వనవాస సౌఖ్యాన్ని చవిజూస్తున్నారు. ఇక్కడ భరతుడు అయోధ్యకు వచ్చాడు. విషయాలు తెలుసుకున్నాడు. తల్లిని చివాట్లు పెట్టాడు. 'ఈ రాజ్యం నాది కాద న్నాడు'. 'రాముణ్ణి మళ్లీ తీసుకొని వచ్చి రాజ్యాన్ని అప్పగిస్తా'నన్నాడు. "రాముడి దగ్గరకు పోదాం పద" అన్నాడు. అనటమేమిటి ! చతురంగ బలాలతో బయలుదేరాడు కూడా. రాముడి దగ్గరకు పోయి, "అన్నా, రాజ్యం నీది..నీది నీవే ఏలుకో, నేను నీ బంటును" అని విన్నవించుకున్నాడు. రాముడిది ఒకటే మాట. "మనం తండ్రి మాట విందాం, వినాలి. ఆయన నన్ను అడవికి పొమ్మన్నాడు. నిన్ను రాజ్యమేలమన్నాడు. ఎవరి పని వాళ్లు చేయటం సబబు". భరతుడు ఒప్పుకోలేదు.

రాముడూ ఒప్పుకోలేదు. భరతుడు 'ధర్నా చేస్తాను, ఆమరణ నిరాహార దీక్ష పూనుతాను" అన్నాడు. భరతుని సత్యాగ్రహోద్యమం విఫలమయింది. విశ్వేతిహాసంలో ప్రప్రథమ సత్యాగ్రహం అది. అది ఇలా విఫలమయింది. తరువాత దాని జాతకం అలాగే ఉంటూ వచ్చింది. రాముని మాట శిరోధార్యమయింది.

భరతుడు అప్పుడొక మాట చెప్పాడు : "రామా! నేను నీ సింహాసనం మీద కూర్చోవటం కల్ల. ఈ పాదుకలమీద నీ చరణాలు ఉంచు. వీటిని సింహాసనం మీద ప్రతిష్ఠిస్తాను. ఈ నీ పాదుకలనే నీవు అనుకుంటాను'. రాముడు ఏ సమాధానం చెప్పగలడు? తండ్రి చెప్పలేదు అని అనగలడా? ఇందులో రాముడి మాట నెగ్గిందో! భరతుడి మాట నెగ్గిందో చెప్పటం కష్టం. ఇద్దరి మాట నెగ్గినట్టే. ఇది విచిత్రంగా ఉంటుంది. కాని వాస్తవం ఇదే.

భరతుడు తనకు గురుస్థానంలో ఉన్న రాముని పాదుకలను సింహాసనం మీద ఉంచాడు. వాటికి పట్టాభిషేకం జరిపించాడు. వాటిల్లో రాముణ్ణి చూస్తున్నాడు. ప్రతిదీ ఆ పాదుకలకు నివేదిస్తాడు. తరువాత అమలుచేస్తాడు. పాదుకా పట్టాభిషేకం పరమ రమణీయం. సుగ్రీవుని పట్టాభిషేకం, విభీషణుడి పట్టాభిషేకం అవి కాదు పట్టాభిషేకాలు. పాదుకాపట్టాభిషేకమే పట్టాభిషేకం.

పాదుకలు అంటే పద రక్షణాధారాలు. గురు చరణారవింద నివాస స్థానాలు. గురుధ్యాన యోగమని ఒకటి ఉంది. మొదట ద్వాదశార్ణ పద్మం. అందులో అకథాది త్రికోణం. దానిలో నాదబిందు మణిపీఠ మండలం. దానిపై హంస పీఠం. అందులో కామకళ. దానిలో గురుచరణారవిందాలు ఉంటాయి. వాటిని భావన చేయాలి. ధ్యానం చేసి సందర్శించాలి. భరతుడు చేసిన పని ఇది. రామ పాదారవింద ధ్యాననిరతుడు భరతుడు. ధర్మమార్గ రక్షణ తత్పరుడు. భరతుడికి రాముడే దైవం,గురువు. రాముడు ధర్మానికి ప్రతీక. ధర్మాన్ని గురుస్థానంలో నిలుపుకున్నాడు భరతుడు. పాదుకలను నవరత్న ఖచిత సింహాసనంపై అలంకరింపచేశాడంటే అర్థం ఇదే.

రాజై కూడా తాను రాజు అనీ అనుకోలేదు భరతుడు. రాజలాంఛనాలు అంగీకరించలేదు. జటావల్కలధారియై మునివేషధరుడై నంది గ్రామంలో ఉండి పాలించాడు. అయోధ్యలో కూడా కాదు. ధర్మరాజ్యానికి ఇంతకంటే అవధి భూతమయిన ఆదర్శంఉండదు. యుధిష్ఠిరుని రాజ్యానికి ధర్మ రాజ్య మని పేరు. కాని భరతుని రాజ్యం అసలైన అర్థంలో ధర్మరాజ్యం. ఇంతకూ రామభరతుల నడుమ ఏర్పడ్డ వివాద స్వరూపమేమిటి? రాజ్యం నాదంటే నాది అనే పెనుగులాట కాదు. "ఈ రాజ్యం నాది కాదు, నీది" అంటాడు రాముడు. "కాదు ఈ రాజ్యం నీదే, నాది కాదు" అంటాడు భరతుడు. ఇది మన పరంపర.

**వైశంపాయన, జాగృతి 28.11.1981**

ఆధ్యాత్మికం

మన రుషులు

# క్షామ నివారకుడు రుష్యశృంగుడు



కశ్యప మహర్షి మనుమడు రుష్యశృంగుడు (విభాండకుని కుమారుడు).మహా తపస్సం పన్నుడు. పరకాంతను కన్నెత్తి చూసి ఎరుగని వాడు. తపోభంగం కాకూడదన్న ఉద్దేశంతో తండ్రి అలా పెంచాడు. ఆ నియమ నిష్ఠలే అనంతరకాలంలో రుత్విక్కుడిగా వ్యవహరించి అవతార పురుషులు శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణభరత శత్రుఘ్నుల ఆవిర్భావానికి కారకమయ్యాయి. ఆయన కాలుమోపిన ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది. ఆయన రాసిన 'రుష్య శృంగ స్తుతి' గ్రంథం ఆచారం, శౌచం, శ్రాద్ధం, ప్రాయశ్చిత్తం తదితర అంశాలను వివరిస్తుంది. ఒకసారి నీటి మడుగులో స్నానం చేస్తున్న విభాండుకుడు మోహిని అందానికి పరవశుడు కావడంతో వీరస్కలనమై నీట జారింది. అటుగా వచ్చిన ఆడ లేడి నీటితో పాటు ఆ వీర్యాన్ని మింగడంతో కొమ్ముతో రుష్యశృంగుడు జన్మించాడు. చిత్రలేఖ అనే అప్సరస ఇంద్రుని శాప కారణంగా లేడిగా పుట్టి విభాండకుడి వీర్యంతో కూడిన నీటిని తాగి సంతనావతి అయి శాపవిమోచనం పొందిందని పురాణ గాథ.ఆమె అడవిలో వదలి వెళ్లిన శిశువును తన పుత్రుడిగా దివ్యదృష్టితో గ్రహించిన విభాండకుడు ఆశ్రమానికి తీసుకు వచ్చాడు.

# మహాభారత యుద్ధానికి కారకులు ఎవరు?

33




కురుక్షేత్ర సంగ్రామానికి కారణం ఎవరు అనే ప్రశ్న ఎవర్ని అడిగినా సులభంగానే జవాబులు చెబుతారు దుర్యోధనుడు అని. ఎందుకంటే మొదటి నుంచి దుర్యోధనుడికి పాండవులమీద ద్వేషమే! పాండవులని అంతమొందించాలని దుర్యోధనుడు చేయని పని లేదు. విషం పెట్టించాడు. లక్క ఇంటిని తగలబెట్టిం చాడు. మాయా ద్యూతంలో ఓడించాడు. నిండు సభలో ద్రౌపదిని అవమానించాడు. పాండవులను అడవులపాలు చేశాడు. అటువంటి దుర్యోధనుడే యుద్ధానికి, సర్వనాశనానికి కారణం. దుర్యోధనుడు కాకపోతే ఇంకెవరు అవుతారు కారణం? వాడు పాపాత్ముడు. వాడి పాపం పండింది. బద్దలయింది. తత్ఫలితంగా కురుక్షేత్ర సంగ్రామం సంభవించింది. కురు వంశం భస్మీభూతం అయింది. ఇదీ ఎవరు చెప్పినా! దీనికే చిలవలు పలవలు చేర్చి చెప్పేవాళ్లు కూడా ఉన్నారు.

ఉదాహరణకు ధృతరాష్ట్రుడే ఇంత జరగడానికి మూల కారణము అనేవాళ్లు ఉన్నారు. ఎందుకంటే ధృతరాష్ట్రుడికి పుత్ర వ్యామోహం ఎక్కువ. దుర్యోధనుడిని కాదని బతకలేడు ఆయన. కాదని ఉంటే ఎందుకు ఇలా ప్రవర్తిస్తాడు? ఒకవేళ దుర్యోధనుడు తండ్రికి ఎదురు తిరిగాడనుకుందాము. వాడిని కాదనగలవాడే ధృతరాష్ట్రుడు. అట్టివాడు దుర్యోధనుడిని రాజ్య బహిష్కరణ చేయ వచ్చు. లేదా దండించవచ్చు. అంటే సంహరించవచ్చు కూడా. ఒకవేళ తప్పనిసరి అయితే! ధృతరాష్ట్రుడిని తప్పుపట్టే వాళ్లు ఎవరూ లేరు. ఒక్కడు ఛస్తే, ఇంత యుద్ధం, ఇంతమంది చావటం ఎలాజరుగుతుంది? ఆ ఒక్కడు బ్రతికి ఉంటంవల్ల అటు, ఇటు దాదాపుగా అందరూ హతమైనారు. అందరూ అంటే? అక్షౌహిణులు! కాబట్టి దుర్యోధనుడిని క్షమించి ఊరుకొన్న ధృతరాష్ట్రుడే కారణం అంటారు. ఇది సబబుగానే కనిపిస్తుంది.

అలాగే మహాభారతయుద్ధం జరగడానికి భీష్ముడు కారణం అని చెప్పేవాళ్లు కూడా ఉన్నారు. భీష్ముడు అంటే ఎవరు? కురువంశానికి మూల విరాట్టు. భీష్ముడు లేకపోతే కౌరవులూ లేరు, పాండవులూ లేరు. ధృతరాష్ట్రుడు లేడు, పాండురాజూ లేడు, వాళ్ల తండ్రులూ లేరు. కురువంశానికి కుదురు వంటివాడు భీష్ముడు. మహాపరాక్రమశాలి. పరశురాముని సైతము ఎదిరించినవాడు. అంతేకాదు, సర్వధర్మ మర్మజ్ఞాత, అట్టి భీష్ముడు కౌరవసభలో ఉన్నాడు. భీష్ముడి మాట కాదని ధృతరాష్ట్రుడు ఏమి చేయ గలడు? దుర్యోధనుడు ఏమి చేయగలడు? ఒకవేళ భీష్ముడ్ని తిరస్కరిస్తే వారికి గుణపాఠం నేర్పలేడా భీష్ముడు? నేర్పగలడు. నయాన చెప్పగలడు. భయాన అయినా చెప్పగలడు. కాదు కూడదు అంటే కౌరవసభలో నుంచి నిష్క్రమించడం కూడా భీష్ముడి చేతిలోని పనే. భీష్ముడు లేకపోతే ఇక కౌరవ సైన్యం అనేది ఉన్నా లేనట్లే లెక్క. తన శక్తి సామర్థ్యాలు తెలిసిన భీష్ముడు, న్యాయాన్యాయాలు, ఉచితానుచితాలు, ధర్మాధర్మాలు తెలిసిన వాడు కిమ్మనకుండా కూర్చున్నాడే కాని, అవసరమైన పని చేశాడా? చేస్తే యుద్ధం ఎందుకు జరుగుతుంది? ఒకవేళ జరిగినా ఇంత సైన్య నష్టము లేకుండా భీష్ముడే మట్టుపెట్ట వచ్చునే. దుర్యోధనుడిని,అతని సోదరులనే అలా చేయలేదు. అందుకని యుద్ధము జరిగింది. కనుక భీష్ముడే కారణం యుద్ధానికి! ఇది కూడా సమంజసం గానే తోస్తుంది.

ఇంకా విచిత్రంగా కొంతమంది పాండురాజు యుద్ధానికి కారణమ ని చెబుతారు. ఎందుకంటే ధృతరాష్ట్రుడు పెద్దవాడయినా అంధుడు కావటంచేత రాజ్యార్హతలు కోల్పోయినాడు. సరే, పాండురాజుని రాజు అన్నారు. పాండురాజు సింహాసనము మీద కూర్చోవచ్చుగా! అన్నగారిపై భక్తిప్రపత్తులు ఎక్కువై, అన్నగారినే గద్దెపైన కూర్చుండబెట్టి కథ నడిపించాడు. ఇందులో ఆ క్షణాన తప్పనిపించే విషయం లేకపోవచ్చు. కాని పర్యవసానాలు ఎలా ఉన్నాయి? దుర్యోధనుడికి రాజ్యకాంక్ష పుట్టింది. రాజు ధృతరాష్ట్రుడు కదా! ఆయనకు పెద్దకొడుకు దుర్యోధనుడు. ధృతరాష్ట్రుడు దిష్టిబొమ్మ మాత్రమే అని అంటే ఒప్పుకొంటాడా వాడు? కౌరవపాండవులలో ధర్మరాజే వయస్సులో పెద్దవాడన్నప్పటికీ అంగీకరిస్తాడా దుర్యోధనుడు? ఎందుకు అంగీకరిస్తాడు? వాడు క్రోధ పరవశుడు. మాత్సర్య పూరితుడు. అట్టివాడి దురాలోచనకు దుశ్చర్యలకు అవకాశం ఎందుకు ఏర్పడింది?

–వైశంపాయన,
'జాగృతి' 4-09-1982

తనతో పాటు కుమారుడి తపస్సుకు అవరోధం కలగకుండా కట్టుదిట్టంగా సాకాడు.

అంగరాజ్య పాలకుడు లోమపాదుడి పాలనలో వానలు వెనుకబడి కరవు తాండవిస్తుండగా, ఇంతవరకు స్త్రీని చూడని వ్యక్తి యాగం నిర్వహిస్తే సమస్య పరిష్కారమవుతుందని అందుకు రుష్యశృంగుడే తగిన వాడని విజ్ఞులు సూచించారు. అయితే , ఆశ్రమం తప్ప ఇతరత్రా తెలియని ఆయనను రప్పించడం ఎలా? అని ఆలోచించిన రోమపాదుడు, కొందరు అందమైన యువతులను పంపాడు. వారు విభాండక మహర్షి ఆశ్రమంలో లేని సమయంలో రుష్యశృంగుడిని ఆటపాటలతో అలరించి, భక్ష్యాలతో సంతృప్తిపరచి రాజ్యానికి తీసుకువచ్చారు. అలా ఆయన రాజ్యంలో అడుగుపెట్టిన వెంటనే వర్షాలు కురిసి అనావృష్టి మటుమాయమైంది. సంతసించిన రోమపాదుడు తన పెంపుడు కూతురు శాంతను (దశరథుని పుత్రిక) ఆయనకు ఇచ్చి పెళ్లి చేశాడు. విభాండకుడు వచ్చి కుమారుడు,కోడలిని ఆశ్రమానికి తీసుకువెళ్లాడు. రుష్యశృంగ శాంత దంపతులకు చతురంగుడనే పుత్రుడు కలిగాడు. రోమపాదుడితో పాటు దశరథుడితో రుష్యశృంగుడు పుత్రకామేష్టి యాగం చేయించాడు. ద్వాదశవార్షిక యాగం నిర్వహిం చాడు. రుష్యశృంగుడు నివాస ప్రాంతం పేరు 'శృంగేరి'. అనంతర కాలంలో శంకర భగవత్పాదులు అక్కడ 'శారదాపీఠం' నెలకొల్పారు. అది ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది.

–రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**Truth, Purity and unselfishness- wherever these are present, there is no power below or above the sun to crush the possessor thereof. Equipped with these, one individual is able to face the whole universe in opposition.**

సత్యమెవని యెడద నిత్యమై యుండునో
స్వార్థ బుద్ధి లేక స్వచ్ఛతుండు
వీరి కీర్తిముందు విశ్వమ్ము తలవంచు
వినుడి స్వామి సద్వివేక వాణి!!





బండిరాజుల శంకర్

గిరాకు ఎనిమిదో నెల వచ్చింది.

కడుపులో పిల్లల కదలికలు ఎక్కువయ్యాయి. పడుకున్నా, కూర్చున్నా అవి ఎక్కువగా తెలిసి పోతున్నాయి. అందరన్నట్లుగా, ముగ్గురు పిల్లలతో కూడిన బరువైన పొట్ట వల్ల శ్రమ, ఆయాసం వస్తాయా అనుకుంది. కానీ అదేమి లేదు.

శరీరంలో ఒక భాగం, అతి సహజంగా పెరిగినట్లుగా అనిపిస్తున్నదంతే! కాకుంటే, కూర్చున్నప్పుడు నిలబడినప్పుడు ఆ పసివాళ్లకే ఏవైనా బాధ కలుగుతుందేమోనని జాగ్రత్తగా లేవటం కూర్చోవటం చేస్తున్నది.

తనిప్పుడు ఏకకాలంలో ముగ్గురు బిడ్డలకు తల్లి కాబోతున్నదని అనుకుంటే, అనిర్వచనీయమైన ఆనందం కలుగుతున్నది. తెలియని గర్వంతో మనసు ఉప్పొంగిపోతున్నది. గుర్తుకొచ్చినప్పుడల్లా చెయ్యి పొట్ట మీద వేసుకుని వాళ్లెక్కడ ఉన్నారోనన్నట్లుగా వెతుక్కునేది.

అది తెలిసేది కాదు. పొట్టంతా నిండుగా ఉంది. ఉదరోన్నతాలు పెరిగి జీవన లయను నియంత్రిస్తున్నట్లుగా ఉంది. తల్లి స్పర్శ చేతికి తగలగానే తెలిసినపోయినట్లు, పొట్టలో కదిలేవారు, అమ్మతో అనుబంధాన్ని పెంచుకుంటున్నట్లుగా.

అద్దంలో చూసుకుంటే తన విగ్రహమే తనకు నిండుగా, ముగ్ధమోహనంగా, ఆశ్చర్యం కలిగించేంత అందంగా ఉంది.

"ఫ్చ్... ఇలా సీమంతం జరిపించుకుంటే... ఎంత బాగుంటుంది! ఆ జ్ఞాపకాలు తనను



'జాగృతి' నిర్వహించిన
స్వర్గీయ కొండపాక
కిషన్‌రావు స్మారక
నవలల పోటీలో ప్రథమ
బహుమతి పొందిన రచన




జీవితాంతం వెన్నంటి ఉంటాయిగా అనుకుంది.

ఆ విషయమే, డాక్టర్ వరదతో అనేసింది.

"ఊహు! గీరా! నీవిప్పుడు తల్లిగా జీవించటం లేదు. ఓ ఉద్యోగిలా మాతృదానం చేస్తున్నావు. దాన్నలాగే కొనసాగనివ్వు. ఇంకా ముందుకు వెళ్తే, కంటికి కనిపించని మమతల పొరలు, అనుబంధాల అనుభూతులు బంధాల దారలై నిన్ను కట్టివేస్తాయి.

ఆ పిల్లల్ని పెంచాలని కూడ అనిపిస్తుంది. అప్పుడు నీ అగ్రిమెంట్ నీకు అడ్డుపెడుతుంది. దాన్ని పట్టుకుని నీవు కోర్టుకు వెళ్లినా చెల్లదు. నీవు తల్లిగా అనుభూతుల్ని మాత్రం పంచుకుంటానన్నావు. గర్భిణిగా వాటిని భరిస్తున్నావంతే!" కచ్చితంగా చెప్పేసింది వరద.

గీరా మాట్లాడలేదు. "అది నిజమే! తనది అగ్రిమెంట్ మాత్రమే. గుడ్లను పొదిగే వరకే ఈ ఉదరమనే గూటి ఆధారం. పక్షులు రెక్కలొచ్చాక ఎగిరిపోతే, వీళ్లు పుట్టగానే కదిలిపోతారు'' అనుకుంది.

డాక్టర్ వరద ఆప్యాయంగా గీరా తల మీద చెయ్యివేస్తూ, "అమ్మ కావాలని అంత ఆశగా ఉంటే, పెళ్లి చేసుకుని స్థిరపడతానంటున్నావుగా. అప్పుడు నిజమైన అమ్మలా, గర్భవతిగా సీమంతం చేసుకుని నన్ను పిలువు, వస్తాను" చెప్పింది నవ్వుతూ.

నిజంగా గీరా అంటే డాక్టర్ వరదకు చాలా ఇష్టంగా అనిపిస్తుంది. 'ఎంతగా కష్టపడి, రిస్కు తీసుకుంటుందీ పిల్లా, రుచులు కోరే నాలుకను నియంత్రిస్తూ తిన్న దాన్ని ఇముడ్చుకోలేక, ఒక తల్లి గర్భవతిగా పడే కష్టాలన్నీ పడుతున్నది' అనుకుంటుంది.

"నాకు, సహజమైన ప్రసవం కావటానికి వీలుందా? సిజేరియనా?" అడిగింది. "వీలయినంత వరకు నార్మల్ చూద్దాం. సాధారణంగా 'సీ సెక్షన్‌కు నేను వెళ్లను. నీకేది ఇష్టం?' ఎదురు ప్రశ్నించింది.

"నార్మల్ డెలివరి పురిటి నొప్పులెలా ఉంటాయో చూడాలనుంది" చెప్పింది.

"ఓకే. అన్నీ అనుకూలంగా ఉంటే నార్మల్ డెలివరి సాధ్యమే" అంటూ అన్నీ జాగ్రత్తలు చెప్పి వెళ్లిపోయింది వరద.

ఎదలు ఎత్తు పెరిగాయి. పొట్టతో పాటు ఉదరోన్నతాలు పెరిగి, వాటి నుంచి అడపాదడపా క్షీరధారలు కనిపిస్తున్నాయి. జాకెట్లన్నీ బిగువయి పోయాయి. అదే డాక్టర్ వరదతో చెప్పింది.

"పిల్లల పోషణ కోసం తల్లి లోపల ఈ జీవ రసాయనాలన్నీ చైతన్యవంత మవుతాయి. నిజమైన అమ్మకా ఎదరోన్నతాలు పెరగటం సహజం. నీకలా అనిపించటం సహజమైన మార్పు" చెప్పింది.

మనసులో మాత్రం, నీవు మాతృదానం చేసే సరోగేట్ అమ్మవి. నీకే మార్పులన్నీ అనవసరం. నీవా పిల్లల్ని పెంచవు కాబట్టి, నీకవన్ని బాధనే మిగులుస్తాయి. కానీ గీరా! యు ఆర్ లక్కీ. నీవు పెళ్లి చేసుకోబోయె వ్యాన్ కూతుర్ని, అదనంగా మోస్తున్నావు. గాంధారికి సరోగేట్‌గా మారిన అండం, సెల్ఫ్ డివిజన్‌తో మార్పులేర్పడి, ఐడెంటికల్ ట్విన్స్‌కు జన్మనివ్వబోతున్నావు.



గాంధారికి ఒకరినిచ్చినా, ప్రకృతి నీ కోసం మరొకర్ని దాచింది. అది నీకు, పెళ్లయ్యాక పెళ్లి కానుకగా ఇచ్చి, సర్‌ప్రైజ్ చేస్తాను అనుకుంది డాక్టర్ వరద.

◆ ◆ ◆

గీరాకు తొమ్మిది నెలలు నిండాయి.

చివరి చెకప్ చేస్తున్నది డాక్టర్ వరద. ఆమెకే ఆశ్చర్యంగా ఉంది. సాధారణంగా ఒకే గర్భం అయితే ఇంత మందుంటే చోటు సరిపోక ఒకరికొకరు ఒత్తుకుపోయినట్లుంటారు.

ఒక్కోసారి వాళ్ల ఎదుగుదలకు సరయిన పోషణ లభించక బలహీనంగా, లేదా వేరే కారణాలతో నీరసంగా ఉంటారు. ఒక్కోసారి అలాంటి సందర్భాల్లో ఒకరో, ఇద్దరో చనిపోవటం కద్దు. కానీ గీరా పొట్టలోని ఈ నలుగురు, ఎంతో చైతన్యవంతంగా, ఆరోగ్యంగా, ముఖ్యంగా అందరికి ఒకేలాంటి ఎదుగుదల ఉంది.

ఏ ఏ తల్లులకెలాంటి వాళ్లు కావాలో, అలాంటి వారి కోరిక తీర్చాలన్నట్లుగా, ఆరోగ్యంగా ఎదుగుతున్నారు.

'ఇదంతా గీరా విల్‌పవర్. ఆమె మానసిక స్థయిర్యమే పిల్లల్ని అలా పెంచగలుగుతున్నది. ఆహార నియమాల్ని, వ్యాయామాన్ని క్రమం తప్పకుండా చేస్తుంది గీరా' అనుకుంది వరద.

అందులో ఇద్దరికి తలలు కూడా కిందికి వచ్చాయి. ఇద్దరికి రాలేదు. ఇలాంటి సందర్భాల్లో పురిటినొప్పులు ముందే వస్తాయి.

ఇలాగే లేబర్‌పెయిన్స్ ప్రారంభమయితే, ఇద్దరికి కాన్పు అవుతుంది. ఇద్దరికి కాదు, ఆ ఇద్దరి కోసమయినా సి సెక్షన్ చెయ్యాలి. డాక్టర్ అజాగ్రత్తగా ఉంటే, పిల్లల ప్రాణాలకే ముప్పొస్తుంది. ఒకే బిడ్డయితే, నొప్పులు రాగానే ఉమ్మనీటితో పాటు, ఆ బిడ్డ బైటపడుతుంది. నొప్పులాగిపోతాయి. అంతటితో



సంబరాజు లీల (లట్టుపల్లి)

ఆ తల్లికి విశ్రాంతి దొరుకుతుంది.

కానీ గీరా! ఇంతమందిని కనాలి. ఒక్కొక్కరికి నాల్గు నిమిషాల వ్యవధి ఉన్నా, పదహారు నిమిషాలు పడుతుంది. పదహారు నిమిషాల ప్రసవవేదనంటే, ఎంత కష్టమో తన దగ్గరికొచ్చే స్త్రీలలో నిరంతరం చూస్తూనే ఉంటుంది. అందుకే గీరాకు సి సెక్షన్‌కు తేది నిర్ణయించి, "గీరా! ఇక రెండు రోజుల్లో, నీ భారం దిగిపోతుంది. ఫ్రీబర్డ్‌లా, మరో పదిహేను రోజులు, అజ్ఞాతంలో నా దగ్గరే ఉంటావు. ఆ పైన, నీ జీవితం నీదిరా! వెళ్లిపోతావు" చెప్పింది.

గీరా సన్నగా నవ్వుతూ ఈ చిన్నారులు నా పొట్టలో ఇంక రెండేరోజులు ఉండేది. ఈ అమ్మతో అనుబంధం పంచుకునేది నలభై ఎనిమిది గంటలేనా?" ఆప్యాయంగా పొట్టమీద చెయ్యివేసి చూసుకుంది.

"చాలు, వాళ్లకు అది నరకమే. భగవంతుడు వారికెలాంటి ఆపదలూ రానీకుండా, మాతృగర్భాన్ని సృష్టించాడేగాని, ఆ పిల్లలకది తొమ్మిది నెలలే సరిపోతుంది.

"అందుకే ఒక్కొక్కటిగా తల్లి నుంచి వేరు పడుతూ, స్వతంత్రంగా జీవించటానికి సిద్ధపడుతూ దారి చేసుకుంటారు. కదలికలు తగ్గిపోతాయి. ఉమ్మనీరు తగ్గి, క్రమంగా ఆక్సీజన్ పీల్చుకోవటం కష్టమౌతుంది.

"తల్లి కడుపులో నుంచి వచ్చేసి, ఒంటరిగా బతకటానికి పోరు ప్రారంభమయితే, అందులో భాగంగానే బిడ్డ బయట పడటానికి పురిటి నొప్పు లొస్తాయి. అందుకు తల్లి దేహమే సహకరిస్తూ అనుగుణంగా మారుతుంది.

"ఇదంతా సృష్టి రహస్యమే!

"గీరా! నీవు ఓ ప్రయోగానికి ఒప్పుకున్నావు. అంతకష్టం పడలేవు. అందుకే సిజేరియన్‌కు ఏర్పాటు చేశాను" చెప్పింది డాక్టర్ వరద.

"ఒద్దు డాక్టర్! ఎంత కష్టమైనాకాని, మళ్లీ నా జీవితంలో అమ్మనౌతానో లేదో... సహజ ప్రసవానికే అవకాశం ఇవ్వండి. ఎంత కష్టమైనా సరే! ఆ నొప్పుల్ని, పిల్లల్ని కనటంలోని బాధను మనసారా అనుభవిస్తాను" అంది గీరా.

"నీకింత ఓపిక ఉంటే నీ ఇష్టం. ఆ ఇద్దరు పిల్లలు కూడా కిందివైపుకు తిరిగారా, నీ కోరిక సులభమౌ తుంది. మళ్లీ రేపు స్కానింగ్ ఉంటుంది. కొందరిలో గర్భాశయం క్రింది గోడలు పలచగా ఉంటే జననాంగాల వద్ద సృష్టి కేంద్రం తెరుచుకుని కానుపు సులభమౌతుంది.

"నీకైతే, అన్ని సహజ లక్షణాలే కనిపిస్తున్నాయి.

"నీలాంటి సరోగేట్స్‌కు మాతృ అనుభూతులు, అనుభవాలకు వారి దేహం తగినట్లుగా ఉండదు. నీ అదృష్టం. నీ గర్భాశయం కూడా సహజ ప్రసవానికి అనుకూలంగా ఉంది. మేబీ, రేపు కానుపు నొప్పులు

"గీరా! నీవు ఓ ప్రయోగానికి ఒప్పుకున్నావు. అంతకష్టం పడలేవు. అందుకే సిజేరియన్‌కు ఏర్పాటు చేశాను" చెప్పింది డాక్టర్ వరద. "ఒద్దు డాక్టర్! ఎంత కష్టమైనాకాని, మళ్లీ నా జీవితంలో అమ్మనౌతానో లేదో... సహజ ప్రసవానికే అవకాశం ఇవ్వండి. ఎంత కష్టమైనా సరే! ఆ నొప్పుల్ని, పిల్లల్ని కనటంలోని బాధను మనసారా అనుభవిస్తాను" అంది గీరా.



రావచ్చు.

"అయినా ఇప్పుడు తల్లికి ఎక్కువ బాధలు తెలియకుండా, అనేక రకాల మందులొచ్చాయి" చెప్పింది డాక్టర్ వరద.

"మీరేమయినా చెయ్యండి. అది మీ ఇష్టం!" చెప్పింది గీరా.

"ప్రసవమంటే స్త్రీకి మరో జన్మంటారు. ఒక్కోసారి తల్లి ప్రాణాలకే ముప్పు ఏర్పడి ప్రాణాలు పోవచ్చు" హెచ్చరించింది.

"అలాంటి సమయమే వస్తే, డాక్టర్ వరద, వరదాయినిగా నా ప్రక్కనే ఉంటుంది, ఆదుకుని వైద్య సహాయం అందించటానికి, మీరుంటారు. నాకా ధైర్యం చాలు" చెప్పింది.

ఈ రోజుల్లో తల్లులకు లేని ధైర్యం, గీరాకున్నందుకు అభినందించకుండా ఉండలేక పోయింది వరద.

* * *

'రేపు, మీ సరోగేట్ మదర్‌కు ప్రసవం జరగొచ్చు. వచ్చి రిప్మైనింగ్ అవౌంటిచ్చి, బేబిని పిడియాట్రిషియన్ చూసి, ఆమోదించగానే తీసుకుపోవచ్చు' అంటూ మెయిల్ పెట్టింది వేరు వేరుగా, గాంధారి, ఉషా, కుంతల దంపతులకు.

అది చూడటానికి ఒకే మెయిల్. కాని, అందులో ఆరుగురు అపరిచిత వ్యక్తులకు సమాచార మందుతుంది. ఒక్కొక్క దంపతులకు లభించేది, అద్దె అమ్మ నుంచి ఒకే బిడ్డ. కానీ ఆ పసిప్రాణం ఎక్కడ ఉద్భవించిందో, సమాచారం ఎవరికీ తెలియదు.

ఆ ముగ్గురు దంపతులకు బిడ్డలనిచ్చేది ఒకే తల్లి. కానీ ఆ తల్లి వారికి తెలియదు. ఆ దంపతులకు ఆ తల్లి తెలియదు. ఆ వ్యక్తులు కూడా ఒకరికొకరు తెలియరు. అంత గొప్పగా, గోప్యంగా ఉంటుందీ సమాచారం.

పురిటిబిడ్డ కేరుమంటే పదిమందికి తెలిసే సృష్టి జీవనం అంత గోప్యంగా జరిగే ఆధునిక కాలం ఇది. పేగు తెంచుకుని, భూమ్మీద పడ్డ మరుక్షణం, ఆ బిడ్డ తల్లి నుంచి వేరయిపోతుంది. కనీసం కంటితో కూడా చూడరు.

ఎక్కడికి వెళ్లింది? ఎవరి చేతుల్లో పెరుగుతుంది? ఆడ, మగా? లాంటి విషయాలు కూడా ఆ తల్లికి చేరవు. ఊరుతున్న తల్లిపాలను మందులతో తగ్గించుకునే తల్లులతో చేస్తున్న వ్యాపారమది.

ఆధునిక యుగంలో అంతు తెలియని రహస్యమిది.

గాంధారి ఆ మెయిల్‌ను అత్తగారికి చూపించింది. "ఓహో! నా మనవరాలు, శుక్రవారపు మహాలక్ష్మిలా నా ఇంటికొస్తుంది" అంది సంతోషంగా.

నిజంగానే ఆవిడకు సంతోషంగా ఉంది.

సృష్టి మొదలయింది. తన పెద్ద కొడుకు వారసత్వంతో, పెరిగేది, పెంచేది చిన్న కొడుకు సంతానంగా. ఆవిడకు తేడా ఏమి కనిపించలేదు. అందుకే మనస్ఫూర్తిగా ఆ పసిబిడ్డను ఆహ్వానించటానికి పూనుకుంది.

రాష్ట్రాయ్ కూడ, సంతోషాన్నే వ్యక్తపరిచాడు.

ఆవిడ అప్పటికప్పుడు డ్రయివర్‌ను తీసుకునివెళ్లి, పలచని కాటన్ జుబ్బాలు, డైపర్లు కొంది. గాంధారి మాత్రం "రేపటి నుంచి నేను రిజిస్టర్డు తల్లి నౌతాను" అంది. ఆమె గురించి ఎవరూ పట్టించుకోలేదు.

ఉష మాత్రం "ఆ పాప నా ఇంటికి రాగానే, నేను నిజమైన తల్లినౌతాను, మరో తొమ్మిది నెలల్లో, నా కడుపులోంచే ఓ బిడ్డ, ఈ పాపకు తమ్ముడుగానో, చెల్లెలుగానో బైటకొస్తుంది" అంది ఆనందంగా.

ఆ రోజంతా ఉత్సాహంగా ఉంది. "పాప పుట్టిన పదోరోజు నుంచి, తన ట్రీట్‌మెంట్ ప్రారంభమవు తుంది" అనుకుంది.

కుంతల కూడ, మెయిల్ చూసుకుని, "నా జీవితం ఓ గాడిన పడుతుంది. ఈ పసిబిడ్డవల్ల లభించబోయే, ఆ అదృష్టాన్ని, ఈ బాబుకే అంటగడతారు. వాడీ ఇంటి యువరాజు" అంటూ ఆనందపడింది. దుష్యంత్ కూడా, సంతోషాన్ని వ్యక్తపరిచాడు. దుష్యంత్ తల్లి ఛాయాదేవి "ఇన్నాళ్లకు నా కోరిక తీరి, ఓ మగబిడ్డ ఇంట్లో కొస్తున్నాడు, చెట్టు ఏదైతేనేం, ఆ తోటలో నాటిన విత్తనం నా ఇంటిదే!" అనుకుంటూ ఆనందించింది.

(వచ్చేవారం ముగింపు)

# ఆత్మనిర్భరత దిశగా రక్షణరంగం

# విజయవంతంగా రుద్రమ్-II ప్రయోగం



**రక్షణ రంగం ఆత్మనిర్భరత దిశగా దూసుకుపోతోంది. ఒకటి తర్వాత ఒకటిగా నూతన ఆయుధాల ఆవిష్కరణలు, ఎగుమతులతో రక్షణ రంగం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన విధానాలు, చొరవల నేపథ్యంలో, 2023-24 ఆర్థిక సంవత్సరంలో విలువపరంగా దేశీయ రక్షణ ఉత్పత్తిలో అత్యధిక వృద్ధిని రక్షణ మంత్రిత్వ శాఖ సాధించింది.**

రక్షణ ఉత్పత్తులను తయారు చేసిన రక్షణరంగ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు (డిపిఎస్‌యు), ఇతర పిఎస్‌యులు, ప్రైవేటు కంపెనీల నుంచి అందుకున్న డేటా ప్రకారం దేశంలోని రక్షణ ఉత్పత్తి విలువ రికార్డు స్థాయిలో, రూ.1,26,887 కోట్లకు పెరిగి, అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తితో పోలిస్తే 16.7% వృద్ధిని సాధించింది. ఈ పురోగతిని గుర్తిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం వరుసగా ప్రతి ఏడాది నూతన మైలు రాళ్లను అధిగమిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను అగ్ర రక్షణ ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు.

**రుద్రమ్ క్షిపణి -11 ప్రయోగం విజయవంతం**

ఇందులో భాగంగానే ఇటీవలే గగన- ఉపరితల యాంటీ రేడియేషన్ (రేడియో ధార్మికశక్తి రహిత) సూపర్‌సోనిక్ క్షిపణి రుద్రమ్ 11ను ఎస్‌యు-30ఎంకెఐ ఫైటర్ జెట్ నుంచి విజయవంతంగా పరీక్షించింది. రుద్రమ్ సూపర్‌సానిక్ మిస్సైల్‌ను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డి) అభివృద్ధి చేసింది. చోదక వ్యవస్థ, నియంత్రణ, మార్గదర్శక క్రమసూత్ర పద్ధతిని ధృవీకరిస్తూ అన్ని పరిశీలనా లక్ష్యాలను ఈ ఫ్లైట్ టెస్ట్ (ప్రయోగ పరీక్ష) నెరవేర్చింది. రుద్రమ్ అంటే 'దు:ఖాన్ని దూరం చేసేవాడు' అని అర్థం.

శత్రు ఉపరితల (నిఘాతోపాటుగా జాడలను తెలుసుకునే) రాడార్లు, సప్రెషన్ ఆఫ్ ఎనిమీ ఎయిర్ డిఫెన్స్ (ఎస్ఇఎడి - శత్రు వైమానిక రక్షణ) మిషన్లను లక్ష్యంగా చేసుకునేందుకు అభివృద్ధి చేసిన తొలి యాంటీ రేడియేషన్ క్షిపణి రుద్రమ్. నాలుగేళ్ల కిందట మార్క్-1 వర్షన్‌ను పరీక్షించిన తర్వాత భారతీయ యుద్ధ విమానాలకు వెన్నుముక అయిన ఎస్‌యు-30కెఐ నుంచి తాజాగా రుద్రమ్ -11ను పరీక్షించారు.

దేశీయంగా అభివృద్ధి చేసిన సాలిడ్- ప్రొపెల్డ్ ఎయిర్- లాంచ్డ్ (ఘన చోదక విమానం) నుంచి ప్రయోగించగల క్షిపణి వ్యవస్థ, రుద్రమ్ -11 శత్రువులకు సంబంధించిన అనేక రకాల ఆస్తులను నిర్వీర్యం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారత్ ప్రస్తుతం రష్యన్ యాంటీ రేడియేషన్ క్షిపణి కెహెచ్-31ను ఉపయోగిస్తోంది. కెహెచ్-31 క్షిపణుల స్థానంలో రుద్రమ్ క్షిపణులు రానున్నాయి.

ఒక నౌకపై సహా చందీపూర్‌లో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో మోహరించిన ఎలక్ట్రో ఆప్టికల్ వ్యవస్థలు, రాడార్, టెలిమ్యాలెట్రీ (దూరమితి) కేంద్రాలు వంటి అనేక జాడలు కనుగొనే పరికరాలు క్యాప్చర్ చేసిన ఫ్లైట్ డేటా రుద్రమ్-11 క్షిపణి పనితీరును ధ్రువీకరించినట్టు ఒక ప్రకటన తెలిపింది. సాయుధ దళాలలో శక్తికి గుణకంగా రుద్రమ్-11 వ్యవస్థ పాత్రను ఈ విజయవంతమైన పరీక్ష స్థిరీకరించింది.

వివిధ ఎత్తుల నుంచి ప్రయోగించగల ఈ క్షిపణి, శత్రు రేడియో తరంగాల ఫ్రీక్వెన్సీలను, రాడార్ల సిగ్నళ్లను దాదాపు 100 కిమీ దూరం నుంచే గ్రహిస్తుంది.

ఈ క్షిపణిని లాక్-ఆన్-బిఫోర్/ ఆఫ్టర్ (లక్ష్యాన్ని ముందుగానే నిర్దేశించి లేదా ప్రయోగించిన అనంతరం నిర్దేశించి) ప్రయోగ వ్యవస్థలపై దీనిని ప్రయోగిం చవచ్చు. ప్రయోగించిన అనంతరం లక్ష్యం దిశగా తనను తాను మళ్లించుకునేందుకు క్షిపణిలోని అంతర్గత మార్గదర్శక వ్యవస్థ అనుమతిస్తుంది.

**రుద్రమ్ -1**

ఒడిషా తూర్పు తీరం నుంచి 2020లో సుఖోయ్ నుంచి రుద్రమ్-1 రకం క్షిపణిని ప్రయోగించి, పరీక్షించారు. రుద్రమ్ -1 వర్షన్ రెండు రకాలపై నడుస్తుంది - వివిధ శ్రేణుల్లోని రేడియో ఫ్రీక్వెన్సీ లక్ష్యాన్ని వర్గీకరించి, ఒక మిల్లీమీటర్ (ఎంఎండబ్ల్యు) తరంగం నుంచి వెలువడే శక్తితో అన్నిరకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేసేందుకు ఇది తోడ్పడుతుంది.

దాదాపు 100 నుంచి 150 కిమీల పరిధిని కలిగిన మార్క్ -1 రకం, మాక్ 2 (ధ్వనికన్నా రెండు రెట్లు వేగం) వేగాన్ని అందుకోగలుగుతుంది. దీనిని ఒక కిమీ నుంచి 15 కిమీ ఎత్తువరకు ప్రయోగించ వచ్చు. భారతీయ వైమానిక దళం 2022లో తదుపరి తరం యాంటీ రేడియేషన్ మిస్సైల్ (ఎన్‌జి ఎఆర్ఎం)ను రూ. 1,400 కోట్ల ఒప్పందం ద్వారా కొనుగోలు చేయాలని భారతీయ వైమానిక దళం ప్రతిపాదించింది. ఈ క్షిపణిని బహుళపాత్ర ఫైటర్ విమానం మిరాజ్ 2000 నుంచి ప్రయోగించవచ్చు. రుద్రమ్-1 క్షిపణిని భారీగా ఉత్పత్తి చేయడంలో డిఆర్‌డిఒకు అదానీ డిఫెన్స్ భాగస్వామిగా ఉంది.

**- జాగృతి డెస్క్**



# బంగ్లాదేశ్‌లో 'కోట

**యువత సమాజం పట్ల, రాజకీయంగానూ ఎంత చైతన్యంతో ఉందనే విషయానికి విద్యార్థి ఉద్యమాలు ప్రతీకగా ఉంటుంటాయి. ఈ ఉద్యమాలను ఏ దేశామూ తప్పించుకోలేదు. నిన్న కాక మొన్న అమెరికాలోని ప్రముఖ యూనివర్సిటీలన్నింటిలో పాలస్తీనాకు అనుకూలంగా జరిగిన ఉద్యమాలను ఇంకా మరువక ముందే మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో ఒకటి ప్రారంభమైంది. నిజానికి, పలు సందర్భాల్లో మార్పునకు పునాదిగా ఉండేది ఈ ఉద్యమాలే. 2018లో షేక్ హసీనా ప్రభుత్వం రద్దు చేసిన బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో పోరాడిన యోధుల కుటుంబాలకు 30 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ కోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ప్రస్తుతం ఉధృతంగా ప్రారంభమైన విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా మారడంతో సుప్రీం కోర్టు కలుగచేసుకొని వాటిని ఐదుశాతానికి తగ్గించడంతో అక్కడ కొంత శాంతి ఏర్పడేందుకు అవకాశం లభించినట్లైంది.**

బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమాలు కొత్తకాదు. నిజానికి ఆ దేశం ఏర్పడింది ఢాకా విశ్వవిద్యాలయం నుంచి ప్రారంభమైన ఉద్యమం కారణంగానే. నాటి పాకిస్తాన్ ప్రభుత్వం తమకు అందవలసిన అధికారాన్ని అందనివ్వడం లేదన్న కారణంగా ప్రారంభమైన ఆ ఉద్యమం, యుద్ధంగా మారి తదనంతరం బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడింది. నిజానికి 1971 బంగ్లా స్వాతంత్ర్య యుద్ధంలో వారు చేసిన త్యాగాలు తక్కువేమీ కాదు. ఇందులో దాదాపు 30 లక్షల మంది బెంగాలీలు మరణించగా, 40 లక్షల మంది మహిళలు అత్యాచారానికి గురయ్యారు. 1971 విముక్తి యుద్ధం చేస్తున్న వారిపైకి పాకిస్తానీ సైన్యం రజాకార్లను ఉసిగొల్పింది. వీరంతా కూడా పాకిస్తానీ అనుకూల బెంగాలీలు, ఉర్దూ మాట్లాడే బీహారీలు. ఈ రజాకార్లు తెలంగాణలో లాగే ఆ సమయంలో అత్యంత క్రూరమైన హత్యలకు, అత్యాచారాలకు, వేధింపులకు పాల్పడ్డారు. అందుకే, బంగ్లాలో దానిని ఒక ప్రతికూల మాటగా పరిగణిస్తారు. చర్చలకు రాకుండా ఉద్యమిస్తున్న విద్యార్థులను రజాకార్లతో ప్రధాని షేక్ హసీనా పోల్చడంతో వారి ఆగ్రహం కట్టలు తెంచుకుని ఉద్యమం తీవ్రం, హింసాత్మక మైంది. ఈ నిరసనలలో వందమందికి పైగా విద్యార్థులు మరణించినట్టు వార్తలు చెబుతున్నాయి.

1971 నాటి స్వాతంత్ర్య యుద్ధంలో పోరాడిన వారి కుటుంబాలకి బంగ్లా ప్రభుత్వం ప్రభుత్వోద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్లను కేటాయించింది. నిజానికి 2018 వరకు బంగ్లాదేశ్‌లో 56శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి. ఇందులో వికలాంగులకు ఒక శాతం, ఆదివాసులకు 5 శాతం, మహిళలకు 10 శాతం, వెనుకబడిన జిల్లాలకు చెందిన వారికి 10 శాతం, బంగ్లా విముక్తి యుద్ధంలో పోరాడిన వారి కుటుంబాలకు 30 శాతంగా ఉండేవి. దీనితో నిజమైన ప్రతిభ కలిగిన వారికి 44శాతం స్థానాలు మాత్రమే మిగిలేవి. ఇందుకు వ్యతిరేకంగా 2018లో విద్యార్థి సంఘాలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టడంతో నాటి షేక్ హసీనా ప్రభుత్వం మొత్తం కోటాలనే రద్దు చేసింది. కానీ కోర్టులు తిరిగి వాటిని పునరుద్ధరించడంతో సమస్య ప్రారంభమైంది.

కాగా, ఈ నిరసనల నేపథ్యంలో అనేక యూనివర్సిటీలు మూతపడగా, ఇంటర్నెట్‌ను నిలిపివేసి, అందరినీ ఇంట్లోనే ఉండమంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మీడియా కూడా సరైన సమాచారాన్ని తెలుసుకోలేకపోతోంది. అయితే, ఉన్నత న్యాయస్థానం రిజర్వేషన్ కోటాను తగ్గించడాన్ని మంచి నిర్ణయంగా బంగ్లా న్యాయశాఖ మంత్రి అనిసుల్ అల్‌హక్ కొనియాడారు. రాజ్యాంగ వ్యతిరేకంగా హింస, తీవ్రవాదం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలని అజెండా కలిగినవారు ఈ విద్యార్థి ఉద్యమాన్ని సాకుగా తీసుకునే అవకాశముందని, ఈ ఉద్దేశాన్ని 2013 నుంచి ఆ రాజకీయ ముఠా దీనిని ప్రదర్శిస్తూనే ఉందంటూ ఆయన విమర్శించారు.

హింసతో, రాజకీయాలతో సంబంధంలేని కోటా వ్యతిరేక ఉద్యమకారులను అడ్డుగా పెట్టుకొని గత కొద్ది రోజులలో వారు ప్రేరేపించిన హింసతో ఈ అనుమానం నిజమేనని తేలిందని బంగ్లా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. నిరసనకారులు తమ 8 డిమాండ్‌లను ప్రభుత్వానికి లిఖితరూపంలో అందించారని, ప్రభుత్వం దానికి పరిష్కారం కనుగొనడం అసాధ్యం కాదని భావించిందని కూడా ఆ ప్రకటన పేర్కొనడం గమనార్హం. దేశంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలతో విద్యార్థి సంఘాలకు ఎటువంటి సంబంధం లేదని వారి కోఆర్డినేటర్లు స్పష్టంగా చెప్పారని, ఇతర పార్టీల విధ్వంసకర చర్యలకు, తమ శాంతియుత ఉద్యమానికి మధ్య తేడా ఉందని కూడా వారు స్పష్టం చేశారని కూడా ప్రభుత్వం వెల్లడించడం ద్వారా ప్రతిపక్షాలకు, ఇస్లామిక్ గ్రూపులకు తమకు విషయం తెలిసిందనే సందేశాన్ని పంపింది.

ఈ నిరసనల నేపథ్యంలో భారీ స్థాయిలో ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లింది. బంగ్లాదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని తగలబెట్టడం, జాతీయ టెలివిజన్ కేంద్ర కార్యాలయాల లూటీ, అగ్నికి ఆహుతి చేయడం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను, పోస్టు ఆఫీసులను, పాస్‌పోర్టు ఆఫీసులను అల్లరిమూకలు ధ్వంసం చేశాయి.

**ఆర్థిక సంక్షోభంలో దేశం**

ప్రస్తుతం బంగ్లాదేశ్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని మగ్గుతోంది. ద్రవ్యోల్బణం పదికి పైనే ఉండగా, వృద్ధి మందగించి, చైనాకు కట్టవలసిన అప్పులపై వడ్డీలు కుప్పలుగా పెరిగిపోతున్నాయి. ఇప్పటికే చైనా అప్పుల ఉచ్చులో చిక్కుకుని శ్రీలంక సహా పలు దేశాలు ఎలా విలవిలలాడాయో మనం చూశాం. ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఆ మార్గాన్నే ఎక్కుతున్నట్టు కనిపిస్తోంది.

ఇటీవలే ప్రధాని హసీనా ఈ సమస్యలను కొంతైనా పరిష్కరించుకునేందుకు చైనా పర్యటనకు వెళ్లడం, అర్ధంతరంగా తిరిగి రావడం మనకు తెలిసిందే. ఆమె చైనా నుంచి 5 బిలియన్ డాలర్ల రుణాన్ని, అప్పులపై వడ్డీల చెల్లింపులో కాస్త సరళీకరణలను ఆశిస్తూ వెళ్లారు. మూడు రోజుల చర్చల అనంతరం, చైనా కేవలం 137 మిలియన్లను మాత్రమే అప్పుగా ఇచ్చేందుకు అంగీకరించింది. చైనా పీనాసితనం, మరోవైపు దేశంలో పెరుగుతున్న అశాంతి కారణంగా ఆమె తన పర్యటనను రద్దు చేసుకొని బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చారు. ఇటువంటి ఆర్థిక పరిస్థితుల మధ్య ప్రభుత్వ ఉద్యోగాలకు భారీ డిమాండ్ పెరిగింది. ఇంతటి సంక్షుభిత పరిస్థితుల్లో అంతో ఇంతో స్థిరత్వానికి హామీ ఇచ్చేవి ఇవేనని





# ...రా' మంటలు

డి. అరుణ

అక్కడి యువత భావన. ఇదే సమయంలో ఈ కోటా వ్యవహారం తెరపైకి రావడంతో అక్కడి విద్యార్థులలో అసంతృప్తి తీవ్రమై వీధులు పట్టారు.

**భారత్ పట్ల వ్యతిరేకత**

ఒకవైపు పాలక అవామీ లీగ్ ప్రభుత్వం భారత్‌కు అనుకూలంగా ఉండగా, ప్రతిపక్షాలు భారత్ పట్ల వ్యతిరేకతను పెంచి పోషించే ప్రయత్నం చేస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది బంగ్లాదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కొందరు బంగ్లాదేశీ ఇన్ఫ్లుయెన్సర్లు, రాజకీయ నాయకులు మాల్దీవుల తరహాలో 'ఇండియా ఔట్' ప్రచారాన్ని ప్రారంభించాయి. తమ దేశంలో ప్రజాస్వామ్య స్థితి దిగజారిపోతున్నా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్టించుకోకపోగా, షేక్ హసీనా అధికారంలో ఉండేందుకు తోడ్పడు తున్నారంటూ ఆరోపణలు చేశారు. అంతేకాదు, ఐఎస్ఐ అనుకూల బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బిఎన్‌పి) నాయకురాలు ఖలీదా జియా గెలవవలసిన ఎన్నికలను భారతీయ 'రా' తోడ్పాటుతోనే హసీనా ఈసారి గెలిచిందని అనేకమంది బంగ్లాదేశీయులు భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ వ్యూహాత్మకంగా భారత్‌కు ఎంతో ముఖ్యమైంది, విస్మరించలేనిది. పైకి సాధారణంగా కనిపించే గ్రూపులు అంతర్గతంగా తీవ్రమైన ఇస్లామిక్ భావనలు కలిగి ఉండటం అన్నది మన దేశానికి భద్రతాపరమైన ముప్పుగా పరిణమించే అవకాశాన్ని ఇస్తుంది. ఇప్పటికే, భారత్‌లో అక్రమంగా నివసిస్తున్న దాదాపు రెండు కోట్లమంది బంగ్లాదేశీయులు చాలు ఇక్కడ అల్లర్లు ప్రారంభించి, పరిస్థితులను సంక్షుభితం చేయడానికి. నిజానికి భారత్, చైనాలు రెండూ నిశ్శబ్దంగా అంగీకరించే అరుదైన విదేశాంగ విధానం షేక్ హసీనాను అధికారంలో కొనసాగనివ్వడమని కొందరి విశ్లేషకులు భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో స్థిరత్వానికి కీలకంగానూ, తీవ్రవాద వ్యతిరేకతకు పెట్టని కోటగానూ ఆమె ఉంటుందని వారు విశ్వసిస్తారు.

**అల్లర్ల వెనుక అమెరికా హస్తం?**

అయితే, యుఎస్, ఇతర పాశ్చాత్య దేశాలు పరిస్థితిని ఆ రకంగా చూడటం లేదు. తమ కన్నా భారత్, చైనాలతో హసీనా ఎక్కువ సన్నిహితంగా ఉండటాన్ని వారు భరించలేకపోతున్నారు. ఎలా అయినా హసీనాను అధికారానికి దూరం చేయాలని ప్రయత్నించిన అమెరికా, పాశ్చాత్య దేశాలు గత రెండు దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉన్న ప్రతిపక్షాలను, అక్కడి మతోన్మాదులను రెచ్చగొడు తున్నాయనే విశ్లేకుల మాటల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే, బంగ్లాదేశ్, మయన్మార్, భారత్‌లోని మణిపూర్‌ను కలుపుకుని ఒక క్రైస్తవ దేశాన్ని సృష్టించేందుకు పాశ్చాత్య దేశాలు కుట్ర చేస్తున్నాయని సాక్షాత్తు షేక్ హసీనాయే ఆరోపించారు. అంతేనా, ఇటీవలే డోనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగి నప్పుడు అటువంటి భద్రతా వైఫల్యాన్ని అనుమతిం చిన యుఎస్‌ను ఎత్తిపొడుస్తూ హసీనా, విదేశాంగ మంత్రి ప్రకటనలు జారీ చేశారు. అవామీ లీగ్‌లో పలువురు నాయకులు, కార్యకర్తలూ కూడా ప్రస్తుతం హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన అల్లర్ల వెనుక సిఐఎ హస్తం ఉందని భావిస్తున్నారు.

భారత్ తన పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌లో పరిస్థితిని నిశితంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. రాజధాని ఢాకా వీధులు రక్తరంజితం అవుతు న్నాయి. ఇందుకు అక్కడ చక్కర్లు కొడుతున్న వదంతులే కారణం అన్నది నిర్వివాదం. దేశం నుండి పోతుంటే హసీనా స్పెయిన్ పర్యటనకు వెళ్లిందని ఆగ్రహించిన అల్లరి మూకలు ఆమె ఇంటిపై దాడి చేసే యత్నం చేశాయి.

**భారతీయ విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి**

ఇదిలా ఉండగా అక్కడ పలు యూనివర్సిటీలలో చదువుతున్న భారతీయ విద్యార్థులను వెనక్కి రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో దాదాపు వెయ్యిమందికి పైగా విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. కాగా, దాదాపు 405 మంది విద్యార్థులను జులై 19న సురక్షితంగా డాకీ ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు ద్వారా వెనక్కి తెచ్చినట్టు మేఘాలయ ముఖ్యమంత్రి కోన్‌రాడ్ సంగ్మా వెల్లడిం చారు. అదే రోజున భారత ప్రభుత్వం ఢాకాలోని భారత హైకమిషన్ కార్యాలయం ఇచ్చే సూచనలు అనుసరించవలసిందిగా అక్కడ ఉంటున్న భారతీయ విద్యార్థులకు సందేశమిచ్చింది. బంగ్లాదేశ్ రాయబారి కార్యాలయం సాయంతో విద్యార్థులను పలు ఈశాన్య రాష్ట్రాల సరిహద్దు మార్గాల ద్వారా వెనక్కి తెస్తున్నారు.

**మమత రాజకీయం**

ఇదిలా ఉండగా, సిఎఎను (పౌరసత్వ సవరణ చట్టం) వ్యతిరేకిస్తూనే, ఓట్ల కోసం రాష్ట్రాన్ని అక్రమ వలసదారులతో, ఇస్లామిస్టులతో నింపుతున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటనలను ఆసరాగా చేసుకుని రాజకీయ పేలాలు వేయించుకునే యత్నం చేస్తున్నది. బంగ్లాదేశ్‌లో పరిస్థితి మానవీయ సంక్షోభంగా పరిణమించే అవకాశముందని, తమ రాష్ట్రం ఎప్పుడూ నిస్సహాయు లకు ద్వారాలు తెరిచే ఉంచి, ఆశ్రయమిస్తుందంటూ తన ఉద్దేశ్యాన్ని ప్రకటించింది. ఒకపక్క సిఎఎను వ్యతిరేకిస్తూనే, మరోవైపు సంక్షుభిత దేశం నుంచి పొరుగుదేశానికి వచ్చిన శరణార్థులకు తోడ్పాటు, ఆశ్రయమివ్వాలనే ఐరాస తీర్మానాన్ని ఆమె ఉదహరించడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది.

దీనితో తక్షణం అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం, ఇటువంటి వ్యవహారాలు రాష్ట్ర పరిధిలో ఉండవని, కేంద్ర పరిధిలో ఉంటాయనే విషయాన్ని ఆమెకు గుర్తు చేసింది. పొరుగుదేశంలో హింసకు గురవుతున్న ఏ హిందూ, సిక్కు, పార్సీ లేదా క్రిస్టియన్ శరణార్థిని తాము తమ రాష్ట్రంలోకి అనుమతించమంటూ సిఎఎను ఆమె వ్యతిరేకించిన విషయాన్ని బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద గుర్తు చేశారు. శరణార్థులను అనుమతించే విషయంలో రాజ్యాంగం రాష్ట్రాలకు హక్కులు ఇవ్వలేదని, కేవలం భారత ప్రభుత్వానికే ఆ హక్కు ఉంటుందనే విష యాన్ని ఆమెకు జ్ఞాపకం చేయవలసి వచ్చింది. ★

"అంతా రామమయం... జగమంతా రామమయం.." అంటూ మనం నిత్యం కీర్తించే శ్రీరామచంద్రుల వారి గురించి, ఆదర్శవంతమైన ఆయన జీవిత గాథలను తెలిపే పవిత్ర గ్రంథం రామాయణానికి సంబంధించి నిజానిజాలు, ఆనవాళ్లు, ఆధారాలు, రుజువులు అంటూ ఆ దేవదేవుడు నడయాడిన పవిత్రనేలపైనే చర్చలు, వాదోపవాదాలు జరగడం సనాతన ధర్మం పుట్టినిల్లుగా పిలుచుకునే మన దేశ దౌర్భాగ్యం. ఒకవైపు విదేశీ ఆక్రమణదారుల చేతిలో బందీ అయిన మన దేశ సంస్కృతిని కాపాడుకోవడానికి పోరాడుతున్న దశలోనే, మన నాగరికతకు, చరిత్రకు సంబంధించిన కట్టడాలను లక్ష్యంగా చేసుకొని సాగుతున్న కుట్రలను ఛేదించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏ సైన్సు, చరిత్ర నేర్పని విధంగా ఆదర్శవంతమైన జీవితాన్ని చూపించిన మర్యాదా పురుషుడు రఘురాముడి గాథలపై అనవసర వివాదాలు రేపడం దారి తప్పిన స్వేచ్ఛకు పరాకాష్ట. ఏ దేశం, జాతి అయినా తమ సంస్కృతిని, వారసత్వాన్ని కాపాడుకోవడానికి, నిలుపుకోవడానికి ప్రాధాన్యమిస్తాయి. ఇందుకు భిన్నంగా మనం మన పౌరాణిక చారిత్రక గాథలను వివాదాస్పదం చేస్తూ బజారున పడేస్తున్నాం.




ఒకవైపు దివ్యమైన రామ మందిరం నిర్మించుకున్న శుభ సందర్భంలో రామాయణంలో కీలకమైన రామసేతు గురించి చర్చ జరుగుతోంది. రావణ సంహారం కోసం లంకకు చేరుకోవడానికి రాముడు నిర్మింపచేసి, నడిచిన రామసేతుపై చరిత్ర, సైన్సు మధ్య యుద్ధం నిత్యం జరుగుతూనే ఉంది. దీనిపై మన రాజకీయ పార్టీలు ఓట్ల కోసం అగ్నికి ఆజ్యం పోస్తూ, ఆ వేడితో చలి కాచుకుంటున్నాయి. ఇటీవల ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఉపగ్రహం ఐస్‌శాట్-2 డేటాను పరిశీలించి అది సహజసిద్ధంగా ఏర్పడింది కాదని మానవ నిర్మాణ మని తెలుస్తూ వంతెన మ్యాప్‌ను విడుదల చేయడంతో రామసేతు మళ్లీ చర్చల్లోకి వచ్చింది. ఈ శాస్త్రవేత్తలు 2018 అక్టోబర్ నుండి 2023 అక్టోబర్ వరకు ఆరు సంవత్సరాలు అధునాతన లేజర్ టెక్నాలజీని ఉపయోగించి సేకరించిన డేటాను పరిశీలించి ఈ మ్యాప్ విడుదల చేశారు. దీంతో ఆ కట్టడం రామసేతే అనే వాదనకు బలం చేకూరింది. భారత్ - శ్రీలంక మధ్య 29 కిమీల మేర ఈ వంతెన ఉందని, సముద్రగర్భం నుండి దీని ఎత్తు 8 మీటర్లు ఉందని ఇస్రో తెలిపింది. ప్రస్తుతం ఈ సేతు 99.98 శాతం నీటిలో మునిగిపోయి ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు.

రామసేతుకు సంబంధించి సాక్ష్యాలు వెలువడడం ఇది మొదటిసారి కాదు. భారతదేశంలో ఆగ్నేయ తీరంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామేశ్వరం ద్వీపం నుండి శ్రీలంకలోని వాయువ్య దిశలో ఉన్న మన్నార్ ద్వీపాన్ని కలుపుతూ 48 కి.మీలు విస్తరించి ఉన్న రామసేతు సహజంగా ఏర్పడింది కాదని, దీన్ని రాళ్లతో పేర్చి నిర్మించినట్టు ఉందని పలుమార్లు రుజువయింది. 10వ శతాబ్దంలో మన దేశాన్ని సందర్శించిన అరబ్ యాత్రికులు కొందరు ఇక్కడ వారధి ఉందని పేర్కొన్నారు. రామసేతు 15వ శతాబ్దం వరకు సముద్రమట్టానికి పైనే ఉండడంతో రాకపోకలు జరిగాయి. 1480లో సంభవించిన పెను తుపానుకు ఇది కొట్టుకుపోయింది. ఈ వంతెన లక్షా 25 వేల ఏళ్ల క్రితానిదని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అభిప్రాయపడింది. ఇక్కడ రామసేతు ఉన్నట్టు నాసా వారు 2002లో తీసిన చిత్రంలో స్పష్టంగా కనిపించింది. రామేశ్వరం, తలైమన్నల్ మధ్య ఉన్న బండరాళ్లను రేడియో డేటింగ్ ద్వారా పరీక్షిస్తే ఇవి 7 నుండి 18 వేల ఏళ్ల క్రితంవని తేలింది. సముద్రపు నీటిపై రాళ్లు తెలుతూ ఇప్పటికీ రామేశ్వరంలో కనిపిస్తుంటాయి. రాళ్లను ఎవరో పేర్చినట్టుగా వారధి నిర్మాణముందని అమెరికాకు చెందిన సైన్స్ ఛానల్ పేర్కొంది. సాంకేతికంగా, శాస్త్రీయంగా ఇన్ని ఆధారాలున్నా కొట్టిపడేసే శక్తులు మన చుట్టూ ఉండడం, వారి మాటలకు ప్రాధాన్యమివ్వడం మన దేశానికే చెల్లింది.

సనాతన ధర్మం పుట్టిన మన గడ్డపై వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు, గ్రంథాలు వంటి రచనలు చారిత్రాత్మక ఆధారాలుగా ప్రపంచానికే మార్గదర్శకంగా ఉంటే, మనం మాత్రం సైన్స్, ఆధారాలు అంటూ మన సంస్కృతి ప్రాధాన్యాన్ని మనమే తక్కువ చేసుకుంటున్నాం. రామాయణంలో రామసేతు గురించి స్పష్టంగా వివరించారు. ఈ వారధి నిర్మాణం చేపట్టిన విధానాన్ని కూలంకషంగా తెలిపిన మన ఇతిహాసాలను మనం చిన్నచూపు చూస్తున్నాం. సీతాన్వేషణలో భాగంగా లంకా నగరానికి వెళ్తున్న శ్రీరామచంద్రుడికి సముద్రుడు దారిచూపుతూ కింది విధంగా చెప్పినట్టు యుద్ధకాండ 22వ సర్గలో ఉంది.

***అయం సౌమ్య! నలో నామ తనుజో విశ్వకర్మణః***
***పిత్రా దత్తవరః శ్రీమాన్ ప్రతిమో విశ్వకర్మణా***
***ఏషం సేతుం మహోత్సహః కరోతు మయి వానరః***
***తమహం ధారయిష్యామి తథా హ్యేష యథా పితా***



డా.ఐ.వి.మురళీ కృష్ణ శర్మ
9949372280

(సౌమ్యుడైన రామా ! వానరయోధులలో ప్రముఖుడైన నలుడు విశ్వకర్మ కుమారుడు, శుభలక్షణములు కలవాడు. నీవు నాయంతటి శిల్పకళానిపుణుడువు కాగలవు అని నలుడుకి ఆయన తండ్రి వరాలిచ్చారు. తండ్రివలె ఉత్సాహవంతుడైన ఈ నలుడు కార్యదక్షుడు. ఇతను నాపై (సముద్రము) సేతువును నిర్మించగలడు. నేను దానిని భరించగలను)

సముద్రుడి సూచనల మేరకు శ్రీరామచంద్రుడు నలుడు అనే వానరుడికి వారధి బాధ్యతలు అప్పగించినట్టు పై శ్లోకాల ద్వారా తెలుస్తుంది. అంతేకాక వారధి నిర్మాణంలో




సాంకేతిక నిపుణుడైన నలుడి నేతృత్వంలో వానరులు ఎంతో ఉత్సాహంగా సేతు నిర్మాణ పనుల్లో పాల్గొన్నట్టు కూడా యుద్ధకాండ 22వ సర్గలో ఉంది.

***తతో నిసృష్టా రామేణ సర్వతో హరియూథపాః***
***అభిపేతుర్మహారణ్యం హృష్టాః శతసహస్రశః***
***తే నగాన్న సంకాశాః శాఖామృగగణర్షభాః***
***బభంజుర్వానరా స్తత్ర ప్రచకర్షుశ్చ సాగరమ్***

(వంతెన నిర్మాణమునకు వానర నాయకులు రాముడు ఆజ్ఞను అనుసరించి లక్షలాది వానరులు సంతోషముతో మహారణ్యమున ప్రవేశించి పెద్దపెద్ద వృక్షాలు, కొండ శిలలను ముక్కలుముక్కలుగా చేసి ఆ బండరాళ్లను వారధి నిర్మాణం కోసం సముద్రంలో వేయడానికి తీసుకొచ్చారు) అంటూ రామసేతు నిర్మాణంలో వానర సేనలు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నాయో రామాయణంలో చెప్పారు.

***విశాలః సుకృతః శ్రీమాన్ సుభూమిః సుసమాహితః***
***అశోభత మహాసేతుః సీమంత ఇవ సాగరే***

(సేతువు విశాలంగా, ధృడంగా నిర్మితమైంది. ఎత్తుపల్లాలు లేకుండా సమతలంగా ఉన్న ఆ వంతెన శోభయమానంగా ఉంది) రామసేన సేతు నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసిన విధానం యుద్ధకాండలో వర్ణించారు. రామచంద్రుడి నేతృత్వంలో నిర్మించిన రామసేతు ప్రస్తావన రామాయణంలోనే కాక మహాభారతంలోని అరణ్యపర్వం రామోపాఖ్యానంలో కూడా ఉంది.

***ఇత్యుక్త్వాంతర్హితే తస్మిన్ రామో నలమువాచ హ***
***కురు సేతుం సముద్రే త్వం శక్తో హ్యసి మతో మమ***

(సముద్రుడు అంతర్ధానం కాగానే రాముడు నలునితో నీవు సముద్రంలో సేతువుని సమర్థంగా నిర్మించగలవు అని చెప్పారు) అంతేకాక శ్రీ రామచంద్రుడు సేతు నిర్మాణానికి వానర సేనకు దశ దిశను నిర్దేశించారు.

***తేనోపాయేన కాకుత్స్థః సేతుబంధమకారయత్***
***దశయోజనవిస్తారమ్ ఆయతం శతయోజనమ్***

(రామచంద్రుడు పది యోజనాల వెడల్పు, వంద యోజనాల పొడవు గల సేతు నిర్మాణాన్ని పూర్తి చేయించాడు) అని మహాభారతంలో కూడా రామసేతు గురించి వివరంగా వర్ణించారు. రామాయణం కాలం అయిన త్రేతాయుగంలో నిర్మించిన రామసేతు మహాభారతం కాలం నాటి ద్వాపరయుగంలో కూడా ప్రస్తావించారంటే అది ఎంత కాలం చెక్కు చెదరకుండా ఉన్నదో తెలుస్తోంది.

ఇన్ని ఆధారాలున్నా ఇది మానవ నిర్మితం కాదని సహజసిద్ధంగా ఏర్పడిన కట్టడమని, కాల్పనికం అని వితండ వాదనలకు, ఇంతకుముందు అమెరికా సైన్స్ ఆధారాలు, ప్రస్తుతం ఇస్రో శాస్త్రవేత్తలు అందించిన డేటా అది రామసేతే అని తగిన రుజువులతో సహా నిరూపించాయి. గతంలో అమెరికా సైన్స్ వారిచ్చిన ఆధారాల్లో అక్కడ పెద్దపెద్ద బండరాళ్లు పేర్చిన కట్టడం ఉందని కూడా తేలింది. ఆ రాళ్లు 7 వేల ఏళ్ల క్రితంవని, ఇసుక 4 వేల ఏళ్ల క్రితందని వీరి పరిశోధనలో తేలింది. ఇసుక కంటే ఆ బండరాళ్లు ఇంకా పురాతనమైనవని ఆ పరిశోధనలో తేలింది. పలు చోట్ల ఇసుక గుట్టగుట్టలుగా ఏర్పడి వంతెనలా కనిపిస్తుందని కొందరు వాదిస్తుంటారు. అయితే వంతెనలో ఉన్న రాళ్లు ఎక్కడినుండి వచ్చాయనే ప్రశ్నకు సమాధానం ఉండదు. రామాయణంలో చెప్పినట్టు రాళ్లు నీళ్లలో తేలుతాయా? అని మరో వాదన కూడా ఉంది. అయితే ఇవి అగ్నిశిలకు చెందిన రాళ్లుగా పలు పరిశోధనలో తేలాయి. వీటికి నీటిలో తేలే స్వభావం ఉంటుందని కూడా శాస్త్రీయంగా నిరూపితమైంది. వారధి నిర్మాణ సమయంలో రాముడు ఆదేశానుసారం వానరులు పలు పర్వతాలను, కొండలను బండరాళ్లుగా ముక్క ముక్కలు చేసి సముద్రంలో వేశారని యుద్ధకాండలో స్పష్టంగా పేర్కొన్నారనే విషయం గమనార్హం.

రామసేతు అంశంపై ఇంతలా చర్చ జరగడానికి ప్రధాన కారణం వానరుల సాయంతో రాముడు నిర్మించిన ఈ వారధిని హిందువులు తమ ఆత్మగౌరవంగా, సెంటిమెంట్‌గా భావిస్తుంటే చరిత్ర, దేశ ప్రజల మనోభావాల కంటే ఆర్థిక, వ్యాపారాలకే ప్రాముఖ్యత ఇచ్చి దీన్ని తొలగించాలని చూడడంతో బ్రిటిష్ కాలం నుండే రామసేతు వివాదం ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులు ఆడమ్ బ్రిడ్జిగా పిలిచే ఈ రామసేతు వారధిని తొలగించడానికి ప్రయత్నించారు. సముద్ర ప్రయాణానికి ఇది అడ్డుగా ఉందని, దీంతో శ్రీలంక చుట్టూ తిరిగి ప్రయాణం చేయాల్సి రావడంతో అధికంగా ఖర్చే కాకుండా, సమయం వృథా అవుతుందని భావించిన నాటి బ్రిటిష్ సర్కార్ రామసేతును తవ్వి ప్రాజెక్టు నిర్మించాలని 1860లో భావించింది. అయితే అది త్రేతాయుగంలో రాముడు నిర్మించిన వారధి కావడంతో అన్నివైపుల నుండి వ్యతిరేకత రావడంతో బ్రిటిషర్లు వెనకడుగు వేశారు. బ్రిటిష్ పాలకులు నయానో భయానో మన సంస్కృతికి గౌరవమిస్తూ రామసేతు తొలగింపును పక్కన పెట్టినా స్వతంత్ర భారత్‌లో మాత్రం వారధి తొలగింపునకు తీవ్రస్థాయిలో కుట్రలు జరుగుతుండడం సనాతన ధర్మంపై దాడిగానే భావించవచ్చు.

దేశ ప్రజలు విశ్వసించే ఇతిహాసాలను, చరిత్రను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా గత ప్రభుత్వాలు హేతుబద్ధం లేకుండా మెజార్టీ ప్రజలు విశ్వసించే ధర్మంపై దాడి చేసే వాదనలకే ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. 2005లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రామసేతు కట్టడాన్ని తవ్వుతూ సముద్రమార్గం నిర్మించాలని పూనుకుంది. ఆర్థిక ప్రయోజనాలతోపాటు సముద్ర ప్రయాణంలో సమయం కూడా కలిసి వస్తుందని ఇది దేశా పురోగతికి ఎంతో తోడ్పడుతుందని ఆ ప్రభుత్వం చెప్పుకుంది. ఈ ప్రాజెక్టుపై ప్రధానంగా హిందూ సమాజం నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీనికి తోడు పర్యావరణానికి కూడా ఈ ప్రాజెక్టు హానికరమనే వాదనలు వచ్చాయి. ప్రభుత్వ చర్యలపై హిందూ సంఘాలు, పర్యావరణవేత్తలు నిరసనలు తెలియజేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించాయి.

ఈ సందర్భంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేసింది. "సముద్రంలో వివాదాస్పదంగా ఉన్న ప్రాంతంలో వంతెనే లేదు. ఒకవేళ దానిని ఎవరైనా నిర్మించి ఉంటే అప్పుడే నాశనం చేసి కూడా ఉండచ్చు. ఈ మధ్య రామసేతు పూజనీయ ప్రాంతంగా మారింది" అని కోర్టుకు తెలిపిందంటే వారికి హిందువుల విశ్వాసాలపై ఎంత గౌరవ మర్యాదలు ఉన్నాయో తెలుస్తుంది. సంపూర్ణ మెజార్టీ లేని తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సనాతన ధర్మం వ్యతిరేకి అయిన డీఎంకే

ఒత్తిడికి లొంగి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంది. హిందూధర్మం అన్నా, రాముడన్నా విరుచుకుపడే డీఎంకే అవకాశం వచ్చినప్పుడల్లా ఈ అంశాన్ని రాజకీయం చేస్తూనే ఉంది. బలహీన మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో తమ పార్టీకి చెందిన టి.ఆర్. బాలుకు కేంద్రంలో రోడ్డు, రవాణా, షిప్పింగ్ మంత్రి బాధ్యతలు అప్పగించి డీఎంకే రామసేతుపై కుట్రలు చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రముఖ హిందూ సాధు సంతువులు ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కలిస్తే ఆయన మంత్రి టి.ఆర్.బాలును సంప్రదించమని చెప్పారు. అత్యున్నత స్థానంలో ఉన్న ప్రధాని జూనియర్ అయిన మంత్రిని కలవమని చెప్పడం ఆ ప్రభుత్వ కుట్రను తేటతెల్లం చేస్తుంది. రామసేతుపై ఎవరినీ లెక్క చేయకుండా ముందుకు సాగాలని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించినా 2007లో పనులను ఆపివేయాలని సుప్రీం కోర్టు ఆదేశించడంతో ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. అంతేకాక దీన్ని జాతీయ వారసత్వ చిహ్నంగా ప్రకటించాలని సీనియర్ న్యాయవాది సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ కూడా కోర్టు విచారణలో ఉంది.

రామసేతుపై ప్రాజెక్టు నిర్మాణంపై వాజ్‌పేయి ప్రభుత్వంలోనే నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ ఈ నెపాన్ని బీజేపీపై నెట్టడానికి నిత్యం ప్రయత్నిస్తోంది. అంతేకాక మోదీ-2 ప్రభుత్వంలో కేంద్ర మంత్రి జితేంద్ర ప్రసాద్ పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు జవాబిస్తూ రామసేతు ఉందని బలంగా చెప్పడం కష్టమని, పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమాధానాన్ని కాంగ్రెస్ తమకు అనుకూలంగా మల్చుకుంటూ అక్కడ రామసేతు లేదనే తమ వాదన నిజమని బీజేపీ ఒప్పుకుందని ప్రచారం చేసింది. కేంద్ర మంత్రి మాటలను అదునుగా తీసుకొని స్టాలిన్ ప్రభుత్వం ఇక్కడ 'సేతు నిర్మాణం ప్రాజెక్టు' చేపట్టాలని ఇటీవల రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించింది. తమిళనాడుతో పాటు దేశ ఆర్థిక పురోగతికి కూడా సేతు ప్రాజెక్టు ఎంతో తోడ్పడుతుందని తీర్మానం సందర్భంగా డీఎంకే వ్యాఖ్యానించింది. మనో భావాలను ఆర్థిక లావాదేవీలతో ముడిపెట్టడం మన దేశంలోని రాజకీయ పార్టీలకే చెల్లింది. ప్రాజెక్టును చాలా కాలంగా వ్యతిరేకిస్తున్న బీజేపీ కూడా కొన్ని షరతులతో తీర్మానానికి మద్దతిచ్చింది. వాజ్‌పేయి, మోదీ హయాంలో బీజేపీ రామసేతు కట్టడానికి ఎలాంటి నష్టం జరగకుండా చేపట్టే ప్రాజెక్టుకు మాత్రమే మద్దతిచ్చింది. ఈ షరతును బహిరంగ పర్చకుండా ప్రత్యర్థులు బీజేపీకి కూడా ఇందులో భాగస్వామ్యం ఉందని ప్రచారం చేస్తున్నారు. ఈ అంశాన్ని బీజేపీ కూడా సమర్థవంతంగా తిప్పి కొట్టలేకపోవడంతో వారి వైఖరిపై కూడా సహజంగానే అనుమానాలొస్తున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ప్రధాని నరేంద్ర మోదీ రామసేతు ప్రారంభ ప్రదేశమైన అరిచల్ మునైని సందర్శించడం ఇక్కడ గమనార్హం.

మన దేశంలో ఇతర మతాలకు చెందిన ఏ చిన్న కట్టడాలను ముట్టుకోవాలన్నా ఒకటికి వంద సార్లు తర్జనభర్జన పడే మన సెక్యులర్ ప్రభుత్వాలు బుజ్జగింపుల రాజకీయాలతో ఓట్లు రాబట్టడమే లక్ష్యంగా వంద కోట్ల మంది జీవితాలతో పెనువేసుకున్న ఆదర్శపురుషుడు రాముడన్నా, రామాయణం అన్నా వివక్ష చూపుతూ నిర్ణయాలు తీసుకుంటాయి. దీనికి ప్రధాన కారణం మన దేశంలో మెజార్టీలైన హిందువులు రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపరనే నిర్లక్ష్య ధోరణే. ప్రతి అంశాన్ని సైన్స్‌తో, ఆధారాలతో సరిపోల్చుకునే మన కుహనా మేధావులు, సెక్యులర్లకు రామసేతుకు సంబంధించి ఇతిహాసాలైన రామాయణ, మహాభారతంలో ఉన్న ప్రామాణికాలు అంటే ఎలాగు గిట్టదు. పోనీ వీరికి అమెరికా సైన్స్ సంస్థ ఆధారాలు, ఇస్రో శాస్త్రవేత్తల డేటాపై అయినా విశ్వాసం ఉంటుందా అంటే ఆ నమ్మకం కూడా లేదు. సనాతన ధర్మానికి కేంద్రమైన భారతావనిపై రామసేతును కాపాడుకోవడానికి మన సంస్కృతి, చరిత్ర అంటే విశ్వాసం లేనివారి దౌర్భాగ్యానికి 'ఏమి సేతుర రామా..!' అంటూ వేడుకుంటూ రామసేతును కాపాడుకోవడానికి మాలో ఐక్యత కలిగించే శక్తినివ్వాలని ప్రార్థిస్తూ మీ కృపా కటాక్షాలు కోరుకుంటున్నాము. ★



**మరో ఏడేళ్లు జీవించి ఉంటే...శత వసంతాల జీవితం ఆమెది.అలుపూ సొలుపూ తెలియని జీవితానికి ప్రత్యక్ష నిదర్శనం తన జీవనసరళి.చరమదశలో అనారోగ్యం వెంటాడినా ఆర్థిక సమస్యలు ఉమ్మడిగా చుట్టుముట్టినా చెదరని చిరునవ్వునే సహజ ఆభరణంగా మలచుకున్న ఆ రంగస్థల నటీమణి పువ్వుల లక్ష్మీకాంతమ్మ! కేవలం నాటక ప్రదర్శనల కోసమే కళాసమితిని స్థాపించి, అందులోనే మమేకమైన తాను వెండితెర మీదా నాలుగు పాత్రల్ని పరిపోషించారు. ఒకే ప్రదర్శనంలో, అవన్నీ విభిన్నాలే!!! కైకేయి, గోపిక; భూమాత, రేణుకాదేవి. అవునవును. ఆమె లక్ష్మీకాంతమ్మ కదా మరి!!!**

పదహారేళ్ల కిందట ఆగష్టు మూడున ఒక దుర్వార్త తెలుగునాట కళాభిమానుల హృదయాలన్నింటినీ కలచివేసింది... కదిపి కుదిపేసింది.

సాటిలేని మేటి నటీ లలామ శాశ్వతంగా కనుమరుగయ్యారని! ఎటువంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగలిగిన నట శిరోమణి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లిపోయారని, దుఃఖించని అభిమాని లేరు. మనసు కకావికలం కాని రంగస్థల నటి, నటుడు అంటూ లేరెవ్వరూ. అంతమంది ఆదరాభిమానాలను, గౌరవ ప్రపత్తులనూ సొంతం చేసుకున్న ఆమెకి అప్పుడు 93 సంవత్సరాల వయసు!

ఇప్పుడు మనం గుర్తు చేసుకునేది 1938 సంగతి. అంటే మన దేశం స్వాతంత్ర్యం పొందడానికి తొమ్మిదేళ్ల ముందు. 'మాలపిల్ల' నవల గురించి తెలుసు కదూ మనందరికీ. ఉన్నవ లక్ష్మీనారాయణ చేసిన రచన. నవలా సాహితికి వైతాళికుడు ఆయన. సమాజ సంస్కరణకు ఉద్యమించిన యోధుడు.

మొత్తం సాంఘిక దృక్పథాన్నే మలుపు తిప్పేలా రాశారు. జాతీయోద్యమ వేళ కారాగారంలో ఉంటూనే దేశభక్తి భావంతో రూపుదిద్దారు.

అభ్యుదయం, ఆదర్శం, ఆచరణాత్మకత అన్నీ ఉన్నాయి ఆ నవలలో. స్త్రీ పాత్రలు – మహాలక్ష్మి, జ్యోతి, మరికొన్ని. కమల కూడా.

కష్టజీవుల సమస్యలు లెక్కలేనన్ని, ఉండటానికి ఇల్లు, నిద్రించడానికి నేల, వండటానికి పొయ్యి లేవు, అండదండలు బొత్తిగా కనిపించవు. తినబోతే మెతుకు, కట్టబోతే వస్త్రం, తాగబోతే నీళ్లు, పీల్చబోతే గాలి ఉండనే ఉండని రోజులు. ఆందోళన మార్గమే కర్తవ్యమని కవి కలం గుర్తించింది. 'పనివారందరూ ఏకమైతే ప్రపంచమే మీది. ఐకమత్యమే అన్ని పనులకూ ఆధారం, తరుణం చూసి అవలంబించండి' అన్నదే ఉపదేశం.

సమాజ జీవనంలో కలిసేందుకు బాధిత కుటుంబం సాగించిన ప్రయత్నాలు అనేకం. ఎదురైనవి మటుకు చేదు అనుభవాలు. అవే వారిని రాటుదేలేలా చేశాయన్నది, ముక్తాయింపు. పురుషపాత్ర సంగదాసుకు ప్రతీకగా 'సంగ విజయం' అనేదీ మాలపిల్లి నవలకు రూపాంతరం.

అలనాటి స్థితిగతులన్నింటినీ గ్రామీణ నేపథ్యంలో వెలువరించారు. ఈ ప్రదర్శనలో ఓ కీలకపాత్ర ధారిణి లక్ష్మీకాంతం. అదీ వెండితెరమీద. కథానాయికగా సుప్రసిద్ధత అందుకున్నారు. నటిగా మాత్రమే కాకుండా; నర్తకి, గాయకురాలుగా వందల ప్రదర్శనల్లో పటిమ కనబరచారు.

తెలుగునాట గోదావరి ప్రాంతంలోని చిన్న పల్లెటూరులో పుట్టారు. అక్కడే కాక, పరిసర ప్రాంతాల ఆలయ ఉత్సవాల్లో నృత్య ప్రదర్శనలిచ్చేవారు. తన కళాభిరుచికి కుటుంబ పెద్దలు ఉత్సాహ ప్రోత్సాహాలు అన్ని విధాలా లభించాయి. సంప్రదాయ కళలను అభ్యసించారు. వాటిలో ప్రధానం ఆధ్యాత్మిక రామాయణ కీర్తనలకు అభినయం. సంస్కృత వచనం. అనేక శ్లోకాలు, సంభాషణలు సైతం.

ప్రతీకాత్మక దృష్టి ప్రతిఫలిస్తుంది అందులో. బాల, అయోధ్య, అరణ్య,

# రంగస్థల లక్ష్మీకళ




కిష్కింధ, లంక, ఉత్తరకాండలన్నీ అందులోనే.

అభినయ ప్రజ్ఞ అంటే ఆమెదే!

ఏ వేదికమీదనైనా తన పాత్రకు అనువుగా తనదే గానం. నృత్యం కూడా.

'సతీసక్కుబాయి' కథనమూ ప్రసిద్ధమే. ప్రధాన పాత్రతోపాటు అత్త, రాధామాయి, రుకుమాదేవి ఉంటాయి. చివరి ఇద్దరూ కృష్ణదేవతలు.

**'ఆత్మవత్ సర్వభూతాని యనెడు సూక్తి**
**దెలిసిన విజ్ఞాన తిలకులుండ**
**అస్పృశ్యతా దోష హరణార్థమై జన్మ**
**గాంచిన ఘన దయాగంధులుండ**
**ప్రకృతి సర్వము నీశ్వరాయత్తమను వివే**
**కానందులెందరో యవని నుండ**
**మాతృదేశ దరిద్ర మారణ వ్రతులైన**
**గోకుల సద్భకు కోటులుండ**
**నిమ్నజాతుల రక్షింప నియతిగొన్న**
**రామమోహన పావన నాములుండ**
**భరత ఖండాన, నికముందు పంచములకు**
**పతన దుర్గతి గల్గునే, ప్రభుడు లేడే?'**

ఇదీ జ్ఞానయోగి ఆలాపన.

'ఇలలోన జీవుల కెల్లవారికి వాయుసేవనంబున కెట్టు స్వేచ్ఛ గలదో / పానీయములు సర్వమానవ కోటికి త్రావనెట్టుల స్వతంత్రంబు గలదో

సకల మానవులకు జ్ఞానామృతము గ్రోలు నదనున నేరీతి హక్కు గలదో / ప్రజలకందరకు, స్వరాజ్య సౌఖ్యంబుల కిమ్మహి నెట్టు స్వామ్యము గలదో

యట్టులే లోకనాథుడౌ నాది దేవు భవ్య సందర్శన ధ్యాన భజనములకు / గలగగలదట్టి దే యధికారబలము'

ఈ వర్ణతోనూ సక్కుబాయి ప్రదర్శనతత్వం, ఆమె రీతిని గ్రహించిన యోగి గ్రహణ పాటవం ప్రస్ఫుట మవుతుంది. ఇటువంటి రూపక నటవేదికపైన లక్ష్మీకాంతం పాత్ర పోషణం ఆనాడు ఎందరెందరినో ముగ్ధుల్ని చేసింది.

తెలుగులో రామాయణ కృతికర్త కుమ్మరి మొల్ల. దయాశీల దానగుణ స్వభావి. 'కవిరత్న' బిరుదాంకిత. 'కందువ' మాటలు సామెతలందముగా గూర్చి చెప్పినది. తెలుగునకుం బొందై రుచియై వీనుల విందై మరి కానుపించు నిబుధుల మదికిన్' అని పలికిన రచన గుణసంపన్న. మొల్ల నామధేయ ప్రదర్శనలోని వనితల పాత్రలు. ఆమెతోపాటు సీతమ్మ, రంగ నాయకి, నర్తకీమణి, మాణిక్యం, మీనాక్షి మొదలైనవి. ఈ సందర్భంలోనూ లక్ష్మీకాంతం నట ప్రతిభ అసామాన్యం.

'శ్రీకృష్ణ తులాభారం'లో సత్యభామ, రుక్మిణి, ఇతర అతివ పాత్రలు పౌరాణిక ప్రదర్శనం 'సతీసావిత్రి'లో మాళవి, తదితరాలు ఇవే కాకుండా విప్రనారాయణ, సత్యహరిశ్చంద్ర, చంద్రగుప్త నాటకాల్లోని స్త్రీ పాత్ర పోషణలతో ఆబాలగోపాలాన్నీ మురిపించారామె.

సహ నటీమణులతో (రాజేశ్వరి, కన్నాంబ) రంగస్థలాన్ని ప్రదీప్తం చేశారు. మల్లమ్మ, తెలుగుతల్లి నాటకాలతోనూ కళకు వన్నెలద్దారు.

'దశావతారం'లో అభినయ చాతురి ఎంతగానో ఖ్యాతి తెచ్చింది. రామ,కృష్ణ వామన, నారసింహ, వేంకటేశ్వర, పరశురామ, హయగ్రీవ, మరికొన్నింటి నని ఏకవింశతి అవతారాలుగా విశ్వసిస్తుంది లోకం. లోకపాలకుడి అవతరణ విశేషాలుగా భావించి భక్తి ప్రపత్తి సమర్పిస్తుంది.

వీటిల్లో అంతర్భాగాలు అంశ, పూర్ణ, అర్చావతారాలు. ఇందుకు సంబంధించిన పలు పాత్రల్లో నటించడం కాదు, జీవించారీమె. మరొకటి 'హరవిలాసం'. శివభక్తుల జీవితాలు, స్వామి లీలావిశేషాల సమ్మిళితం. మొత్తంమీద శివరాత్రి మహాత్మ్యం. ఎప్పుడో 1941లో ఇది చిత్రరూపం సంతరించు కుంది. వేమూరి గగ్గయ్య, పారుపల్లి వంటి హేమాహేమీలతో నటించారు లక్ష్మీకాంతం.

**వాణిజ్య చణునకంతర్వాణీ సంస్తూయమాన భాసుర మతికిన్ / వాణీ నఖముఖ ముఖరిత వీణా నిక్వాణనిభ కవిత్వ ఫణితికిన్**

అంటూ విశిష్ట విశేష పదప్రయోగాలతో కొనసాగుతుంది అంతా.

**పాత్రల మధ్య ఎంతెంతో విభిన్నత్వం**

కుటుంబ కథాంశమున్న 'అత్తా ఒకింటి కోడలే'లో ఈమెదే ప్రముఖ పాత్ర. ముదితల పాత్రలు; తాయారమ్మ, పార్వతమ్మ, శోభ సుందరమ్మ, లక్ష్మి, మరికొందరు. లక్ష్మి కోరిన కోరిక అనే పద్యమూ ఇందులోనిదే. ఈ వెండితెర విలక్షణంలో అత్తపాత్రను పోషించిన నటభూషణి లక్ష్మీకాంతం. అందరి అంచనాలనూ మించి, ఊహలకు అతీతంగా దీటుగా నర్తించి ఎంతగానో పేరు ప్రఖ్యాతులు సంపాదించు కున్నారు. ఎటువంటి పాత్రనైనా, వయసు మళ్లిన వ్యక్తి అభినయమైనా తనకు సులభసాధ్యమని నిరూపించుకున్నారు.

ఆమె ఇంటి పేరులో పువ్వులున్నాయి. పాత్రల పరంగా నవ్వులున్నాయి. కానీ, వాస్తవిక జీవితంలో చరమాంకంలో కలతలూ కన్నీళ్లూ అనేకం. ఆ సహజ నటి చుట్టూ చేరాయి.వయోభారం కుంగదీసింది. అనారోగ్యం వెంటాడింది. పేదరికం అటు తర్వాత ఎక్కువైంది. పరిస్థితి పూర్తిగా మారింది.అయినా ఆత్మాభిమానం వీడలేదు ఆమెను.

ఎవరినీ ఏమీ అడగలేదు. ఎటువంటి సాయాన్నీ అర్థించలేదు. తన స్థితిగతులు ఇవీ అని కూడా వెల్లడి చేయలేదు.

వదాన్యులు గమనించారు. నాటకరంగ పెద్దలు ముందుకొచ్చారు. ఎంతైనా తరగని చెదరని ఆత్మగౌరవం. తను ఎన్ని బాధలు పడినా.. ఆ ఛాయలను ఎక్కడా కనిపించనివ్వని స్వాభిమానం ఆమెది. కాలం ఆగదు, తనతోపాటు తీసుకు వెళ్తుంది. అలా తరలి వెళ్లినవారిలో లక్ష్మీకాంతం ఉన్నారు. ఆమె పేరు వినీవినగానే రంగస్థల ప్రాభవం గుర్తుకొస్తుంది. వేదికపైన సునిశిత, సుస్నిత, వేగభరిత నటనా కౌశలాన్ని ప్రదర్శించిన అద్భుత ప్రతిభగా గోచరిస్తుంది. ★



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

# నగర్వాలా ఎవరో ఇంది

**జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యా దివస్‌గా బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఒక పుస్తకం వెలువడడం యాదృచ్ఛికమే అయినా, లోతైన చర్చకు అవకాశం కల్పించింది. 1970 దశకం నాటి రాజకీయ పరిణామాల వెల్లువను జాతిజనులకు గుర్తు చేసింది. అదే నగర్వాలా కేసు. ఇందిరాగాంధీ జీవితం, అత్యవసర పరిస్థితి పరిణామాల మీద వచ్చిన వందలాది పుస్తకాలు ఈ కేసును ప్రస్తావించాయి. కానీ ఈ విషయమే ప్రధానంగా బహుశా మొదటిగా వచ్చిన పుస్తకం ఇదే కావచ్చు. ఆ దశకంలోనే అత్యంత వివాదాస్పదమైన అత్యవసర పరిస్థితి ప్రకటనకి దారి తీయించిన పరిణామాలలో నగర్వాలా కేసూ ఉంటుంది. ఈ ఉదంతం ఇందిరాగాంధీ రాజకీయ జీవితం బీటలు వారడానికి దోహదం చేసిందంటే అతిశయోక్తి కాదు. ప్రకాశ్ పాత్రా, రషీద్ కిద్వాయ్ రాసిన 'ది స్కామ్ దట్ షుక్ ఏ నేషన్' (దేశాన్ని కదిపిన ఓ స్కామ్). దేశంలో చాలా ఆర్థిక అవకతవకలు బయటపడినా నగర్వాలా ఆర్థిక స్కామ్ మాత్రం చాలా లోతైనది. పెను సంచలనం. చరిత్ర, నేరకోణం, దాని చుట్టూ అల్లుకున్న నాటకీయతతో కూడిన రాజకీయం పాఠకుడిని 1970 నాటి ఇందిర కాలపు సామాజిక రాజకీయ దృశ్యంలో భాగస్వామిని చేస్తాయి. పాకిస్తాన్ మీద యుద్ధం నేపథ్యంలో బంగ్లాదేశ్ ఆవిర్భావానికి కారణమైన రాజకీయవేత్తగా ఆమె జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిన తరుణంలో ఈ అవినీతి వ్యవహారం ఒక పిడుగులా పడింది.**

ఈ ఉదంతాన్ని రుస్తుమ్ సొహెరాబ్ నగర్వాలా చుట్టూ పరిభ్రమించే పరిణామంగా గ్రంథకర్తలు చిత్రించారు. భారత సైన్యం నుంచి కెప్టెన్ హోదాలో పదవీ విరమణ చేసిన ఇతడు 1971లో ఊహకు అందనంత ఒక పెద్ద అబద్ధం ద్వారా కలకలం సృష్టించాడు. మే 24, 1971న పార్లమెంట్ స్ట్రీట్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో క్యాషియర్‌గా పనిచేస్తున్న వేద్‌ప్రకాశ్ మల్హోత్రాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వారు ప్రధాని కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్టు చెప్పారు. ఆ గొంతు ఇలా చెప్పింది. 'తూర్పు పాకిస్తాన్ (ఇవాల్టి బంగ్లాదేశ్)కు సంబంధించి ఒక రహస్య కార్యక్రమం కోసం రూ 60 లక్షలు ఒక కొరియర్ ద్వారా పంపండి'. దీని క్రమం ఆసక్తికరంగా ఉంటుంది. పీఎన్ హక్సర్ (అప్పటి ప్రధాని కార్యాలయం ప్రిన్సిపల్ కార్యదర్శి) మాట్లాడుతున్నట్టు చెప్పి, ఫోన్ ప్రధానికి ఇస్తున్నట్టు ఆ గొంతు చెప్పింది. ఒక వ్యక్తి 'బంగాదేశ్ కి బాబు' అనే సంకేతనామం చెబుతాడని,




అతడికి డబ్బు ఇచ్చి పంపమని 'ఇందిర చెప్పారు'.అతడికి బార్‌ఎట్‌లా అని సమాధానం ఇవ్వాలి. తరువాత డబ్బు ఇవ్వాలి. మీరు ఎలా చెబితే అలాగే అమ్మా అన్నాడు వేద్‌ప్రకాశ్ మల్హోత్రా. తరువాత వేద్‌ప్రకాశ్ అరవై లక్షలు ఒక పెట్టెలో పెట్టమని డిప్యూటీ చీఫ్ క్యాషియర్ రామ్‌ప్రకాశ్ భాత్రాకు చెప్పాడు.ఆ పెట్టెను ఇద్దరు కూలీలతో టాక్సీలో పెట్టించి తానే స్వయంగా తీసుకువెళ్లాడు మల్హోత్రా. డబ్బు బయటకు తీసుకుపోతున్నట్టు ఓచర్ మీద సంతకం కూడా అతడే చేశాడు. అయితే టాక్సీ కొంతదూరం వెళ్లగానే ఒక పొడుగు మనిషి కారు ఆపాడు. కోడ్ చెప్పాడు. పంచశీల్ మార్గ్‌లో నగర్వాలా డబ్బు తీసుకున్నాడు. పైగా ప్రధాని కార్యాలయానికి వెళ్లి ఓచర్ తీసుకోమని సూచించాడు. వేద్‌ప్రకాశ్ మల్హోత్రా ప్రధాని కార్యాలయానికి వెళ్లి పీఎన్ హక్సర్‌ను సంప్రదించాడు. అలాంటి ఆదేశాలు ఏపీ ప్రధాని కార్యాలయం నుంచి వెళ్లలేదని బాంబు పేల్చాడు హక్సర్.

రచయితలు చెప్పినట్టు 1971లో రూ. 60 లక్షలంటే సాధారణ విషయం కాదు. 2024 నాటి విలువతో పోలిస్తే రూ. 170.62 కోట్లు. అయితే తాను ప్రధాని ఆదేశాలను అమలు చేస్తున్నానని వేద్‌ప్రకాశ్ అనుకున్నారు.

తరువాత ఈ విషయం మీద చాణక్యపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ హరిదేవ్ చాలా వేగంగా స్పందించి ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న నగార్వాలాను పట్టుకున్నారు. ఆ సమయంలో అతడి వద్ద చాలా ధనం ఉంది. తరువాత ఏమైంది? నగర్వాలా నాలుగేళ్లు తిహార్ జైలులో ఉన్నాడు. హఠాత్తుగా చనిపోయాడు. దీనితో సహజంగానే అనేక అనుమానాలు, ప్రశ్నలు తలెత్తాయి. అంతేకాదు, ఆ అనుమానాలు, ప్రశ్నలు మరింత పదునెక్కి అత్యున్నత స్థాయి అధికార కేంద్రాల వైపు వేలెత్తి చూపడానికి అవకాశం ఇస్తూ మరొక పరిణామం జరిగింది. అదే డీకే కాశ్యప్ అనుమానాస్పద మరణం. నగర్వాలా కేసును దర్యాప్తు చేసిన అధికారి ఆయనే మరి. పైగా ఇందిర ఈ వరస ఘటనలమీద పెదవి విప్పకపోవడం అత్యున్నత అధికార పీఠాలమీద మరిన్ని అనుమానాలు చెలరేగాయి. ఈ మొత్తం ఉదంతం మీద దర్యాప్తు చేయడానికి 1978లో మొరార్జీ దేశాయ్ నాయకత్వంలోని జనతా ప్రభుత్వం జస్టిస్ జగన్‌మోహన్‌రెడ్డి కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ 820 పేజీల నివేదిక సమర్పించింది. నగర్వాలా మే 24, 1971న ఆ బ్యాంక్ శాఖ సొమ్ము తీసుకున్నాడు. ఆ సొమ్ము పద్దులు లేకుండా బ్యాంకులో ఉంచినదని అనుకోవడానికి అవకాశాలు ఎక్కువ అని, అదే సమయంలో ఆ డబ్బు ఇందిరకు చెందినది అని చెప్పడానికి అవకాశం లేదని కమిషన్ తేల్చింది. అయితే నాడు హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ఇందిర ఈ కేసు మీద సరైన దర్యాప్తు చేయించక పోవడాన్ని మాత్రం కమిషన్ తప్పు పట్టింది. కేసును సాధ్యమైనంత త్వరగా మూసివేయించడానికి ప్రధాని కార్యాలయం నుంచి పోలీసులకు ఆదేశాలు రావడం గురించి కమిషన్ నివేదిక ప్రస్తావించింది. అధికారులు, ఉద్యోగులు కూడా బ్యాంక్‌లో లెక్కాపత్రం లేని కొన్ని వస్తువులను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచే వారని కూడా తెలియచేసింది. ఏమైనా ఇందిర ప్రధానిగా ఉండగా ఆమె కార్యాలయంలో పనిచేసిన కొందరు అధికారులకు ఈ వ్యవహారంతో

# రకు తెలియదా?

సంబంధం ఉందనే కమిషన్ అభిప్రాయపడింది. అదీ కాకుండా ఈ కేసులో సీఐఏ ప్రమేయం ఉన్నదా అన్న ప్రశ్నకు సమాధానం వెతికే పని కూడా రచయితలు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్‌లోని ఒక బ్యాంకు శాఖ నుంచి రూ. 60 లక్షలు లూటీ చేశారని, క్రైమ్ వార్తలు సేకరించే ఒక విలేకరికి, ఒక పోలీస్ స్టేషన్ అధికారి సర్వ సాధారణ విషయమన్నట్టు ఫోన్‌లో చెప్పాడని అనేవారు. దీనితో వేట మొదలయింది. అదే రాత్రి 9.45కి నగర్వాలాను ఢిల్లీ విమానాశ్రయంలో అరెస్టు చేసినట్టు వార్త కూడా వచ్చేసింది.

ఈ పుస్తకంలో 11వ అధ్యాయం నగర్వాలా వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికర అంశాలు నమోదు చేసింది. అతడు ఆసుపత్రిలో ఉండగా ఇంటికి రాసిన ఉత్తరాలు కుటుంబం మీద అతడికి ఉన్న మమతానురాగాలను వ్యక్తం చేసేవని రచయితలు చెప్పారు. ఆ ఉత్తరాలన్నీ అతడు తన తల్లి



నగర్వాలా, ఇందిర

గూల్‌బాయికి రాశాడు. గూల్‌బాయి కూడా ఒకసారి ప్రధాని ఇందిరకు ఉత్తరం రాస్తూ తమను క్షమించాలని వేడుకున్నారు. ఒక తల్లి మరొక తల్లికి చేస్తున్న అభ్యర్థనగా తన ఉత్తరాలను పరిగణించమని గూల్‌బాయి వేడుకున్నారు. అయినా ఇందిర స్పందించలేదు.

1970 దశకం అనేక ముఖ్య ఘట్టాల వేదిక. కాంగ్రెస్ ఆటుపోట్లు ఎదుర్కొన్న కాలం కూడా అదే. పాక్ నుంచి బంగ్లా విడివడింది. భారత్ అణు పరీక్ష జరిపింది. దేశంలో కొన్ని పార్టీలు కలసి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అవినీతి రహిత సమాజం కోసమంటూ ఉద్యమించవలసి వచ్చింది. ఆ సమయంలో నగర్వాలా ఉదంతం వెలుగుచూసింది. నిజానికి ఇందిర నాయకత్వంలోని కాంగ్రెస్‌కు అప్పుడు ఏర్పడిన ప్రతికూల వాతావరణానికి నగర్వాలా కేసు తోడై, ఆ పార్టీని ఇరకాటంలోకి నెట్టింది. ఇందిర ప్రతిష్టను మసకబార్చింది. వీటి పరాకాష్ట అత్యవసర పరిస్థితి ప్రకటన (1975).

భారతదేశ రాజకీయ ప్రస్థానం, అందులో అవినీతి జాడ వంటి వాటి పట్ల లోతైన అవగాహన కోరుకుంటున్నవారు ఈ పుస్తకం చదవాలి. ఇందులో ఉన్న నేరకోణం, న్యాయ సంబంధం అంశాలు కూడా పాఠకులను విశేషంగా ఆకర్షిస్తాయి. పోలీసు రికార్డులు, పత్రికల నివేదికలు వంటి విశేషంగా పరిశీలించిన తరువాత రాసిన పుస్తకమిది. కాబట్టి ఇదొక చారిత్రక, రాజకీయ పరిణామంగానే కాకుండా, స్వతంత్ర భారతంలోని అనుమానాస్పద ఉదంతంతో పరిచయం ఏర్పరుస్తుంది. హార్పర్ కోలిన్స్ ప్రచురణ సంస్థ వెలువరించిన ఈ పుస్తకం ధర రూ. 399. ★



## 'మోక్షానికి అర్హత కులమా? గుణమా?'

'సృష్టిలోని సమస్త జీవరాశుల్లో మానవుడు శ్రేష్ఠమైన ప్రాణి. అందరి హృదయాల్లో భగవత్ స్వరూపం ఉంది. 'నేనెవరిని?' అని ప్రశ్న వేసుకుంటే ఇది కనిపిస్తుంది. అది శరీరంకన్నా భిన్నమైంది. దాన్ని దర్శించగలిగితే ప్రతి మనిషి సాటి మనిషిని ఎలాంటి వివక్ష లేకుండా ప్రేమించగలుగుతాడు. సద్గురు మలయాళ స్వామి తమ జీవితాన్ని, తపస్సుని ఈ లక్ష్యం కోసమే వెచ్చించారు' అన్నారు యేర్పేడు శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతులు పరిపూర్ణానంద గిరి స్వామి. మలయాళస్వామి సాక్షాత్తు వ్యాసభగవానుడి అవతారమేనని, అన్ని కులాలవారిని శ్రేష్ఠ మానవులుగా భావించే వారని, అన్ని వర్ణాల వారికి వేదవిద్య అభ్యసించే అవకాశం కల్పించిన సమతామూర్తి అని పేర్కొన్నారు.

'ఎమెస్కో' ముద్రించిన శ్రీ మలయాళస్వామి 'శుష్కవేదాంత తమో భాస్కరం' కీలకాంశాల సంక్షిప్త సరళ తెలుగురచన (మోక్షానికిఅర్హత కులమా?






గుణమా?)ను సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో పరిపూర్ణానంద గిరిస్వామి జులై 17న ఆవిష్కరించారు. వేదిక ఆంధ్రప్రదేశ్ కన్వీనరు నరసింగనాయుడు స్వామీజీని దుశ్శాలువతో గౌరవించారు. గ్రంథ రచయిత, పాత్రికేయులు వల్లీశ్వర్‌ని స్వామీజీ శాలువతో, పూలమాలతో అభినందించి, ఆశీర్వదించారు.

హిందూ ధర్మంలో అనాదిగా సమత ఉందని, మధ్య కాలంలో వచ్చిన కుల అసమానతలు,అస్పృశ్యతలను మనం దూరం చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) రాష్ట్ర కార్యదర్శి శ్రీవేణుగోపాల్ నాయుడు అన్నారు. 'వేద కాలంలో కులం లేదు. తండ్రి ఆచార్యుడై కుమారులను విద్యావంతులను చేస్తే ఒక్కొక్కరు ఒక్కొక్క వృత్తిని చేపట్టారు. ఆ తరువాత వృత్తికి కులం అని నామకరణంచేశారు. వృత్తి కులంగా రూపాంతరం చెందిన తర్వాత అసమానతలకు దారితీసింది. హిందువులు అందరినీ సంఘటితపరచడానికి ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తోంది. అంటరానితనం నేరం కాకపోతే మరేదీ నేరం కాదు అని సంఘ్ తృతీయ సర్ సంఘచాలక్ బాలాసాహెబ్ దేవరస్ తమ సందేశంలో పేర్కొన్న విషయం గుర్తు ఉంచుకోవాలి. సంఘ కార్యకర్తలు కులంతో పని లేకుండా అందరూ కలిసిమెలిసి ఉంటారు. ఆట పాట, ఆహార స్వీకరణలోనూ తారతమ్యాలు లేకుండా కలిసి ఉంటారు.

'న హిందుః పతితో భవేత్' అన్న సిద్ధాంతాన్ని సాటి చెప్పడానికి ఆర్ఎస్ఎస్ స్వామీజీలనందరినీ కలుపుతూ సమాజాన్ని ఏకత్రాటిపై నడిపించడానికి కృషి చేసింది. 11వ శతాబ్దంలో భగవద్రామానుజాచార్యులు అస్పృశ్యతను నిరసించి, అన్ని కులాల వారిని సమీకరించి విద్యా బుద్ధులు నేర్పారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే మలయాళ స్వామి వారు ఏర్పేడులో శ్రీవ్యాసాశ్రమం స్థాపించి అందరికీ విద్య నందించారని పేర్కొన్నారు. ★

**ఇంట పోయ్యిలో పిల్లి లేవకపోయినా, పక్కింట్లో మంట పెట్టాలన్న పాకిస్తాన్ దుర్బుద్ధి మరొక్కసారి బయటపడింది. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370ను రద్దు చేసి, ఆ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి, ప్రజల జీవితాలను మెరుగుపరుస్తూ వారిని ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్న భారత ప్రభుత్వ యత్నాలకు గండి కొట్టేందుకు పాక్ ప్రయత్నిస్తోంది. తీవ్రవాద కార్యకలాపాలు తగ్గి జీవితాలు స్థిరపడుతూ 'నయా కశ్మీర్'లో ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్న తరుణంలో జమ్ములో ప్రారంభమైన తీవ్రవాద దాడులు ఉద్ధృతం కావడంతో మళ్లీ అందరి దృష్టి అటువైపు తిరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముచ్చటగా మూడవసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే రైసీ ప్రాంతంలో హిందూ యాత్రికులను తీవ్రవాదులు లక్ష్యంగా చేసుకుని, భారత్‌ను రెచ్చగొట్టే యత్నం చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచీ తీవ్రవాద దాడులు తరచుగా సాగుతుండడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.**

ఒకవైపు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో, సింధు, బెలూచిస్తాన్, ఖైబర్ ఫక్తూంఖ్వాలలో అశాంతిని ఎదుర్కొంటున్న పాకిస్తాన్ తన దేశంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు జమ్ములో ఈ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్టు కనిపిస్తోంది. మింగ మెతుకులేదు మీసాలకు సంపంగి నూనె అన్న చందంగా వారు మళ్లీ ఉగ్రవాద సంస్థలను క్రియా శీలకం చేస్తున్నారు. అత్యాధునిక ఆయుధాలు, నైట్ గ్లాసెస్ వంటి పరికరాలతో జమ్ము ప్రాంతంలోని అరణ్యాలలో మాటు వేసిన తీవ్రవాదులు మన సైనికులను చాలా తేలికగా బలి తీసుకుంటున్నారు. వీరికి ఇంత అత్యాధునిక ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయన్న విషయం ఇప్పుడు ప్రశ్నార్థకంగా ఉంది.

**ఎవరీ కశ్మీర్ టైగర్స్?**

కొద్ది ఏళ్ల కిందటివరకూ లోయను కేంద్రంగా చేసుకొని తీవ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించిన పాక్ ఇప్పుడు జమ్మును లక్ష్యంగా చేసుకుంది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న జెయిష్-ఎ-మహమ్మద్ (జెఇఎం), లష్కర్-ఎ-తయిబా (ఎల్ఇటి) వంటి సంస్థలు ఇప్పుడు 'కశ్మీర్ టైగర్స్' (జెఇఎం) వంటి ముసుగు సంస్థల పేర్లతో తన కార్యకలాపాలను సాగిస్తున్నాయి. ఇటీవల దోడా, కథువాలలో 10 మంది భద్రతా సిబ్బంది మరణానికి తామే కారణమంటూ కశ్మీర్ టైగర్స్ సంస్థ ప్రకటించి, తన ఉనికిని చాటుకుంది. ఇటీవలే జమ్ములోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక కెప్టెన్ సహా ఐదుగురు భద్రతా సిబ్బంది మరణించడం, సైన్యానికి వ్యతిరేకంగా ఇటువంటి దాడులు మరిన్ని సాగుతా యంటూ కశ్మీర్ టైగర్లు హెచ్చరించడం జమ్మూకు ఏమవుతోందన్న ఆందోళనను పెంచుతోంది. కాగా, తీవ్రవాదులు ఇటువంటి ముసుగు/ మారు పేర్లను ఉపయోగించడం కొత్త కాదని జమ్ముకశ్మీర్ పోలీసు అధికారులు అంటున్నారు. వాస్తవానికి ఇది సర్వ విదితమే. గతంలోనూ రెసిస్టెన్స్ ఫ్రంట్, కశ్మీర్ ఫ్రీడం ఫైటర్స్ అండ్ పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ పేర్లతో జైష్ ఏ మహ్మద్ వంటి తీవ్రవాద సంస్థలు కార్యకలాపాలు నడిపిన విషయం అందరికీ తెలిసిందేనని, ముఖ్యంగా సైన్యానికి వారి ఆటలు బాగా తెలుసని వారు చెప్తున్నారు.

2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన వెంటనే కశ్మీర్ టైగర్లు ప్రత్యక్షమయ్యారు. రెండేళ్ల తర్వాత, అంటే 2021 డిసెంబర్‌లో శ్రీనగర్ శివార్లలో పోలీసులపై జరిపిన దాడులకు బాధ్యత తమదే నంటూ ప్రకటించారు. ఈ దాడిలో ముగ్గురు అధికారులు మరణించారు. జమ్ముకశ్మీర్ పోలీసు సాయుధ దళ విభాగపు 9వ బెటాలియన్ పోలీసు బస్సులో వెదుతుండగా వారిపై తీవ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి, ముగ్గురి మృతికి, పలువురు గాయపడటానికి కారణమైన విషయం ఇంకా ఎవరూ మరువలేదు. అప్పటి నుంచీ అక్కడ చోటు చేసుకున్న ప్రతి తీవ్రవాద ఘటనకూ తామే బాధ్యులమంటూ ప్రకటించడం ప్రారంభించారు.

గత నెలలో దోడాలో టెంపరరీ ఆపరేటింగ్ బేస్‌ను వారు లక్ష్యంగా చేసుకోవడంతో ఐదుగురు సైనికులు, ఒక ప్రత్యేక అధికారి గాయపడ్డారు. ఈ ఘటన కథువా జిల్లాలోని సర్తాల్ ప్రాంతం సమీపంలో పోలీసుల, రాష్ట్రీయ రైఫిల్స్ ఉమ్మడి చెక్‌పాయింట్‌పై జరిగింది. గత వారంలో కథువా జిల్లాలోని మారు మూల మాచేదీ ప్రాంతంలో కశ్మీర్ టైగర్లు దాడి చేశారు. వారు ఒక సైనిక ట్రక్కును లక్ష్యంగా చేసుకో వడంతో ఒక జేసీఓ సహా పలువురు సైనికులు మరణించారు.

**మౌలిక సదుపాయాల లేమే ఈ స్థితికి కారణమా?**

కశ్మీర్ ప్రాంతంలో ఇటీవలే అభివృద్ధి కనిపిస్తున్న ప్పటికీ, జమ్ము పరిస్థితి, ముఖ్యంగా మౌలిక సదుపాయాల విషయంలో దయనీయంగా ఉందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. రెండేళ్ల కిందట సాక్షాత్తు రక్షణమంత్రే గరిష్ట సంఖ్యలో దేశ సరిహద్దు ప్రాంతాలను అనుసంధానం చేసేందుకు కేంద్రం ప్రణాళికలను రూపొందిస్తోందంటూ ప్రకటించారు. స్వాతంత్ర్యానంతరం జమ్ముకశ్మీర్‌ను అభివృద్ధి చేయకుండా దశాబ్దాల తరబడి నిర్లక్ష్యం చేయడమే తీవ్రవాదం వెనుక ఉన్న కారణాలలో ఒకటని కూడా ఆయన వ్యాఖ్యానించారు. వంతెనలు, రహ దారులు, హెలిపాడ్లు సహా 75 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను 2022లో రక్షమంత్రి జాతికి అంకితం చేశారు. లద్దాక్, జమ్ముకశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం సహా పలు వ్యూహాత్మకమైన కీలక ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయి. ఇందులో 20 ప్రాజెక్టులు జమ్ముకశ్మీర్‌లో నాడే ప్రారంభించారు. సైనిక దళాల సాహసానికి మౌలిక సదుపాయాలు కలిస్తే శత్రుమూకలను దూరంగా ఉంచవచ్చన్న అభిప్రాయాన్ని ఆయన నాడు వ్యక్తం చేశారు. కానీ, అవన్నీ నీటి మూటలైనట్టు కనిపిస్తున్నాయి.

**ప్రత్యామ్నాయ రహదారుల లేమి**

జమ్ము ప్రాంతంలో ప్రత్యామ్నాయం రహదారులు లేకపోవడంతో పోలీసులు కానీ సైనికులు కానీ సరిహద్దులను, నియంత్రణ రేఖలో గల తమ స్థావరాలను చేరుకోవడానికి ఒకే మార్గంలో



ప్రయాణించవలసి వస్తోంది. వారు తమ స్థావరాలకు, ఆహారాన్ని, ఆయుధాలను, సిబ్బందినీ కూడా ఒకే మార్గంలో తీసుకు వెళ్లవలసి వస్తోంది. వారి రాకపోకలపై కన్నువేసిన తీవ్రవాదులు తమకు చిత్తం వచ్చినప్పుడు వారిపై దాడులు చేస్తున్నారు. వీటికి అదనంగా జమ్ము ప్రాంతంలోని అటవీప్రాంతం తీవ్రవాదులకు స్వర్గంలా ఉంది. పర్వతాల మధ్య దట్టమైన అడవుల్లో ఆశ్రయం పొందుతున్న తీవ్రవాదులు తేలికగా ఈ దాడులకు పాల్పడగలుగు తున్నారు. నియంత్రణ రేఖకు సమీపంలో ఉన్న ఈ అడవులలోకి చొరబడడం కూడా పాకిస్తానీ తీవ్రవాదు లకు తేలిక అవుతోంది. ఇటీవలి సంవత్సరాలలో తీవ్రవాద కార్యకలాపాలకు కేంద్రంగా మారిన దక్షిణ కశ్మీర్ జిల్లాల వరకూ తీవ్రవాదులు దాగిన ఈ అడవులు విస్తరించడం ఆందోళన కలిగించే విషయం. ఇటీవలి కాలంలో సుందరమైన కొకెర్‌నాగ్

ప్రాంతంలో దాదాపు ఆరురోజుల ఎన్‌కౌంటర్ జరిగింది. సైనికాధికారులు, పోలీసు అధికారి సహా ఐదుగురు ఇందులో మరణించారు. డ్రోన్లు కూడా వీరినీ, వీరి స్థావరాలను గుర్తించలేకపోతున్నాయి. గాజా తరహాలో తీవ్రవాదులు సొరంగమార్గాలను తవ్వుకొని వస్తున్నారనే అనుమానం రావడంతో ఈ అటవీ ప్రాంతంలో సైన్యం వాటిని గుర్తించి, మూసివేసేందుకు చర్యలు ప్రారంభించింది.

**విదేశీ తీవ్రవాదులా?**

జమ్ము డివిజన్‌లోని రజౌరీ, పూంఛ్ ప్రాంతంలో దేశీయ తీవ్రవాదులను అణచివేయడంతో విదేశీ తీవ్రవాదుల ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయి. ఒక దశాబ్దం కిందట ఈ ప్రాంతాన్ని తీవ్రవాద విముక్త ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించింది. కాగా, 2021 నుంచి తీవ్రవాద దాడులు తిరిగి ప్రారంభమ య్యాయి. మళ్లీ ఒక ఏడాది విరామానంతరం తిరిగి




ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాలు పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కశ్మీర్ లోయలో అనుసరిం చిన తీవ్రవాద వ్యతిరేక వ్యూహాన్నే జమ్ములో హింసను అరికట్టేందుకు రూపొందిస్తున్నామంటూ జమ్ముకశ్మీర్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా ప్రకటించినప్పటికీ, గత ఏడాది కూడా ఇదే హామీని ఆయన ఇచ్చి ఉన్న నేపథ్యంలో అక్కడ ప్రజలలో అంత ఉత్సాహం రాలేదు. ఎందుకంటే, ఈ ఏడాది ప్రారంభం అయినప్పటి నుంచీ శాంతి యుతంగా ఉంటుందని భావించే జమ్ము ప్రాంతం లోని ఆరు జిల్లాలవ్యాప్తంగా 14 తీవ్రవాదదాడులు చోటు చేసుకోగా 11మంది భద్రతాసిబ్బంది, ఒక గ్రామ భద్రతాధికారి, ఐదుగురు తీవ్రవాదులు మరణించారు.

ఈ ప్రణాళిక ప్రకారం తీవ్రవాదులకు మద్దతు నిచ్చే ఓవర్‌గ్రౌండ్ సానుభూతి పరులను గుర్తించి అరెస్టు చేయడం, సానుకూల రీతిలో తీవ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు, పోలీసు, సైన్యం, కేంద్ర సాయుధ పోలీసు ఫోర్సు మోహరింపు, రాత్రి గస్తీ, ప్రాంతంపై ఆధిపత్యాన్ని సాధించడం ప్రధాన మైనవి. కశ్మీర్ ప్రాంతంలో చొరబాట్లను నియంత్రిం చేందుకు ఈ చర్యలే తోడ్పడ్డాయిట!

**తీవ్రవాద వ్యతిరేక వ్యూహాలు ఎలా ఉండాలి?**

జాతీయస్థాయిలో తీవ్రవాదదాడులకు మన పరిమితిని స్పష్టంగా నిర్వచించుకోవాలి. తీవ్రవాదాన్ని సహించమని ప్రకటిస్తే సరిపోదు. తీవ్రవాదానికి అంతర్జాతీయంగా ఆమోదయోగ్యమైన నిర్వచనం ఐక్యరాజ్య సమితి స్థాయిలో ఆమోదితమైనా, తన జాతీయ ప్రయోజనాల దృష్ట్యా భారత్ తీవ్రవాదాన్ని స్పష్టంగా నిర్వచించి, ప్రజా డొమైన్‌లో ఉంచాలి. ఇటీవలే ప్రవేశపెట్టిన భారతీయ న్యాయసంహిత 2023ను ఎటువంటి తీవ్రవాద చర్యకైనా లేదా తీవ్రవాదానికి ఏ రూపంలో మద్దతు ఇచ్చినట్టు తేలిన వారిపైన అయినా నిర్దయగా వర్తింపచేయాలి. క్రియాశీలమైన తీవ్రవాద వ్యతిరేక వ్యూహ చట్రాన్ని రూపొందించాలి. మనకు తీవ్రవాద వ్యతిరేక వ్యూహం ఉన్నప్పటికీ, స్థానికంగా వచ్చిన మార్పుల క్రమంలో దానిని కొంచెం సవరించుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న నక్సల్ వ్యతిరేక వ్యూహం మంచి ఫలితాలను ఇస్తున్నది కనుక ఈ ప్రాంతంలో కూడా ఉత్తేజితమైన మార్గాన్ని అనుసరించడం తప్పనిసరి. దీనితో పాటుగా ప్రత్యేక వాహనాల ఆవశ్యకతను గుర్తించి, వాటిని అందు బాటులోకి తేవడం అవసరం.

**అత్యాధునిక ఆయుధాలు, పరికరాలు**

దీనితో పాటుగా, భద్రతాదళాలకు, ముఖ్యంగా తీవ్రవాదంపై పోరు చేసే సైన్యానికి అవసరమైన ఆయుధాలు, పరికరాల తయారీలో భారీ పెట్టుబడులు పెట్టాలి. జమ్ము ప్రాంతంలో ఉన్న సైనిక యూనిట్లు శాంతియుత ప్రాంతంలో ఉన్నట్టు వారి ప్రొఫైల్ చూపుతోంది. ఎత్తైన పర్వతాలు, అడవులలో కఠినమైన మూడేళ్ల కాలపరిమితిని పూర్తి చేసుకున్న తర్వాత, మారుమూల సరిహద్దులలో పని చేసిన తర్వాత వారు ఇక్కడకు చేరుకుంటారు. వారికి అవసరమైన విశ్రాంతికి బదులుగా వారికి సంప్ర దాయ యుద్ధంలో శిక్షణ ఇవ్వడంతో వారు తీవ్రవాద వ్యతిరేక గ్రిడ్‌లోకి ఇమిడిపోతుంటారు. సైనిక యూనిట్లు సంప్రదాయ యుద్ధాలలో ఉపయోగించ వలసిన ఆయుధాలను, పరికరాలనే తీవ్రవాద కార్యకలాపాల్లో ఉపయోగిస్తోంది. దీనితో పాటుగా, గట్టి మందపాటి ఉపరితలం కలిగిన వాహనాలనే గస్తీలకు వాడాలి. కానీ అలా జరుగడం లేదు. ఇప్పుడు మనకు అటువంటి వాహనాలు దేశీయంగా తయారు చేయగల సామర్థ్యం ఉంది. జబల్‌పూర్‌లోని ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ వెహికిల్ ఫ్యాక్టరీ, ప్రైవేటు పరిశ్రమలకు ఈ సామర్థ్యం ఇప్పుడు ఉంది. మనం ఇప్పుడు అత్యాధునిక ఆయుధాలు ఉపయోగించగల, సాంకేతికంగా ప్రావీణ్యం కలిగిన తీవ్రవాదులతో పోరాడుతున్నాం కనుక, అత్యాధునిక ఆయుధాలను ఉపయోగించగల భద్రతా దళాలు కూడా అవసరం.

**ఏజెన్సీల మధ్య సమన్వయం అవసరం**

వీటన్నింటినీ మించి, పరిస్థితిని నిర్వహిం చడంలో స్థూలస్థాయిలో లోటుపాట్లు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. వివిధ ఏజెన్సీలకు చెందిన సిబ్బంది వివిధ పనుల్లో నిమగ్నం కావడం, సమన్వ యంతో పని చేయకపోవడంతో పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కనుక, రాష్ట్ర స్థాయిలో తక్షణమే ఒక సమర్థమైన, సమన్వయ యంత్రాంగం అవసరం. దీనితో అదనంగా, ఈ ప్రాంతంలో రొహింగ్యాల ఉనికి సహా జనాభాలో వస్తున్న మార్పులను ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తుండాలి. సరైన సమయానికి ఇంటెలిజెన్స్ సమాచారం అందకపోవడం పెద్ద వైఫల్యం. కనుక భద్రతా దళాలు ఎప్పటికప్పుడు తమ తమ గూఢచారులను సరిహద్దు గ్రామాల నుంచి పట్టణాలు, నగరాల వరకూ రూపొందించుకుంటే అనేక దాడులను నిలపడంలో విజయవంతం అవుతారు. ఏమైనప్పటికీ ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గి ఉండవచ్చేమో కానీ పూర్తిగా సమిసిపోలేదు. తాజాగా జరుగుతున్న రిక్రూట్‌మెంట్లు, చొరబాట్లు నిర్వీర్యమైన తీవ్రవాదుల స్థానాలను కొత్తవారితో నింపుతున్నాయి. ఇక్కడ తీవ్రవాదాన్ని నిలిపివేసేం దుకు ప్రభుత్వం భద్రతా విధానంతో పాటుగా రాజకీయంగా వారిని చేరుకునే విధానాన్ని రూపొం దించుకోవాలి. త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతున్న ఆ రాష్ట్రంలో రాజకీయ చొరవ సమయా నికి సామాన్యులను చేరుకోకపోతే, ఆర్టికల్ 370 ఎత్తివేసిన ఫలితం దక్కేలా కనిపించడం లేదు. ★

కథ

# చేదోడు

ఆర్.సి. కృష్ణస్వామి రాజు

ఆవుల కొట్టంలో అమ్మ పాలు పితుకుతోంది.

పచ్చి పాల వాసన తెరలుతెరలుగా వస్తోంది.

ఆవు పొదుగు నుంచి గిన్నెలోకి పడుతున్న పాలు 'సుయ్ సుయ్' అని పసిబిడ్డ కాలి గజ్జెల శబ్దం లాగా వినిపిస్తోంది.

కళ్లు మూసుకుని నార మంచం మీద కూర్చుని తన్మయత్వం చెందుతున్నాడు అనంత.

ఆస్ట్రేలియాలో వెటర్నరీ డాక్టర్ ఉద్యోగం. మూడు నెలల శెలవు దొరకడంతో ఊర్లోని అమ్మా నాన్నలతో కొన్నాళ్లు గడుపుదామని వచ్చాడు. శెలవు దొరకలేదని భార్యాబిడ్డలు అక్కడే ఉండిపోయారు.

పాలు పితుకుతూనే అమ్మ–

"దేశంకాని దేశం పోయినావు అనంతా...

ఎద్దుల్లో ఎద్దువై, గొర్రెల్లో గొర్రెవై, ఆవుల్లో ఆవువై, మేకల్లో మేకవై... అందరిలోనూ కలిసిపో కొడుకా... ఎవ్వరితోనూ...కోరికోరి కొట్లాట తెచ్చుకోవద్దు. చేతనైతే చిటికెడంత సాయం చేయి..." అని అంటూ ఉంది.

కొట్టంలో ఉన్న దూడ తన మెడకు కట్టిన దారాన్ని తెంచుకోవాలని గింజుకుంటూ ఉంది. దాన్నే చూస్తున్నాడు అనంత.

* * *

ఎవరో వచ్చిన అలికిడి అయితే వెనక్కి తిరిగి చూశాడు. ఊరి గుడి అభివృద్ధి కమిటీ సభ్యులు వచ్చి కూర్చున్నారు.

"మామా! ఆకాశంలో ఎగురుకుంటూ వచ్చినావు. మొన్న గాలివానకి ఊర్లో కృష్ణుడి గుడి గోడ కూలిపోయింది. అరవై వేలుదాకా ఖర్చు అవుతుంది. మీరు డబ్బులిస్తే కట్టాలని ఉన్నాం. గోడ మీద



శిలాఫలకంలో మీ పేరు పెద్ద అక్షరాల్తో వేయిస్తాం" అని గట్టిగట్టిగా చెప్పారు.

అవుననలేదు, కాదనలేదు. మౌనంగా ఉండి పోయాడు అనంత.

ఎంతసేపటికీ సమాధానం రాకపోయేసరికి వారు చిన్నగా అక్కడి నుంచి కదిలారు.

పోతూపోతూ "అన్నా... ఏ ఆకు రాలినా




ఈతాకు రాలదు. మనం ఈయన గారి గురించి గొప్పగా చెప్పుకుంటాము కానీ.... ఈ అనంత మన ఊరికి ఇప్పటి దాకా ఏం మేలు చేసినాడు?" అంటూ వారు అనడం అనంతకు వినిపించింది.

ఆవు నడుము మీది పుండును కాకి పొడుస్తోంది. దాన్నే కన్నార్పకుండా చూస్తూ ఉన్నాడు అనంత.

* * *

ఆవు కొమ్ముల మధ్యన సూరీడు పుడుతున్నాడు. ఇంటి ముందర తిరుగులాడుతున్న పెంపుడు కోళ్లకు బియ్యపు గింజలు వేస్తూ ఉన్నాడు అనంత.

"ఐలురాజు చూడి ఆవుకు దూడ పుట్టిందిరోయ్. అయితే ఉలుకూపలుకూ లేకుండా ఉందిరోయ్" చెబుతూ వెళ్లినాడు ఊరి తలారి.

వీధి మొదట్లో ఉంటుంది ఐలురాజు ఇల్లు.

క్షణం ఉండలేక పోయినాడు అనంత.

మొండి గోడల మధ్య... పేడ దిబ్బపక్కన,

అప్పుడే నేల మీద పడిన దూడ గాలి సరిగా పీల్చుకోలేక కష్టపడటం చూశాడు.

గడ్డి మీద కూర్చున్నాడు. దూడని తన బిడ్డ మాదిరి లాక్కొని రొమ్ముపై భాగాన్ని బలంగా ఒత్తినాడు. అది కదలలేదు, మెదలలేదు.

దూడ స్పృహలో ఉన్నట్లుగా అనిపించలేదు. లేచి నిలబడ్డాడు. దాని వెనుక కాళ్లు పట్టుకుని ఎత్తి దూడను తలకిందులుగా వంచి ఒకటికి రెండు సార్లు... పైకీ, కిందికీ ఊపినాడు. అది చిన్నగా గాలి పీల్చుకోవడం కనిపించింది. 'హమ్మయ్య' అనుకున్నాడు.

నీళ్ల తొట్టెకాడికి పోయి చేతులు కడుక్కుని తల పైకెత్తాడు.

ఊర్లోని అమ్మలక్కలందరూ అనంత చుట్టూ చేరి ఉన్నారు. సినిమా యాక్టర్‌ని చూసినట్లు చూస్తున్నారు. 'ఫారిన్ పోయినోళ్లు కూడా పశువులని తాకుతారా?' అన్నట్లుగా చూశారు.

అనంత నవ్వుతూ "ఆస్ట్రేలియాలో కూడా పశువులకు నాలుగు కాళ్లే ఉంటాయి. అక్కడైనా ఇక్కడైనా వెటర్నరీ డాక్టర్ చేసేది ఇలాంటి వైద్యమే. ఏదో ప్రపంచ ఎనిమిదో వింత మాదిరి చూస్తా ఉండారే... పొండి పొండి" అన్నాడు.

ఐలురాజు నవ్వుతూ దగ్గరికి వచ్చి "అనంతన్నా... మజ్జిగ తాగి పొండి!" అంటూ మజ్జిగ తెచ్చి ఇచ్చినాడు.

తృప్తిగా తాగి ఊర్లోకి నడిచాడు అనంత.

అప్పుడే కృష్ణుడి గుడికాడ పాల వ్యాను వచ్చి ఆగింది. గబగబా ఆడవాళ్లు వచ్చి వ్యాను దగ్గర నిలుచున్నారు. ఇండ్లల్లో పితికిన తమ పశువుల పాలను చెంబుల్లో పోసుకుని తెచ్చి ఉన్నారు.

పాలవ్యాన్ వాళ్లు వరుసగా ఒక్కొక్కరి పాల స్వచ్ఛతను లాక్టో మీటర్‌తో కొలిచి పెద్ద క్యాన్ లలో పోస్తున్నారు.

అక్కడ...

పాలు పోస్తున్న యువతిని చూశాడు అనంత.

తలలో ముద్దబంతి పువ్వు. పొడుగాటి జడ. అర్థమయ్యింది. అది ఆమే...

అణువణువూ పులకరించింది.

ఏదో..పని ఉన్నవాడిలా... వేప చెట్టుకిందికి వెళ్లి నిలబడ్డాడు.

ఖాళీ గిన్నె తీసుకుని వస్తోంది ఆ తేనెరంగు ముద్దులగుమ్మ.

ఆమె కూడా అనంతను చూసింది. ఒక్క క్షణం నిలబడింది. తెలియని మనిషిని చూసినట్లు తల వంచుకుని నడవడం ప్రారంభించింది.

ఆమె నడుస్తున్నంత సేపూ కన్నార్పకుండా చూశాడు.

దగ్గరికి వచ్చాక "బాగున్నావా హరిణీ" అని అడిగాడు.

కనబడని కత్తి కోత చూపు చూస్తూ...

"ఫర్లేదు... మేమింకా గుర్తున్నాము" నిష్ఠూరంగా అంది.

కోర్టు బోనులో ముద్దాయిలా నిలబడ్డాడు.

ఇంతలో ఆరేళ్ల పిల్లవాడు పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"అమ్మా... నాన్న ఆవుల్ని గుట్ట మీదికి తోలుకుని పోవాలంట. గబగబా రా అమ్మా" అంటూ హరిణిని సరసరా తీసుకుని వెళ్లాడు.

కొద్దిసేపు గమ్మున అక్కడే మట్టి దిబ్బలాగా నిలబడ్డాడు అనంత.

తను మాత్రమే అక్కడ ఉన్నాడు. అతడి మనసు హరిణి వెనుకే వెళ్లింది.

'ఒకటి నుంచి ఇంటర్ దాకా కలిసి చదువుకున్నాము. నేనేమో వెటర్నరీ కోర్సు చదవడానికి తిరుపతికి వెళ్లి పోయాను. హరిణికేమో వాళ్ల ఇంటివాళ్లు ఇంటర్ అయ్యిందే పెళ్లి చేసేశారు. ఎవరిని తప్పు పట్టగలం?... ఒకరంటే ఒకరికి ఇష్టమే... కానీ జీవితంలో ఏం జరగాలో అదే జరుగుతుంది కదా...' అనుకుంటూ అడుగులు ముందుకేశాడు.

* * *

ఊరికి పడమర, బోడి గుట్ట మిలమిలా మెరుస్తూ కనిపించింది.

'అప్పుడెప్పుడో తిరుమల కొండ గుండులాగా బోడిగా ఉండేదని... బోడిగుట్ట అని పేరు వచ్చింది దానికి. ఇప్పుడేమో పచ్చటి చెట్లతో నిగనిగలాడుతూ ఉంటుంది. చిన్నప్పుడు పిల్లలందరం కలిసి ఆడుతూ



పాడుతూ గుట్ట ఎక్కేవాళ్లం. అప్పటికీ ఇప్పటికీ గుట్టలో ఏమాత్రం మార్పు లేదు...’ అనుకున్నాడు.

ఊరి నుంచి ఆవుల మందలు, పరుగులు తీస్తూ బయలుదేరినాయి. ఎర్రెర్ర దారి దుమ్ము ఎగిరెగిరి పడుతోంది. రైతులు మంచి మేత కోసం, ఆవుల్ని కయ్యిలమ్మిటా, కాల్వలమ్మిటా తోలుకెళ్లి ఎర్ర చెరువు మీదుగా బోడి గుట్టకు తీసుకెళ్తారు.

‘మనం కూడా గుట్ట మీదకు వెళ్దాము... ఎలా ఉందో చూద్దాం’ అని చిన్నగా బయలుదేరాడు.

దారి పొడుగునా చింత చెట్లు పలకరించాయి. అందిన చిగురు కోసుకుని తింటూ నడిచాడు.

అలవాటైన జీవాలు కాబట్టి ఆవులు సర్రుసర్రున గుట్టని ఎక్కేస్తున్నాయి.

అలవాటు తప్పిన ప్రాణం... అనంతది. కాలు జారి పడబోయాడు. రాళ్ల సందుల్లో నుంచి పుట్టు కొచ్చిన చిన్న వేప కొమ్మను పట్టుకుని నిలబడ్డాడు.

గుట్టపైన ఉండే పెద్ద కొలను గుర్తుకు వచ్చింది.

‘దాని నిండా తామర పూలే. సావాసగాళ్లతో పాటు కొలనులో ఎగిరెగిరి దూకే వాళ్లం. ఆడామగా తేడా లేదు. ఊర్లో పిల్లలంతా గుట్టమీదకి వచ్చి ఆకలి అయ్యేంతవరకు ఈతకొట్టి డబ్బాల్లో తెచ్చుకున్న మురుకులు, జేబుల్లో వేసుకొచ్చిన సెనిక్కాయలు తినేవాళ్లం. హరిణి మంచి ఈతగత్తె. నాకు ఇష్టమని తెల్ల తామర పువ్వు కోసుకొచ్చి ఇచ్చేది...’ తలుచుకుంటూ చిన్నగా గుట్ట మీదకి చేరినాడు.

ఎవరో ఆత్మీయులు పెనవేసుకున్నట్లు గాలి చుట్టేసింది. ఒళ్లు పులకరించింది.

అక్కడే ఒక పెద్ద బండ రాయి మీద కూర్చున్నాడు.

మిట్ట మధ్యాహ్నం అయ్యింది.

ఆవులు వచ్చి చెట్ల కిందకి చేరాయి. వాటి వెనుకే మేపే వాళ్లూ వచ్చారు.

**మన ఊరు పక్కన ఆవులకు మంచి మేత దొరకడం లేదు. ఈ గుట్ట మీదనే వాటికి కొద్దోగొప్పో దొరుకుతోంది. అందుకని ఇంత దూరం తోలుకొస్తున్నాము. ఎండాకాలం, వానాకాలం అని లేదు. కరువు కాలంలో కూడా ఈ కొలను ఎండింది చూడలేదు. ఎప్పుడూ ఈ కొలను నీళ్లతో కళకళలాడేది. అయితే నాలుగైదు ఏళ్లుగా ఈ కొలనులో నీళ్లు ఉండటం లేదు.**



ఎప్పుడూ నిండు నీళ్లతో కళకళలాడే కొలను ఎండిపోయి ఉంది. రాళ్లు, రప్పలు, చెత్త, చెదారం నిండి ఉంది.

బాధగా కొలను వైపు చూశాడు. ‘ఏడవటం ప్రారంభిస్తే... కొలను నిండి పోతుందేమో’ అన్నట్లుగా ఉంది. గుట్టమీదికి అప్పుడే వచ్చిన ఐలురాజును అడిగాడు “పశువులకు నీళ్లు కావాలంటే ఏమి చేస్తారు?”అని.

“మన ఊరు పక్కన ఆవులకు మంచి మేత దొరకడం లేదు. ఈ గుట్ట మీదనే వాటికి కొద్దోగొప్పో దొరుకుతోంది. అందుకని ఇంత దూరం తోలుకొస్తున్నాము.

ఎండాకాలం, వానాకాలం అని లేదు. కరువు కాలంలో కూడా ఈ కొలను ఎండింది చూడలేదు. ఎప్పుడూ ఈ కొలను నీళ్లతో కళకళలాడేది.

అయితే నాలుగైదు ఏళ్లుగా ఈ కొలనులో నీళ్లు ఉండటం లేదు. బాగా వానలు కురిస్తే, కొంచెం నీళ్లు నిలుస్తాయి. ఎండ వస్తే మామూలే” అని బదులిచ్చాడు ఐలురాజు.

“అయినా ఏటి పక్కన ఉండే మన ఊర్లో నీళ్లకి కరువు లేదు కదా. అందరి బావుల్లోనూ నీళ్లు ఉంటున్నాయి కదా....” అంటూ ఆవులవైపు చూశాడు అనంత.

ఒక ఆవుకి బాగా దాహమేసింది. దిక్కుతోచక అది ‘అంబా’ అని అరుస్తూ గుట్టంతా పరుగులు తీసింది. దాని బాధ చూడలేక తను తెచ్చుకున్న సొరకాయ బుర్రలోని నీళ్లు దాని నాలుక మీద పోశాడు ఐలు రాజు. అది చూసి మరికొన్ని ఆవులు పరుగెత్తతా వచ్చాయి.

‘మాకే లేదు నాకుడు బెల్లం... మీకెక్కడ తెచ్చేది గోకుడు బెల్లం’ అని కట్టె తీసుకుని వాటిని తరిమినాడు ఐలురాజు. రాయి విసిరితే పిట్టలన్నీ ఒక్కసారిగా ఎగిరిపోయినట్లు అవి చెల్లాచెదరు అయిపోయాయి.

కానీ వాటి చూపులన్నీ సొరకాయ బుర్ర పైనే ఉన్నాయి. మరికొన్ని ఆవులు చొంగ కారుస్తూ, గెస పోసుకుంటున్నాయి. వాటి ఒంట్లో నీళ్లు లేక, కళ్లు లోపలికి ఈడ్చుకు పోయి ఉన్నాయి.

‘మనం ఏమీ చేయలేమా...’ అని ఆలోచనల్లో పడినాడు అనంత.

ఇంతలో ఐలురాజు కూతురు నెత్తిమీద బిందె పెట్టుకుని వచ్చింది. ఆవుల్ని తోలుకొచ్చిన వాళ్లు అన్నం తిన్నాక, చేతులు కడుక్కోవటానికి, తాగటానికని.

చిన్న దొన ఒకటి ఉంటే దానిలో సగం బిందె నీళ్లు పోసింది. ఆవులు పరిగెత్తుకుంటూ వచ్చి నాలికల్ని తడి చేసుకుంటున్నాయి.

అప్పుడు వచ్చింది అనంతకి మెరుపులాంటి ఆలోచన.

‘మన ఊరి పశువులకి మంచి మేత దొరికేది ఈ బోడి గుట్టమీదే. మేత అయితే దొరుకుతోంది కానీ... దప్పికకు అల్లాడి పోతున్నాయి. కింది నుంచి నీళ్లు... పైకి తెప్పిస్తే...’

చిన్నగా లేచాడు.

గుట్టమీదినుంచి కిందికి చూశాడు. ఊరి చుట్టూ పెద్దపెద్ద బావులు. నిండు కుండల్లా పుష్కలంగా ఉన్నాయి. ఊరి ముందరి ఏటిలో కూడా నీళ్లు కావలసినన్ని ఉన్నాయి.

వెంటనే తన మిత్రుడైన సివిల్ ఇంజినీర్‌కి ఫోన్



చేశాడు. తన ఆలోచన చెప్పాడు. అతడి సహాయంతో పని ప్రారంభించాడు.

మొత్తం గుట్ట రెండువందల అడుగులపైనే ఉంది. ప్రతి డెబ్భై అడుగులకీ ఒక నీటి తొట్టె ఏర్పాటు చేయించాడు. మొత్తం మూడు తొట్టెలు, వాటికి మోటార్లు ఏర్పాటు పెట్టించాడు. పైపుల ద్వారా నీరు కొలనుకు చేరుతుంది.

గుట్ట కింద ఉండే తమ అనంతరాజు బావికి మోటార్ పంపు బిగించాడు. అక్కడి నుంచి నీళ్లు మొదటి తొట్టెలోకి చేరుతాయి. అక్కడినుంచి వరుసగా ప్రతి తొట్టెలోకీ వెళ్లి చివరిగా గుట్టమీది కొలనులోకి చేరుతాయి.

* * *

కొలనులో నీళ్లు నింపే రోజు రానే వచ్చింది.

ఊరు ఊరంతా గుట్ట మీదికి చేరింది.

చిన్న బండ మీద నిలబడ్డాడు అనంత.

“మన ఊరి గుడి గోడ కట్టించమని అడిగారు మన ఊరి వాళ్లు. నాకెందుకో... మన ఊరికి మరింత ఉపయోగపడేది చేయాలనిపించింది. గుడి గోడ నేను కాకపోతే మరొకరు కట్టిస్తారు.

బోడి గుట్టకు నేను వెళ్లినప్పుడు పశువులు నీళ్లకు తల్లడిల్లడం చూశాను. వాటి బాధను చూసిన నాకు ‘అయ్యో!’ అనిపించింది. ‘మేత కోసం గుట్ట ఎక్కే ఆవులకి నీళ్లు దొరక్కపోతే ఎలా...?’ అనే ఆలోచనలో నుంచి పుట్టింది ఈ తాగునీటి పైపుల కార్యక్రమం. అందుకే నాలుగు లక్షలు ఖర్చు పెట్టి ఈ ఏర్పాటు చేశాను.

పాడి మన ఊరి ప్రాణం. మన ఊరి రైతు లందరూ పశువులపైనే ఆధారపడి ఉన్నారు. పాడిని కాపాడుకుంటే పది రూపాయలు సంపాదించుకుంటారు. నోట్లోకి నాలుగేళ్లూ పోతాయి.

మేపిన దాన్నిబట్టి పశువులు పాలు ఇస్తాయని మనకందరికీ తెలుసు. కాబట్టి మనం వాటి ఆలనాపాలనా చూసుకోవాలి” అన్నాడు.

పలకలు మోగాయి. టపాకాయలు పేలాయి. రంగులు చల్లినారు. ఈలలు వేసినారు. అనంతపై పూల వర్షం కురిపించారు.

‘మెట్లు లేని మిద్దె మీదికి ఏనుగును ఎక్కించినంత పని చేసినావని’ పొగిడినారు. కుండల్లో తెచ్చిన జున్ను అందరికీ పంచినారు.

ఊరి పెద్దలు మోటార్ స్విచ్‌లు నొక్కారు.

నీళ్లు జోరుజోరుగా కొలనులోకి చేరుతున్నాయి.

పిల్లలు నీళ్లల్లో నిలబడి కేరింతలు కొడుతున్నారు.

ఆవులు పక్కగా నిలబడి నీళ్లు తాగుతూ ఉన్నాయి.

మెరుపు ముఖంతో నిలబడి ఉన్నాడు అనంత. ఊర్లో వాళ్లు ముద్దబంతుల మాల తెచ్చి అనంత మెడలో వేశారు.

“ఆలోచన, డబ్బు నాది కావచ్చు. కానీ బాధ్యతగా పని పూర్తి చేసిన సివిల్ ఇంజినీర్ సహాయం మరువలేనిది” అంటూ తన మెడలోని పూలమాల తీసి ఇంజినీర్‌కి వేశాడు.

ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఇంజినీర్ “ఇంతమంచి ఊరికి నాకూ ఏదో చేయాలనిపిస్తోంది. మీరు అవకాశమిస్తే... నా స్వంత డబ్బుతో గుడి గోడ నేను కట్టిస్తాను” అని చెప్పడంతో ఊరివాళ్లు చప్పట్లు కొట్టినారు.

ఇంతలో ఓ తేనెరంగు ముఖం పిల్లవాడు ఊరి చెరువులోని తెల్ల తామర పూలు తెచ్చి అనంత చేతికిచ్చాడు.

దూరంగా హరిణి నవ్వుతూ నిలబడి ఉంది.

వచ్చేవారం కథ..

**సమానో మంత్రః**

– అవని సంబరాజు



## అవీ ఇవీ



# రేసు నుంచి తప్పుకున్న బైడెన్

అమెరికా రాజకీయాలలో కురువృద్ధుడు, ప్రస్తుత అధ్యక్షుడు, తిరిగి ఎన్నికలలో పోటీ చేయాలని ఉవ్విళ్లూరిన జోబైడెన్ (81) పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించడంతో డెమోక్రాట్లు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన ప్రైమరీలలో రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చలో బైడెన్ వ్యవహరించిన తీరు వయసుతో వచ్చే సమస్యలు ఎలా ఉంటాయో ప్రపంచానికి పట్టిచూపింది. మతిమరుపు, మాటలకు తడుము కోవడం, పొంతన లేకుండా మాట్లాడడం, పక్కన మనిషి లేకుండా నడవలేక పోవడం వంటివాటినన్నింటినీ ప్రజలు గమనిస్తూనే ఉన్నా ట్రంప్‌తో చర్చ వరకూ వాటిని ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాతే డెమొక్రాట్ల నుంచి, సాధారణ ప్రజల నుంచీ కూడా ఆయన తప్పుకోవాలన్న డిమాండ్ తీవ్రమైంది. లిండన్ బి జాన్సన్ (1968లో) తర్వాత మళ్లీ అధ్యక్ష పదవికి రేసులో ఉండి అనంతరం వైదొలిగిన తొలి అధ్యక్షుడు జో బైడెన్.

గత ఆదివారం పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించిన బైడెన్ వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌కు మద్దతు ప్రకటించారు. బైడెన్ పోటీ నుంచి తప్పుకుం టున్నట్టు వైట్ హౌజ్ సిబ్బందికి కూడా సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’ ద్వారానే తెలిసిందనే వార్తలు వచ్చాయి. అయితే, తన నిర్ణయాన్ని ప్రకటించే ఒక్క నిమిషం ముందే ఈ విషయాన్ని తన సిబ్బందికి తెలిపారుట. తన ప్రచారాన్ని నిలిపి వేయాలని బైడెన్ తీసుకున్న నిర్ణయం ఆయన ప్రచార సిబ్బందిని, వైట్‌హౌజ్ అధికారులను నిశ్చేష్టులను చేసింది.

కాగా, తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు బైడెన్ ప్రకటించినప్పటి నుంచీ ఆయన అధ్యక్ష పదవికి కూడా రాజీనామా చేయాలని డిమాండ్‌ను రిపబ్లికన్లు చేస్తున్నారు. ఆయన పోటీ నుంచి ఉపసంహరించుకోవడం అంటే, తాను కమాండర్–ఇన్ –చీఫ్‌గా సేవలందించేందుకు మానసిక దృఢత్వం లేదని అంగీకరించడమేనని వారు విమర్శిస్తున్నారు.

సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన బైడెన్, ప్రపంచం ఏకధ్రువం నుంచి బహుళ ధ్రువంగా మారుతున్న క్రమంలో వస్తున్న మార్పులను వీక్షించి, అమెరికా స్థానాన్ని కాపాడే ప్రయత్నం చేశారు. అంతేనా? ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న రెండు యుద్ధాల మధ్య అమెరికా గాయపడకుండా నడిపించారు. ★



# మొహర్రం ఊరేగింపుల్లో పాలస్తీనా జెండాలు

ఈ ఏడాది మొహర్రం పండుగ పాలస్తీనా రంగు పూసుకుంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో జరిగిన ఊరేగింపుల సందర్భంగా పాలస్తీనా జెండాలను ఎగురవేయడమే కాదు, హిందువులపై దాడులు కూడా జరిగాయి. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్‌లలో హిందువులకు వ్యతిరేకంగా ఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా గుజరాత్‌లోని సావ్లీ ప్రాంతంలోని ముస్లిం జనాభా అధికంగా గల లాహోరీ వాగ్‌లో మొహర్రం ఉత్స వానికి తయారీలో భాగంగా వారి మతపరమైన జెండాలతో పాటుగా పాలస్తీనా జెండాలను కూడా ఎగురవేయడంతో పోలీసులు అప్రమత్తమై, వాటిని తొలగించి, దర్యాప్తు ప్రారంభించారు. కొన్ని ప్రాంతాలలో 12-14 ఏళ్ల మధ్య వయసున్న బాలలే ఆయుధాలతో హిందువులపై దాడి చేసినట్టు వార్తలు కూడా వచ్చాయి. కేవలం గుజరాత్‌లోనే కాదు బిహార్‌లోని కైమూర్ అనే ప్రాంతంలో కూడా పాలస్తీనా జెండాలు ఎగురవేయడంతో పోలీసులు నిఘా పెంచారు. నిజానికి పండుగకు రెండు రోజుల ముందే ఆ ప్రాంతంలో పాలస్తీనా జెండాలు, టీ-షర్టులను తయారు చేస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు ఆ షాపులపై దాడి చేశారు. సాధారణ ప్రజలు అభ్యంతరకర వస్తువులతో పట్టుబడితే వారు కఠిన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. కేవలం అక్కడే కాక నవాదాలో, దర్భంగాలోనూ పాలస్తీనా జెండాలు కనిపించగా, కాన్పూర్‌లో కూడా పాలస్తీనా జెండాతో మొహర్రం ఊరేగింపు జరిగినట్టు వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి. ఝార్ఖండ్‌లోని దుమ్కా జిల్లాలో ఊరేగింపు సందర్భంగా పాలెస్తీనా జెండాలను ఎగురవేస్తూ, నినాదాలు చేస్తున్న యువత వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు చేస్తుండడం అన్నది బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ ఇది దేశ విద్రోహ చర్య అంటూ విమర్శించారు. ఈ అంశం రాజకీయంగా వేడిని పుట్టించిన నేపథ్యంలో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. ఇక కశ్మీర్‌లో కూడా జులై 15వ తేదీన పాలస్తీనా జెండాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా అమెరికా వ్యతిరేక, ఇజ్రాయెల్ వ్యతిరేక నినాదాలు చేసిందనే నేరంపై పలువురు యువకులను జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు.

# గవర్నర్‌పై నోరుపా… బెంగాల్ కి…

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాగ్దాటికి లక్ష్యంగా ఉన్న గవర్నర్ సి.వి.ఆనంద బోస్‌కు ఆ రాష్ట్ర హైకోర్టు ఊరట కలిగించే ప్రయత్నం చేసింది. గవర్నర్‌కు వ్యతిరేకంగా పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేయడానికి వీలు లేదంటూ మమతకు వ్యతిరేకంగా నిషేధాజ్ఞలు జారీ చేసింది. గవర్నర్ ఆనందబోస్ 'రాజ్యాంగ అధికారి' హోదాలో ఉన్న వ్యక్తని, కనుక అతడికి వ్యతిరేకంగా మమత సహా సోషల్ మీడియాలో టీఎంసీ నాయకులు చేస్తున్న వ్యక్తిగత దాడులను ఎదుర్కొనలేదని కోర్టు పేర్కొంది. వాక్‌స్వాతంత్ర్యం, వ్యక్తీకరణ స్వాతంత్ర్య హక్కులే అపరిమితమైనవి కావని, వేరొకరి కీర్తిప్రతి ష్ఠలకు భంగం కలిగించేలా మాట్లాడ కూడదని కోర్టు నొక్కి చెప్పింది.

గవర్నర్ అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఆరోపణలు రావడంతో పశ్చిమ బెంగాల్ రాజ్‌భవన్‌లోకి ప్రవేశించేందుకు మహిళలు భయపడుతు

# రైట్‌వింగ్ పత్రిక 'కాంపాక్ట్'ను

పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం గురించి భారతదేశానికి పదే పదే ఉపన్యాసాలు ఇచ్చే పాశ్చాత్య దేశాలలో జర్మనీ కూడా ఒకటి. అటువంటి ఉదారవాద దేశంగా చెప్పుకునే జర్మనీ హఠాత్తుగా రైట్ వింగ్ కాంపాక్ట్ పత్రికను నిషేధించింది. ఐరోపావ్యాప్తంగా, రైటిస్టు రాజకీయ పార్టీలకు ప్రాచుర్యం వస్తున్న నేపథ్యంలో జర్మనీ ఈ చర్య తీసుకున్నట్టు కనిపిస్తోంది. యూదులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తోందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ద్వేషాన్ని రగులుస్తోందన్న సాకుతో ఠక్కున దాన్ని మూసివేశారు. పైగా, రాజ్యాంగ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పనిచేస్తోందంటూ ఆ పత్రికకు సంబంధించిన ఆస్తులపై ప్రభుత్వం దాడులు జరిపించింది. ఇప్పటికే జర్మనీలో కూడా ఇస్లాం గోల మొదలైన నేపథ్యంలో ఇటువంటి

# పెరూ తవ్వకాలలో బయటపడ్డ 4,000 ఏళ్ల…



పెరూలో తవ్వకాలు నిర్వహిస్తున్న ఆర్కియాలజిస్టులు 4,000 ఏళ్లనాటి ప్రాచీన ఆలయాన్ని కనుగొన్నారు. ఈ ప్రాంతంలో వేల ఏళ్ల కిందట ఒక ప్రాచీన నాగరికత విలసిల్లిందనడానికి తార్కాణాలుగా ఈ తవ్వకాలలో మానవ అవశేషాలు, కళాఖండాలు బయటపడ్డాయి.

ఉత్తర పెరూలోని ఇసుక దిబ్బల కింద, నాలుగువేల ఏళ్లనాటి ఒక ఆలయంతో పాటుగా కొన్ని మానవ అవశేషాలను కూడా ఆర్కియాలజిస్టులు కనుగొన్నారు. ఇక్కడ బలుల వంటి ఆచారాలు కొనసాగి ఉండవచ్చని, ఆ మానవ అవశేషాలు అటువంటి మతపరమైన

## రేసుకోవద్దంటూ
## ోర్టు నిషేధాజ్ఞలు



న్నారంటూ తనకు పరువు నష్టం కలిగించేలా ఆధారాలు లేకుండా ప్రకటనలు చేస్తున్న ముఖ్య మంత్రి మమత బెనర్జీ, ఇద్దరు టిఎంసీ ఎమ్మెల్యేలు, ఒక నాయకుడిపై గవర్నర్ వేసిన పరువు నష్టం కేసులో హైకోర్టు ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఆగస్టు 14, 2024వరకూ సామాజిక మాధ్యమ వేదికలు, ప్రచురణల ద్వారా గవర్నర్ బోస్‌కు వ్యతిరేకంగా అగౌరవనీయమైన లేదా తప్పుడు ప్రకటనలు మమత బెనర్జీ, టిఎంసీ నాయకులు చేయకూడదంటూ ఉత్తర్వులు పేర్కొన్నాయి. ★

# మొహర్రం ఊరేగింపులో షర్బత్ తాగి 400మంది ఆసుపత్రిపాలు



గత మంగళవారం రాజస్థాన్‌లోని బాన్స్‌వాడలో మొహర్రం సందర్భంగా ఇచ్చిన షర్బత్ తాగి దాదాపు 400మంది వాంతులు, విరోచనాలతో ఆసుపత్రికి పరుగులు తీశారు. మొదట మహాత్మాగాంధీ ఆసుపత్రిలో ముగ్గురు పిల్లలను చేర్చారు. తర్వాత, 12 నుంచి ఒంటిగంట మధ్య అనేకమంది ఫుడ్‌పాయిజనింగ్‌కు గురికావడంతో గాంధీ ఆసుపత్రికే వెళ్లారు. మొహర్రం ఊరేగింపులో పాల్గొంటున్న పలువురు ఆ ప్రదేశానికి సమీపంలో ఉన్న ఒక క్లినిక్ తలుపులు బద్దలు చేసి ఒఆర్ఎస్, ఇతర మందులు తీసుకువెళ్లినట్టు వార్తలు వచ్చాయి. విషయం తెలుసుకున్న అనంతరం, అక్కడికి ముగ్గురు వైద్యులు వచ్చి, 105మంది ప్రజలకు సరైన వైద్య చికిత్సను అందించారు. సిఎంహెచ్ఒ వైద్యుడు హీరాలాల్ తబియత్ ప్రకారం 400మంది ప్రజలు మహాత్మా గాంధీ ఆసుపత్రిని చేరుకోగా, ఇంకా 100మంది ఆసుపత్రిలోనే ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా యంత్రాంగం అక్కడకు చేరుకుని, ఈ అంశంపై దర్యాప్తు చేయాలని ఆదేశించింది. పరీక్షించేందుకు తాము శాంపుళ్లను కోరినట్టు సిఎంహెచ్ఓ చెబుతుండగా, అంజుమన్ ఇస్లామియా అధిపతి షోయబ్ ఖాన్ ఈ ఘటన అర్థరాత్రి జరిగిందని చెబుతున్నారు. తమ వర్గానికి చెందిన వారే దుకాణం ఏర్పాటు చేశారని, అక్కడ షర్బత్ తాగినవారు సమస్యలను ఎదుర్కొన్నారని చెప్పాడు.

## నిషేధించిన జర్మనీ




పత్రికలు ప్రజలకు కనువిప్పు కల్గిస్తాయేమోనని ప్రభుత్వం భయపడు తున్నట్టు కనిపిస్తోంది. దీనిని రైట్‌వింగ్ ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) పార్టీ తిరుగుబాటు విభాగానికి ప్రచారాస్త్రంగా చూసినప్పటికీ, దాని సర్క్యులేషన్ 40వేలు కాగా, భారీగా సోషల్ మీడియా ఉనికిని కలిగి ఉంది. ఈ నిషేధం కాంపాక్ట్ అనుబంధ సంస్థ అయిన కాన్‌స్పెక్ట్ ఫిల్మ్‌కు కూడా వర్తించి, దాని కార్యకలాపాల కొనసాగింపును నిషేధిస్తోంది. కాగా, ప్రభుత్వం నియంతలా ప్రవర్తిస్తూ ఈ నిషేధాన్ని చేసిందని, జర్మనీ పత్రికా స్వేచ్ఛపై గత కొన్ని దశాబ్దాలలో ఇది దారుణమైన దాడి అని, తమ గొంతునొక్కేందుకు చూస్తున్నారని కాంపాక్ట్ ఎడిటర్ జ్యుర్గెన్ ఎల్సాసెర్ గగ్గోలు పెడుతున్నాడు. ★

## నాటి ప్రాచీన ఆలయం

ఆచారాలకు సంబంధించినవే అయి ఉండవచ్చని ఆర్కియాలజిస్టులు భావిస్తున్నారు. దక్షిణ అమెరికాలోని లంబాయెక్ ప్రాంతంలో గల జానా ఎడారి జిల్లా ప్రాంతంలో ఇవి బయటపడ్డాయి. ఈ ప్రాంతం పసిఫిక్ మహాసముద్రానికి దగ్గరగా ఉండటమే కాదు, దేశరాజధానికి కూడా సమీపంలో ఉంది. ఆ అవశేషాల ఖచ్చితమైన కాలాన్ని ఖరారు చేసేందుకు తాము రేడియో కార్బన్ డేటింగ్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నామని, ఆ కాలంలో పెరూ ఉత్తర తీర ప్రాంతంలో నిర్మించిన కర్మకాండలకు సంబంధించిన ఆలయాలలో ఇది కూడా ఒక భాగమై ఉండవచ్చని ఆర్కియాలజిస్టులు చెబుతు న్నారు. ఒకనాటి పలు అంతస్తుల భవనంగా భావిస్తున్న ఆ నిర్మాణం గోడల మధ్యలో ముగ్గురు వయోజనుల అవశేషాలను కనుగొన్నారు. ఇందులో ఒకరిని బట్టలో చుట్టి, కొన్ని ప్రసాదాలను కూడా ఉంచారని వారు చెబుతున్నారు.

ఈ ఆలయ గోడలలో ఒకదానిపై మానవ శరీరం, పక్షి తల కలిగిన ఒక శిల్పం ఉందిట. ఇటువంటి డిజైను అన్నది 900 బీసీ నాటి హిస్పానిక్ చవిన్ సంస్కృతికన్నా ఎంతోముందు విలసిల్లిన నాగరికతలో కనిపిస్తుందని, ఆర్కియాలజిస్టులు చెబుతున్నారు. ఉత్తర పెరూలో 5,000 ఏళ్ల నాటి కారల్ పవిత్ర నగరంలో ఇటెవంటి కర్మకాండలకు సంబంధించిన భవన సముదాయాలు కనిపిస్తాయి. దక్షిణ పెరూలోని ఐకా ప్రాంతంలో 1,500 ఏళ్ల కిందట ఎడారి ప్రాంతంలో మార్మికమైన బీజాక్షరాల వంటివాటిని చెక్కి ఉన్న ఫలకాలు బయటపడడంతో అది ప్రాచుర్యాన్ని పొందింది.

పెరూలో అతి ముఖ్యమైన పురావస్తు ప్రాంతం 'ఇన్‌కా'లకు చెందిన 'మాచుపిచు' ప్రాంతం. పర్వతప్రాంతమైన కస్కోలోని ఈ ప్రపంచ వారసత్వ కట్టడాన్ని 15వ శతాబ్దం మధ్యలో నిర్మించారు. ★

# కన్వరియాల విశ్వాసాల పవిత్రతను కాపాడేందుకు యోగి చర్యలు




ఈ నెల 22న ప్రారంభమైన కన్వర్ యాత్రను, సేవన్ మేలా, శ్రావణ మాసంలో వచ్చే ఇతర పండుగలను సజావుగా నిర్వహించేందుకు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం పలు చర్యలను ప్రకటించింది. కన్వర్‌లు నడిచి వెళ్లే మార్గాల వెంట ఉండే పానీయాలు, ఆహార దుకాణాల యజమానులు కన్వర్ల విశ్వాసాల పవిత్రతను కాపాడేందుకు తమ పేరును, గుర్తింపును ప్రదర్శించాలంటూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదనంగా, హలాల్ సర్టిఫైడ్ ఉత్పత్తులను అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో ఈ హోటళ్లు లేక దాబాలలో కేవలం శాకాహారమే కాక మాంసాహారాన్ని కూడా అందిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయని, దీనితో పాటుగా వారు అధిక ధరలకు అమ్ముతుండడంతో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయని, ఈ క్రమంలో అటువంటి ఘటనలను నివారించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని సహరాన్‌పూర్ డిఐజి వెల్లడించారు. యథావిధిగా ఈ చర్యకు ప్రతిపక్షాల నుంచి ప్రతిఘటన ఎదురైంది. సమాజంలోని ఒక వర్గాన్ని లక్ష్యం చేసుకునే ఇది చేస్తున్నారంటూ వారు ఆరోపణల, విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ముఖ్యంగా ముస్లింల దుకాణాలను బాయ్‌కాట్ చేసేందుకే ఈ చర్య అంటూ సమాజ్‌వాదీ పార్టీ ఆరోపిస్తుండగా, సమాజంలో ఉండే సౌభ్రాత్వాన్ని ఈ చర్య నాశనం చేస్తుంది కనుక దీనిని తక్షణమే రద్దు చేయాలంటూ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇక ఎఐఎంఐఎం అధిపతి అసదుద్దీన్ ఒవైసీ అయితే దీనిని నాజీ కాలం నాటి పద్ధతులతో పోల్చి, దమ్ముంటే లిఖితపూర్వక ఉత్తర్వులు జారీ చేయమంటూ ముఖ్యమంత్రి యోగిని సవాలు చేశారు. కాగా, ముందుగా ఒక జిల్లాకే పరిమితం చేసిన ఈ ఉత్తర్వులను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలంటూ యోగి సర్కారు ఆదేశించింది. నిజానికి చట్టప్రకారం ఈ దుకాణాల యజమానులు తమ వివరాలను ప్రదర్శించవలసి ఉంటుంది. కానీ, దానిని ఏ రాష్ట్ర సర్కారూ కఠినంగా అమలు చేయకపోవడంతో ఇదేదో చట్టానికి వ్యతిరేకంగా చేపట్టిన చర్యగా ప్రతిపక్షాలు అభివర్ణిస్తున్నాయి.

# 46 ఏళ్ల తర్వాత జగన్నాథుని రత్న



భక్తులు, ప్రజలు ఎంతో ఉద్విగ్నతతో ఎదురు చూస్తున్న పూరీ జగన్నాథుని ఆలయంలోని రత్న భాండాగారాన్ని 46 ఏళ్ల తర్వాత తెరిచారు. 12వ శతాబ్దంలో నిర్మితమైన పూరీ ఆలయంలోని ఈ భాండాగారాన్ని 46 ఏళ్ల తర్వాత అందులోని విలువైన వస్తువుల లెక్కింపు కోసం జులై 18వ తేదీన తెరిచారు. భాండాగారంలో మరమత్తుల కోసం అందులోని విలువైన వస్తువులను ఆలయంలో తాత్కాలికంగా నిర్మించిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. భాండాగారంలోకి ప్రవేశించిన ఉన్నత స్థాయి బృందంతోపాటుగా గజపతి మహారాజు దివ్యసింఘదేవ్ కూడా ఉన్నారు.

మంచి ముహూర్తం చూసుకుని, ఆలయ ప్రాంగణంలో జగన్నాథునికి ప్రార్థనలు జరిపి దానిని తెరిచారు. 46 ఏళ్ల కిందట దానిని తెరిచినపుడు బహిర్గత భాండాగారంలో ఉన్న విలువైన వస్తువులను మాత్రమే స్ట్రాంగ్ రూమ్‌కి తరలించగలిగారు. 1971లో పురావస్తు శాఖ జగన్నాథ ఆలయాన్ని మరమత్తులు చేసే బాధ్యతలు తీసుకున్న తర్వాత వేరే మరమత్తులు ఏవీ జరిగిన ఆధారాలు లేవు. భాండారాన్ని తెరుస్తున్న సమయంలో ఆలయంలో భక్తుల దర్శనాన్ని నిలిపివేశారు.

అనంతరం జగన్నాథుడు స్వర్ణ అవతారంలో

# తవ్వకాలలో బయటపడిన ప్రాచీన విగ్రహం




ఝార్ఖండ్‌లోని నగర్ పంచాయతీ పరిధిలో ఒక రెండువందల ఏళ్లనాటి ఆలయాన్ని పునరుద్ధరణ కోసం తవ్వుతున్న నేపథ్యంలో ఒక ప్రాచీన విగ్రహం బయటపడింది. ఆలయ పునాదులను తవ్వుతున్న సందర్భంలో బయటపడిన ఈ విగ్రహం నారాయణుడిదా లేక శివపార్వతులదా అనేది ఇంకా తేలలేదు. ఇటీవలే వార్షికోత్సవాలు జరుపుకున్న ఈ ఆలయ పునరుద్ధరణకు పురబ్ షరీరాకు చెందిన ధీరేంద్ర సింగ్ నడుంకట్టాడు. ఆలయ ప్రాంగణంలో భూమిని మట్టం చేసేందుకు తవ్వుతున్న సందర్భంలో ఈ విగ్రహం బయటపడడంతో అందరూ ఉద్విగ్నతకు లోనవుతున్నారు. ఈ విగ్రహం వెయ్యేళ్లనాటిదని పలువురు విశ్వసిస్తుండగా, అధికారికంగా ఎవరూ ఖరారు చేయలేదు. విగ్రహాన్ని ఆలయం లోపల ఉంచి పూజలు, భజనలు నిర్వహిస్తున్నారు. ఏఎస్ఐ ఈ విగ్రహం ఎవరిదో, ఏ కాలం నాటిదో చెప్తుందని ఆలయ పెద్దలు చెపుతున్నారు.

# లండ



ఒక కుటుంబంలో జరిగిన ఘటనకు సంబంధించి సోషల్ వెల్ఫేర్ అధికారులు జోక్యం చేసుకోవడాన్ని సహించలేని ఒక వర్గం లండన్‌లోని లీడ్స్‌లో హింసకు పాల్పడుతోంది. స్థానిక సోషల్ వెల్ఫేర్ అధికారులు ఒక కుటుంబంలోని నలుగురు పిల్లలను ప్రభుత్వ సంరక్షణలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుండడంతో ఆగ్రహించిన ఆ వర్గం హింసాత్మక అల్లర్లు ప్రారంభించింది. అక్కడి పత్రికల కథనం ప్రకారం, వారిలో ఒక బాలుడి తలపగలడంతో, చికిత్స కోసం అతడిని ఆసుపత్రికి తీసు కువెళ్లిన సందర్భంలో అక్కడి వైద్యులు విషయాన్ని సోషల్ వెల్ఫేర్ విభాగానికి తెలియచేశారు. విషయం తెలుసుకొని వచ్చిన అధికారులు ఆ కుటుంబం నుంచి పిల్లలను తీసుకువెడుతుండగా అందుకు స్థానికులు ప్రతిఘటించడమే కాక నిరస నగా వారిపై రాళ్లు రువ్వడంతో అల్లరి ప్రారంభమైంది. సోషల్ వెల్ఫేర్ సిబ్బంది సరైన

# తెరుచుకున్న భాండాగారం




భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం సింహ ద్వారం ఎదురుగా నిలిపిన రథంపై 'సునా బేష'తో (స్వర్ణ వస్త్రధారణ) లక్షలాదిమంది భక్తులకు ఆయన దర్శనమిచ్చారు.

ఈ ఆభరణాలతో వారిని అలంకరించేందుకు అర్చకులకు గంటపైనే పట్టిందట. మొత్తం 208 కిలోల ఆభరణాలను స్వామివారు ధరించినట్టు చెప్తున్నారు. నిపుణుల ప్రకారం ఈ సంప్రదాయం 15వ శతాబ్దంలో ప్రారంభమైంది. రథయాత్రను పూర్తి చేసుకుని మహాప్రభు శ్రీమందిరానికి విచ్చేసిన రోజున ఆయనను వీటితో ఆలంకరిస్తారు. కాగా, రత్న భాండాగారంలో మరొక రహస్య గది ఉందని, కేరళ లోని అనంత పద్మనాభుని ఆలయంలోలాగా దానికి నాగబంధం వేశారనే వదంతులు వచ్చినప్పటికీ, వాటిని ఎవరూ అధికారికంగా ధ్రువీకరించలేదు.

# ...న్‌లోని లీడ్స్‌లో అల్లర్లు

వివరణ ఇవ్వకుండానే పిల్లలను తీసుకువెళుతున్నారని ఆరోపిస్తూ ప్రారంభమైన హంగామా కొద్ది సేపట్లోనే హింసాత్మకంగా మారిపోయింది. విషయం తెలుసుకుని అక్కడకు వచ్చిన పోలీసుల కారును తల్లకిందులు చేసి, ఒక బస్సును అల్లరి మూకలు తగులబెట్టారు. సోషల్ మీడియాలో చక్కర్లు చేస్తున్న వీడియోలలో పదమూడు, పద్నాలుగేళ్ల పిల్లలు కూడా రాళ్లు రువ్వి విధ్వంసానికి పాల్పడుతుండడం కనిపిస్తోంది. కాగా, స్థానికులను బయట తిరుగవద్దని, ధ్వంసమైన ఆస్తులకు నష్టపరిహారం చెల్లిస్తామని స్థానిక అధికారులు హామీ ఇచ్చారు. అయితే, ముస్లిం జనాభా ఇంతై ఇంతింతై అని పెరిగిపోతున్న యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇటువంటి అల్లర్లు రివాజుగా మారుతుండడం శోచనీయం.




# ఇందిర క్యాంటీన్లు మూత

ఉచితాలను అమలు చేయడం అంటే, ఎన్నికల వేళ హామీలు గుప్పించినంత సులభం కాదు. పార్టీ గెలుస్తుందో లేదో అన్న అనుమానంతో గ్యారంటీలు సంధించినంత సులభం కాదు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే కర్ణాటకను చూసి తీర్చుకోవచ్చు. బెంగళూరు నగరంలో ఇందిర క్యాంటిన్లను చాలా అట్టహాసంగా ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం. వీటిని ప్రారంభించి సంవత్సరం కావస్తుండగా హఠాత్తుగా జూలై 17 నుంచి మూసేశారు. ఎందుకూ అంటే బెంగళూరు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లకి రూ. 65 కోట్లు బకాయి పడింది. చెఫ్ టాక్ అనే కంపెనీ ఈ కాంట్రాక్ట్ తీసుకుంది. ఎన్ని విజ్ఞప్తులు చేసినా బెంగళూరు నగరపాలిక సంస్థ నుంచి ఉలుకూ పలుకూ లేదని ఆ కంపెనీ నిర్వాహకులు చెప్పారు. కానీ ఈ వాదనను నగర పాలిక కమిషనర్ తుషార్ గిరినాథ్ త్రోసిపుచ్చారు. అనుకున్న మేరకు పనులు జరగకపోవడం వల్ల మేమే రూ. 65 కోట్లు చెల్లించకుండా నిలిపివేశామని, ఒక కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించారని ఆయన చెప్పారు. ఏడేళ్ల క్రితం సిద్ధరామయ్యే వీటిని ప్రారంభించారు. ఐదేళ్లు బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు ఇవి మాయమయ్యాయి. మళ్లీ సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యాక తెరిచారు. మొన్న మార్చి మాసంలో బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గర ఒక క్యాంటిన్‌ను ప్రారంభించినప్పుడు సిద్ధరామయ్య మరొక 188 క్యాంటీన్లు తెరుస్తామని హామీ ఇవ్వడం విశేషం.

# తీరప్రాంత భద్రతలో మేటిగా భారత నావికాదళం

ఒమన్ తీరంలో మునిగిపోతున్న చమురు రవాణా ఓడ నుంచి 8మంది భారతీయులు సహా ఒక శ్రీలంకన్ సిబ్బందిని భారతీయ యుద్ధనౌక ఐఎన్ఎస్ తేజ్ కాపాడింది. ఎంవి ఫాల్కన్ ప్రెస్టీజ్ ఓడకు చెందిన 9మంది సిబ్బందిని సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లలో భాగంగా కనుగొని కాపాడినట్టు భారతీయ నావికాదళ ప్రతినిధి వెల్లడించారు. వాస్తవానికి, సముద్ర గస్తీలోనూ, సహాయక, రక్షణ చర్యలలోనూ భారతీయ నావికాదళం తన సత్తాను నిరూపించుకుంటోంది. హూతీ సముద్ర దొంగల బారినపడి కానీ, మునిగిపోతూ కానీ ఒక్క కేక వేయగానే భారతీయ నౌకలు ఆ ప్రదేశాన్ని చేరుకొని బాధితులను కాపాడుతున్నాయి. తాజాగా, ఒమన్‌లోని రస్‌మద్రకకు వాయువ్యతీరంలో 25 నాటికల్ మైళ్ల దూరంలో ఎంవి ఫాల్కన్ ఒక పక్కకు ఒరిగిపోయిన నేపథ్యంలో ఒమన్ అధికారులతో కలిసి అందులో సిబ్బందిని కాపాడే బాధ్యతలు చేపట్టింది. ఎంవిలో మొత్తం 13మంది భారతీయులు, ముగ్గురు శ్రీలంక జాతీయులతో సహా 16మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో మొత్తం తొమ్మిదిమందిని కాపాడినా, వాతావరణ పరిస్థితుల కారణంగా మిగిలినవారి పరిస్థితి తెలియరావడంలేదు. కానీ, వారిని కూడా కాపాడే దిశగా తేజ్ ప్రయత్నాలు సాగిస్తోంది.






# నలుగురు విద్యార్థులు షరియా తెచ్చారు

స్పెయిన్ ఒకప్పుడు క్రైస్తవ దేశం. తరువాత ముస్లిం దేశమైంది. మళ్లీ ఒంటిమీద కాస్త స్పృహ ఉన్న క్రైస్తవులు ముస్లింలను తరిమి క్రైస్తవ దేశంగా మార్చుకున్నారు. ముస్లిం వ్యవహారాల ఎక్కడైనా ఒకటే. ఎడారిలో షేక్, ఒంటె కథ అనుభవమే. ఆ వర్గం వారు ఇద్దరే ఉంటే, సెక్యులరిజం గురించి ఊదరగొడతారు. నలుగురు అయిన తరువాత షరియా అమలు చేయాల్సిందే అంటారు. ఇప్పుడు జర్మనీలో జరిగింది ఇదే. జర్మనీలో దుసాల్డోర్ఫ్ దగ్గరి నెయూస్ అనే చోట ఉన్న ఒక పాఠశాలలో జరిగిన ఉదంతం నిజంగా మొత్తం ప్రపంచం గమనించ వలసిందే. అది జర్మనీని కుదిపేసింది. కేవలం నలుగురు ముస్లిం విద్యార్థులు మిగిలిన విద్యార్థులనే కాదు, ఉపాధ్యాయులను కూడా ఇస్లామిక్ సూత్రాలు తుచ తప్పకుండా అనుసరించే విధంగా చేయగలి గారు. ఈ నలుగురిని వ్యతిరేకిస్తే ఎలాంటి పరిణా మాలు ఎదురవుతాయోనని మాత్రమే చాలామంది తలొగ్గి ఆ నలుగురి మాట ఔదలదాల్చారు. కొందరు అమాయక విద్యార్థులు మతమే మారిపోయారు. ఒక సంవత్సరం పాటు ఆ పాఠశాల వరకు షరియాను అమలు చేయడానికి చాలా ప్రయత్నం చేశారు. విద్యార్థులంతా ప్రార్థన చేయవలసిన సమయాన్ని నిర్ణయించారు. అందుకోసం స్థలం కావాలని కోరారు. అంతేనా, బాలికలు, వనితలు విద్యార్థులతో పాటు పురుషులతో నేరుగా మాట్లాడడానికి వీల్లేదని ప్రకటించారు. తరగతి గదులలో అబ్బాయిలు ముందు కూర్చోవాలన్నారు. బాలికల స్థానం వెనకేనని చూపించారు. మొత్తానికి ఇదంతా పోలీసుల దృష్టికి వెళ్లింది. జర్మనీ పోలీసులు కూడా తెలుగు సినిమా పోలీసుల మాదిరిగానే ఆఖరున ఈలలు వేస్తూ వచ్చారు. ఈ మతోన్మాదం మీద దర్యాప్తు ప్రారంభించారు. నార్త్రైన్ వెస్ట్ఫేలియా మంత్రి అక్కడి విద్యార్థులందరి తల్లిదండ్రులను పిలిపించాడు. దేశంలో జరిగిపోతున్న ఇస్లామీకరణ పట్ల కాస్త మెలకువగా ఉండాలని ఉపాధ్యాయులకి, ఇతర యువతరానికి ఆయన పిలుపునిచ్చాడు. జర్మనీలో ఇస్లాం మతోన్మాదం ఎంత స్థాయికి చేరకుంటే, దాని ప్రభావం చూపకపోతే నలుగురు విద్యార్థులు ఇంతకు తెగించగలరు?

# ఆ హిందూ బాలిక ఏమైంది?



ఆగస్ట్ 19,2021న ఆ బాలిక కనిపించకుండా పోయింది. ఇప్పటికి కూడా ఆచూకీ లేదు. ఇది పాకిస్తాన్‌లో జరిగింది. ఆ బాలిక తల్లిదండ్రులు రాజ్‌కుమార్ పాల్, వీణాకుమారి సహా వందలాది మంది జూలై 19న తమ చిన్నారి ఏమైందో చెప్పా లంటూ కరాచీ నగరంలో నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. నా బాలిక ప్రియాకుమారి. కనిపించకుండా పోయే నాటికి ఆ బాలిక వయసు ఏడేళ్లు. అదే రోజున ఆమె మొహర్రం ఉత్సవంలో అతిథులకి పానీయాలు అందిస్తుండగానే హఠాత్తుగా కనిపించకుండా పోయింది. ఇదంతా సంగ్రార్ అనే చోట (సింధ్ ప్రాంతం) జరిగింది. మూడేళ్ల తరువాత అధికారులు మళ్లీ అదే హామీ ఇచ్చారు. వెతుకుతున్నాం, కొన్ని శాఖలను కలిపి కూడా బాలిక కోసం వెతుకుతున్నాం ఇంతే జవాబు. ఈ హామీ పడేసిన వారు సింధ్ హోం మంత్రి జియా లాంగ్రోవ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ జావెద్ ఓఢా. దీనితో మూడేళ్ల తరువాత కూడా ప్రియాకుమారి అదృశ్యం గురించి ఒక్క ఆధారం కూడా సంపాదించ లేక పోయామని ఆ పెద్ద పోలీసు చెప్పిన తరువాత చేసేదేముంది? అసలే పాకిస్తాన్‌లో హిందువులు నిరంతరం భయంతో వణికిపోతూ ఉంటారు. ఎందుకంటే బాలికలకే కాదు, యువతు లకూ, వివాహితులకూ కూడా అక్కడ రక్షణ లేదు. హిందూ స్త్రీలను అపహరించుకుపోవడం చాలా ప్రాంతాలలో సర్వసాధారణం. ఇలా అపహరించుకు పోయిన వారిని మతం మారుస్తారనీ, తరువాత వృద్ధులకు ఇచ్చి కట్టబెడతారని హిందూ సంఘాలు చెబుతున్నాయి. ప్రియాకుమారి తల్లి దండ్రులారా! మీరు ప్రపంచం దద్దరిల్లేటట్టు విలపించినా ప్రపంచంలో ఉన్న ఉదారవాదులు, సెక్యులరిస్టులు స్పందించరు. మహిళా సంఘాలు, ఫెమినిస్టులు ఇటు చూడరు కూడా. ఇలా చేసే హక్కు ముస్లింలకు ముస్లిం దేశాలకు ఉందని వారి నమ్మకం. ఇది చాలాసార్లు రుజువైంది.

# కుక్క తోక వంకరే

సొంత ఇంట్లో ఎంత గందరగోళం జరుగు తున్నా అమెరికా దృష్టి మాత్రం భారత్ నుంచి తొలగలేదు. స్థిరంగా ఎదుగుతున్న భారతదేశాన్ని తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవాలన్న కోరికతో అమెరికా యత్నాలు చేస్తూనే ఉన్నట్టు కనిపిస్తోంది. ఇటీవలే భారత్‌కు అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి మణిపూర్‌లో హింసపై భారత ప్రభుత్వంపై విమర్శలను కురిపించడమే కాదు, ప్రధాని మోదీ రష్యా పర్యటన పాశ్చాత్య దేశాలతో సంబంధాలను దెబ్బతీస్తుందని బెదిరించడం గుర్తుండే ఉంటుంది. ముఖ్యంగా భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానంతో అంతర్జాతీయంగా చేసుకుంటున్న ఒప్పందాలు, సత్సంబంధాలు దానికి మింగుడు పడడం లేదు. అందుకే, భారత్‌లో ఏదో ఒకరకమైన అలజడి సృష్టించేందుకు నిర్ణయించుకున్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే, మోదీ ద్వేషులు, వామపక్ష వాదులుగా ముద్రపడ్డ 'సోషల్ మీడియా ఇన్ఫ్లూ యెన్సర్లు, కంటెంట్ క్రియేటర్స్' ఇంకెంత బాగా దుష్ప్రచారం చేయవచ్చో బోధించేందుకు ప్రముఖ యూట్యూబర్ దేశ్‌భక్త్ ఆకాశ బెనర్జీ చిత్రాన్ని వారి కరపత్రంలో ప్రచురించడం ద్వారా తన అజెండా ఏమిటో చెప్పకనే చెప్పింది.

అసలు అమెరికా రాయబార కార్యాలయానికి భారతీయులలో క్రియాశీలక పౌరసత్వాన్ని ప్రోత్స హించాల్సిన అవసరమేమిటనే ప్రశ్న తలెత్తడం సహజమే. భారతదేశ అంతర్గత వ్యవహారాలలో ప్రజాభిప్రాయాన్ని మలచడంలో పాత్ర వహించాలను కుంటోందా? నిస్సందేహంగా ఈ ప్రయత్నం మోదీ ప్రభుత్వానికి అత్యవసరమైన సోషల్ మీడియాను, భారతీయ కంటెంట్ సృష్టికర్తలను ఉపయోగించుకొని భారత రాజకీయాలను ప్రభావితం చేసే యత్నంలా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్న మాటలు అసత్యంలా అనిపించడం లేదు. ★

# టెన్నిస్ 'హాల్ ఆఫ్ ఫేమ్'లో ఇద్దరూ ఇద్దరే!



**భారత టెన్నిస్ ఖ్యాతి ఎవరెస్టు ఎత్తుకు చేరింది. వేర్వేరు తరాలకు చెందిన ఇద్దరు భారత టెన్నిస్ దిగ్గజాలకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ టెన్నిస్ 'హాల్ ఆఫ్ ఫేమ్'లో చోటు లభించింది. రాయల్ గేమ్ టెన్నిస్‌లో భారత దిగ్గజ ఆటగాళ్ళు విజయ్ అమృత్ రాజ్, లియాండర్ పేస్ రిటైర్మెంట్ తరువాతా దేశానికి ఖ్యాతి తెచ్చారు. ఆసియా ఖండంలోనే ఈ అసాధారణ ఖ్యాతి సాధించిన ఏకైక, తొలి దేశంగా భారత్‌ను నిలిపారు.**

టెన్నిస్ క్రీడకు దశాబ్దాలుగా పలు విధాలుగా విశిష్ట సేవలు అందించిన క్రీడాకారులను అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య' హాల్ ఆఫ్ ఫేమ్' పురస్కారాలతో గౌరవిస్తూ వస్తోంది. ఈ విశిష్ట గౌరవాన్ని భరతమాత ముద్దుబిడ్డలు విజయ్ అమృత్ రాజ్,లియాండర్ పేస్ సాధించారు.అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యలో 200కు పైగా దేశాలకు సభ్యత్వం ఉన్నా ఇప్పటి వరకూ కేవలం 28 దేశాలకు చెందిన క్రీడాకారులకు మాత్రమే ఈ గౌరవం దక్కింది. లియాండర్ పేస్, విజయ్ అమృత్ రాజ్‌ల అసాధారణ ప్రతిభ, అంకితభావంతో ఈ పురస్కారం పొందిన 28వ దేశంగా, ఆసియా ఖండంలో మొట్టమొదటి దేశంగా భారత్ నిలిచింది.

ఈ ఆటగాళ్లకు ముందు 27 దేశాలకు చెందిన 264 మంది హాల్ ఆఫ్ ఫేమ్ గౌరవ పురస్కారాలను అందుకున్నారు. అసాధారణ నైపుణ్యం, అసమాన వ్యాఖ్యానంతో, పాత్రికేయం ద్వారాను, టెన్నిస్ అభివృద్ధికి పలు విధాలుగా పాటు పడిన వారికి వేర్వేరు విభాగాల కింద ఈ పురస్కారాన్ని అందిస్తూ వస్తున్నారు. 2024 ఏడాదికి మన ఇద్దరు క్రీడాకారులతో పాటు ఇంగ్లండ్‌కు చెందిన విఖ్యాత టెన్నిస్ పాత్రికేయుడు రిచర్డ్ ఇవాన్స్ అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య సత్కరించింది.




**కృష్ణారావు చొప్పరపు**

సీనియర్ జర్నలిస్ట్, 84668 64969


### 1970 సూపర్ స్టార్ విజయ్ అమృత్ రాజ్...

1970 దశకంలో భారత టెన్నిస్ సూపర్ స్టార్‌గా వెలుగొందిన విజయ్ అమృత్ రాజ్ గురించి నేటితరానికి తెలిసింది అంతంత మాత్రమే. ప్రపంచ టెన్నిస్ గ్రేట్లు జిమ్మీ కానర్స్, జోర్న్ బోర్గ్‌లతో సమానంగా గుర్తింపు పొందిన విజయ్ తన సోదరుడు ఆనంద్ అమృత్ రాజ్‌తో కలసి భారత టెన్నిస్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశాడు. ఇరవై మూడళ్లపాటు (1970-93) అంతర్జాతీయ టెన్నిస్ లో కొనసాగిన విజయ్ 15 ఏటీపీ సింగిల్స్ టైటిల్స్ సాధించగా, 399 మ్యాచ్‌లు ఆడిన రికార్డు ఉంది. ప్రపంచ 18వ ర్యాంక్‌లో నిలిచిన ఆయన ప్రతిభతో భారత్ 1974, 1987 డేవిస్ కప్ టోర్నీల ఫైనల్స్ చేరడంతో పాటు రన్నరప్ స్థానాలు సాధించగలిగింది.

రిటైర్మెంట్ తరువాత గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీల వ్యాఖ్యాతగా గుర్తింపు పొందిన విజయ్‌కు జేమ్స్ బాండ్, స్టార్ ట్రెక్ సిరీస్‌ల్లో నటించిన ఘనత కూడా ఉంది.డబ్లుటిఏ, ఏటీపీ లకు తనవంతుగా పలు చిరస్మరణీయ సేవలు అందించిన ఆయనను అంతర్జాతీయ టెన్నిస్ సంఘం.. హాల్ ఆఫ్ ఫేమ్ పురస్కారంతో సత్కరించింది. ఈ గుర్తింపు, సత్కారంతో తన జన్మధన్యమైందని 70 సంవత్సరాల విజయ్ పొంగిపోతూ చెప్పాడు.

### గురువు సరసన శిష్యుడు ...

విజయ్ అమృత్ రాజ్ నెలకొల్పిన శిక్షణ సంస్థ ద్వారా వెలుగులోకి వచ్చిన లియాండర్ పేస్‌కు సైతం 'హాల్ ఆఫ్ ఫేమ్' గౌరవం దక్కింది. దేశం తరపున ఏడు ఒలింపిక్స్‌లో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. డేవిస్ కప్ టోర్నీలలో భారత్‌కు ఘనవిజయాలు అందించడమే కాకుండా డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ గ్రాండ్ స్లామ్ ట్రోఫీలు సాధించిన అరుదైన రికార్డు కూడా ఉంది.

51 సంవత్సరాల వయసులో ఈ గౌరవం దక్కడం గర్వకారణమంటూ పేస్ మురిసిపోతున్నాడు. చిన్నవయసులోనే టెన్నిస్‌లో అడుగుపెట్టి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకొన్న పేస్ రెండు దశాబ్దాల పాటు భారత టెన్నిస్‌కు చిరునామాగా నిలిచాడు.

తన కెరియర్ లో 18 గ్రాండ్ స్లామ్ డబుల్స్ టైటిల్స్ సాధించిన లియాండర్ పేస్ రికార్డుస్థాయిలో ఏడుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొనడమే కాదు.. పురుషుల సింగిల్స్‌లో కాంస్య విజేతగా నిలిచాడు.

### మూడుదశాబ్దాల ఆటకు గుర్తింపుగా...

భారత, ప్రపంచ టెన్నిస్‌కు లియాండర్ పేస్ 30 సంవత్సరాలపాటు చేసిన సేవ గురించి ఎంత చెప్పుకొన్నా అదితక్కువే అవుతుంది. ఇప్పటి వరకూ తన జీవితంలో మూడొంతుల సమయాన్ని టెన్నిస్ కోసమే వెచ్చించాడు. పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్ లో 37 వారాలపాటు ప్రపంచ నంబర్ వన్ ర్యాంకు ఆటగాడిగా, 462 వారాలపాటు ఏటీపీ డబుల్స్ టాప్ -10 జాబితాలో కొనసాగాడు.డబుల్స్ విభాగంలో 55 టైటిల్స్ గెలుచుకొన్నాడు. ఇందులో 18 గ్రాండ్ స్లామ్ డబుల్స్ టైటిల్స్ సైతం ఉండటం విశేషం.

ఇక..డేవిస్ కప్ చరిత్రలో 45 డబుల్స్ మ్యాచ్‌లతో సహా 57 మ్యాచ్ ల్లో పాల్గొన్నాడు. 1996 అట్లాంటా ఒలింపిక్స్ సింగిల్స్ లో కాంస్య పతకం సాధించిన భారత తొలి, ఏకైక ప్లేయర్ గా నిలిచాడు. అత్యధిక మిక్సిడ్ డబుల్స్ టైటిల్స్ సాధించిన రికార్డును దిగ్గజ ప్లేయర్ మార్టీనా నవ్రతిలోవాతో

# ఒలింపిక్స్ హాకీలో భారత్‌కు 'స్వర్ణ యోగం' పట్టేనా?



ఒలింపిక్స్ హాకీలో భారత్‌కు ఘనమైన చరిత్రే ఉంది. ఎనిమిది స్వర్ణపతకాలు సాధించిన ఏకైక దేశం భారత్ మాత్రమే. 1980లో చివరిసారిగా బంగారు పతకం సాధించిన భారత్ 44 ఏళ్ల విరామం తరువాత స్వర్ణానికి గురిపెట్టింది. పారిస్ వేదికగా 2024 ఒలింపిక్స్ లో భారత్ టైటిల్ వేటకు దిగింది. గత ఒలింపిక్స్ లో సాధించిన కాంస్యాన్ని ఈసారి స్వర్ణంగా మార్చుకోడానికి తహతహలాడుతోంది....

పారిస్ వేదికగా 2024 ఒలింపిక్స్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 117 మంది అథ్లెట్లతో 16 క్రీడాంశాలలో భారత్ పతకాలవేట మొదలు పెట్టింది. పురుషుల హాకీలో 7వ ర్యాంక్ జట్టుగా భారత్ బరిలో నిలిచింది. గత ఒలింపిక్స్ లో కాంస్య సాధించగా, ప్రస్తుత ఒలింపిక్స్‌లో స్వర్ణకాంతి తీసుకురావాలని ఉవ్విళ్లూరుతోంది. గ్రూపు-ఏ లీగ్ లో న్యూజిలాండ్, అర్జెంటీనా, ఐర్లాండ్, బెల్జియం, ఆస్ట్రేలియా లాంటి మేటిజట్లతో తలపడనుంది. గ్రూపు మొదటి రెండుజట్లలో ఒకటిగా నిలిస్తేనే మెడల్ రౌండ్ చేరే అవకాశం ఉంది.

**1928 నుంచి 2020 వరకూ....**

1928 ఆమ్ స్టర్ డామ్ ఒలింపిక్స్ నుంచి 1980 మాస్కో ఒలింపిక్స్ వరకూ ఎనిమిది స్వర్ణ పతకాలు సాధించిన భారత్ ఆ తర్వాత నుంచి మరో పతకం కోసం 41 సంవత్సరాలపాటు వేచి చూడాల్సి వచ్చింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం ద్వారా ప్రపంచ హాకీలో తన అస్థిత్వాన్ని చాటుకో గలిగింది. ఒలింపిక్స్‌లో భారత్ సాధించిన మొత్తం 12 పతకాలలో 8 స్వర్ణ, ఒక రజత, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి.

**ఒలింపిక్స్ లో అత్యధిక విజయాలజట్టుగా..**

ఒలింపిక్స్ చరిత్రలో అత్యధిక బంగారు పతకాలు సాధించడంలో మాత్రమే కాదు..అత్యధిక విజయాలు సాధించిన జట్టుగానూ భారత్ ప్రపంచ రికార్డు నెలకొల్పింది. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతకం పోరు వరకూ 134 మ్యాచ్‌లు ఆడిన భారత్ 83 విజయాలతో అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచింది. 1928- 1960 మధ్యకాలంలో వరుసగా ఆరు స్వర్ణాలు సాధించిన ఘనత కూడా భారత్ కే దక్కుతుంది.

**ఇదీ భారత్ పతకాల లెక్క....**

స్వాతంత్ర్యానికి పూర్వమే భారత హాకీజట్టు 1928 ఆమ్ స్టర్ డామ్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకంతో బోణీ కొట్టింది. 1932 లాస్ ఏంజెలెస్, 1936 బెర్లిన్, 1948 లండన్, 1952 హెల్సింకీ, 1956 మెల్బోర్న్ ఒలింపిక్స్ వరకూ వరుసగా ఆరు బంగారు పతకాలు సాధించింది. 1960 ఒలింపిక్స్ లో రజతం మాత్రమే సాధించిన భారత్ తిరిగి 1964 టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించగలిగింది. 1968 మెక్సికో, 1972 మ్యూనిచ్ గేమ్స్‌లో కాంస్య పతకాల స్థాయికి పడిపోయిన భారత్ ఆ తర్వాత 1980 మాస్కో ఒలింపిక్స్‌లో చివరిసారిగా స్వర్ణం సాధించింది. ఆ తర్వాత మరో పతకం కోసం 2020 టోక్యో ఒలింపిక్స్ వరకూ వేచిచూడాల్సి వచ్చింది. 1980 మాస్కో ఒలింపిక్స్ లో 11వ పతకం నెగ్గిన భారత్ 12వ పతకం కోసం 2020 టోక్యో గేమ్స్ వరకూ నిరీక్షించాల్సి వచ్చింది.

**13వ పతకం అంత తేలికకాదు.....**

టోక్యో ఒలింపిక్స్‌లో సాధించిన కాంస్య పతకాన్ని ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ లో నిలుపుకోడం భారత్‌కు అంత తేలికకాదు. పెనాల్టీ కార్నర్ స్పెషలిస్ట్ హర్మన్ ప్రీత్ సింగ్ నాయకుడిగా..మన్ ప్రీత్ సింగ్, పీఆర్ శ్రీజేష్ లాంటి దిగ్గజ ఆటగాళ్లతో కూడిన భారత జట్టులో ఐదుగురు యువక్రీడాకారులు ఉన్నారు. గత ఒలింపిక్స్ జట్టులోని 11 మంది ఆటగాళ్లు పారిస్ ఒలింపిక్స్ జట్టులోనూ చోటు సంపాదించ గలిగారు.

ఆసియా చాంపియన్స్ ట్రోఫీ, హాంగ్జు ఆసియా క్రీడల బంగారు పతకాలు సాధించిన భారత్.. ఒలింపిక్స్ లో సైతం బంగారు వేటకు దిగుతోంది. డిఫెండింగ్ చాంపియన్ బెల్జియం, మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా, 2016 ఒలింపిక్ విజేత అర్జెంటీనా, న్యూజిలాండ్ లాంటి జట్లను అధిగమించగలిగితేనే భారత్ సెమీఫైనల్స్ నాకౌట్ రౌండ్ చేరే అవకాశం ఉంది. లీగ్ దశ తొలిరౌండ్ మ్యాచ్ నుంచి ఫైనల్ వరకూ స్థాయికి మించి, అసాధారణ రీతిలో పోరాడగలిగితేనే బంగారు పతకం గెలుచుకొనే అవకాశం ఉంటుంది.

హర్మన్ ప్రీత్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టులోని ఇతర ఆటగాళ్లలో జర్మన్ ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, సుమిత్, సంజయ్, రాజ్ కుమార్ పాల్, షంషేర్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, హార్దిక్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, అభిషేక్, సుఖ్ జీత్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ, మన్ దీప్ సింగ్, గుర్జంత్ సింగ్, నీలకంఠ్ శర్మ, జుగ్ రాజ్ సింగ్, కృష్ణ బహదూర్ పాఠక్ ఉన్నారు. జాతీయక్రీడ హాకీలో భారత్ 9వసారి బంగారు పతకాన్ని అందుకోవాలని 140 కోట్ల భారత అభిమానులు కోరుకొంటున్నారు. చక్ దే ఇండియా అంటూ వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారు. ★

కలసి పంచుకొన్నాడు. పేస్ సాధించిన మొత్తం 18 గ్రాండ్ స్లామ్ ట్రోఫీలలో 10 మిక్సిడ్ డబుల్స్, 8 డబుల్స్ టైటిల్స్ మాత్రమే ఉన్నాయి.

భారత టెన్నిస్ కు చేసిన సేవలకు గుర్తింపుగా దక్కిన గౌరవాన్ని వందకోట్లకు పైబడిన భారతీయులకు లభించిన పురస్కారంగా భావిస్తున్నట్లు లియాండర్ ప్రకటించాడు. మధుర భాషణ, లోతైన విశ్లేషణలతో కూడిన కమ్మటి వ్యాఖ్యానంలో విజయ్ తనకు తానే సాటి. వయసు మీరుతున్నా తన వ్యాఖ్యాన శైలిలో ఏడాది ఏడాదికీ యవ్వనాన్ని, సొగసును పెంచుకొంటూ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది టెన్నిస్ అభిమానులను సమ్మోహన పరుస్తూ వస్తున్నారు.

**45 దేశాల నుంచి ఇద్దరే ఇద్దరు..**

ఆసియాఖండంలో 45కు పైగా దేశాలకు చెందిన క్రీడాకారులు టెన్నిస్ ఆడుతూ ఉంటే కేవలం భారత్ కు చెందిన ఇద్దరు క్రీడాకారులకు మాత్రమే 'హాల్ ఆఫ్ ఫేమ్' పురస్కారం దక్కడం భరతజాతి ఘనతగా మిగిలిపోతుంది. చైనా, జపాన్, కొరియా లాంటి మేటి దేశాల క్రీడాకారులు సాధించలేనిది ఇద్దరు భారత క్రీడాకారులు సాధించడం అపూర్వమే కాదు.. అసాధారణం కూడా. ఇంతకు ముందే హాల్ ఆఫ్ ఫేమ్ గౌరవం పొందిన ప్రపంచ మేటి క్రీడాకారులలో మార్టీనా నవ్రతిలోవా, కిమ్ క్లిస్టర్స్, జాన్ మెకెన్రో, జోర్న్ బోర్గ్, మార్టీనా హింగిస్ ఉన్నారు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్‌కు ఎంత గౌరవం, గుర్తింపో...భారత టెన్నిస్‌లో విజయ్, లియాండర్ పేస్ లదీ అదేస్థాయి. విజయ్, పేస్ లాంటి ఆటగాళ్ల కోసం భారత టెన్నిస్ ఎంతకాలం వేచిచూడాలో మరి.! ★



# తిల (కా) లోదిలారు

ఒకప్పుడు
రూపాయి కాసంత
పరిమాణం నాది
కనుబొమల మధ్య
కాంతులీనుతూ
తేరి చూడగానే
హుందాతనం ఉట్టిపడుతూ
కళలొలికే మోముపై
చూపును కట్టిపడేస్తూ
అతివ సౌందర్యానికే
ఆభరణమై
విరాజిల్లినదాన్ని
అందం కోసం
దిద్దుకునే తిలకాన్నై
భక్తితో అద్దుకునే
పవిత్రమైన కుంకుమనై
సౌభాగ్య చిహ్నంగా
పాపట సింధూరాన్నై
భారతీయ మహిళ
ప్రత్యేకతను
ప్రపంచానికి చాటినదాన్ని
పేరంటం పిలుపులకు
నాదే పెద్దపీట
అమ్మవారి అర్చనకు
నా అరుణిమ అంకితం
అటువంటి నేను నేడు
ఆధునికత పేరుతో
కుంకుమ భరిణను వదిలి
తిలకం సీసాను వీడి
బొట్టుబిళ్లగా
రూపాంతరం చెందాను
రూపాయి కాసంత
నా రూపం కాస్తా
మొదట్లో
నయాపైసాగా
ఆ తరువాత కందిగింజంతగా
ఇక ఇప్పుడు ఆవగింజంతగా
అయిపోయింది
పెళ్లయిన కూతుర్ని
నుదుట బొట్టేదమ్మా
అని మందలించే తల్లుల్ని
నీదంతా చాదస్తమంటూ
విసుక్కునే కూతుళ్లను చూస్తున్నాను
బొట్టుపెట్టుకోమ్మా అని
కోడలికి చెప్పే అధికారాన్నే కోల్పోయిన
అత్తలను సానుభూతితో చూస్తున్నాను
మనవరాలి ముఖాన
అకేషనల్‌గా అలంకరించే
నలుసంత నన్ను
కళ్లు చిట్లించి వెతుక్కునే బామ్మలను
జాలిగా చూస్తున్నాను
మహిళల హక్కులు
స్వేచ్ఛ అనే పోరాటాలకు
నేనేం అడ్డమయ్యానని
నన్ను తుడిచేస్తున్నారో
నన్ను సంకుచితం చేస్తున్నారో
అర్థమవక చస్తున్నాను
భర్తపోయినా నన్ను
ధరించవచ్చునని
ఎదురుతిరిగిన నాడు
అది అతివల ఆత్మగౌరవమని
ఆనందించానేగానీ
నిలువనని నిరాకరించలేదే!
ఎందుకు నాపై
వీళ్లకింత చిన్నచూపు?
ఉన్నంతకాలం నన్ను
నిర్లక్ష్యం చేస్తూ
వద్దనగానే హఠాత్తుగా
నాపై అంత మక్కువ ఏమిటో!
ఆధునికత అనే ప్రవాహవేగంలో
కొట్టుకుపోతున్న వేళ
నేటికిక
నా ఉనికే
ప్రశ్నార్థకమైపోగా
ఇప్పుడు ఎక్కడో
ఏ పెద్ద ముత్తయిదువ
నుదుటిమీదో
కళ్లనిండుగా కనిపిస్తున్న
నన్ను నేను
కళ్లారా చూసుకుంటూ
తిలోదకాలు
వదులుకున్న నా ఆశలు
మళ్లీ చిగురిస్తుండగా
ఇంకొంత కాలం
కొన ఊపిరితో నైనా
ఉండగలననే
నమ్మకంతో
జీవిస్తున్న
కుంకుమ రేఖను నేను. ★



సింహాద్రి జ్యోతిర్మయి
నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,
ఒంగోలు

# బాల జాగృతి

## తెలుసుకుందాం

## జగన్నాథ ఆలయం - గుణుపూర్



ఒడిశాలోని ప్రముఖ ఆలయాల్లో గుణుపూర్ జగన్నాథ ఆలయం కూడా ఒకటి. ఇది గుణుపూర్ పట్టణానికి తూర్పు చివరన, శబర శ్రీక్షేత్రం నుండి 180 కి.మీ దూరంలో ఉంది. జగన్నాథస్వామి , బలభద్రుడు, సుభద్రలు ఆలయంలోని ప్రధాన దేవీదేవతలు. జైపూర్ మహారాజు విక్రమదేవ్ దీనిని 100 సంవత్సరాల క్రితం నిర్మించారు. ప్రస్తుత ఆలయం 1997లో నిర్మించినది. పురాతన నిర్మాణం దీని పక్కనే ఉంది.

## కథ | మొక్కై వంగనిది మానై వంగునా?



ఒకానొక గ్రామంలో మంగమ్మ తన 8 ఏళ్ల కుమారుడితో నివసిస్తోంది.

ఒకరోజు ఆ పిల్లవాడు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు దారిలో తోటలో మామిడి పళ్లు కనిపించాయి.

వాటిని తీసుకుని ఇంటికి వెళ్లి తన అమ్మగారికి చూపించాడు. ఎక్కడివి అని అడిగితే తోటలో నుంచి తీసుకొచ్చానమ్మా అని జవాబిచ్చాడు.

దానికి మంగమ్మ చిన్న పిల్లాడు కదా తెలియక చేశాడని ఏమాత్రం మందలించలేదు.

కొన్ని రోజులకు జామ పండ్లు దొంగతనం చేస్తుండగా తోట పాలేరు చూసి మంగమ్మతో చెప్పాడు.

## పద్యము

**ఆజ్ఞ యొనర్చెడి వృత్తుల**
**లో జ్ఞానము గలిగి మెలఁగు లోకులు మెచ్చన్,**
**బ్రాజ్ఞతను గలిగి యున్నన్,**
**బ్రాజ్ఞులలోఁబ్రాజ్ఞుడవుగ ప్రబలు కుమారా!**

భావం : ఓ కుమారా! ఇతరులకు ఉత్తర్వు చేయునట్టి పనులలో వివేకము కలిగి నడుచుకొనుము. లోకమునందలి వారెల్లరునూ మెచ్చుకొనునట్లుగా వివేకము కలిగి యుండిన యెడల నిన్ను బుద్ధిమంతులగు వారిలో బుద్ధిమంతుడువుగ ఎంచుతారు.

## శ్లోకము

**కృషితో నాస్తి దుర్భిక్షం**
**జపతో నాస్తి పాతకమ్**
**మౌనేన కలహో నాస్తి**
**నాస్తి జాగరతో భయమ్**

భావం : కృషి వలన కరవు నశిస్తుంది. జపంతో పాప పరిహారమవుతుంది. మౌనంతో కలహాలు రావు. జాగ్రత్త వల్ల భయం ఉండవు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఐ డేర్ | కలాం |
| గోల్డెన్ గర్ల్ | సునీల్ గవాస్కర్ |
| వింగ్స్ ఆఫ్ ఫైర్ | పీటీ ఉష |
| సన్నీడేస్ | అద్వానీ |
| మై కంట్రీ మై లైఫ్ | కిరణ్ బేడీ |

సమాధానాలు : ఐ డేర్–కిరణ్ బేడీ; గోల్డెన్ గర్ల్–పీటీ ఉష; వింగ్స్ ఆఫ్ ఫైర్–కలాం; సన్నీడేస్–సునీల్ గవాస్కర్; మై కంట్రీ మై లైఫ్–అద్వానీ.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### పర్వతి గిరి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు పర్వతి గిరి 1926 జనవరి 19న ఒడిశాలో జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఒడిశాకు చెందిన మహిళా ఉద్యమకారుల్లో కీలక పాత్ర పోషించారు. మహాత్మా గాంధీ "క్విట్ ఇండియా" ఉద్యమానికి పిలుపునిచ్చినప్పుడు పర్వతి గిరి ముందు వరుసలో ఉండి పోరాడారు. ఉద్యమంలో భాగంగా అరెస్ట్ కూడా అయ్యారు. స్వాతంత్ర్యం తరువాత ఆమె చేసిన సామాజిక సేవలకు గానూ ఆమెను అందరూ ఒడిశా మదర్ థెరిసా అని కొనియాడారు. 1995 ఆగస్టు17న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అత్యున్నత సినీరంగ అవార్డు ఏది?
2. క్వీన్ ఆఫ్ మౌంటెన్స్ అని ఏ పట్టణాన్ని అంటారు?
3. విద్యాహక్కు చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

సమాధానాలు : 1. ఆస్కార్ అవార్డు; 2. ముస్సోరి; 3. 2010 ఏప్రిల్ 1.

దానికి మంగమ్మ నా కొడుకు అలాంటి పనులు చేయడు.. నువ్వు ఎవరిని చూసి ఎవరనుకున్నావు? అని పాలేరును తిట్టి పంపించేసింది.



అది చూసిన కొడుకు.. తను ఏ తప్పు చేయలేదని అనుకున్నాడు.

తల్లి కూడా వాడు పెద్దయ్యాక తెలుసుకుంటాడులే అనుకోని తప్పులని సరిదిద్దలేదు.

పెద్దవాడయ్యాడు, దొంగతనాలు చేయడం పెరిగింది. తన స్నేహితుల డబ్బులు, వస్తువులు దొంగతనం చెయ్యడం మొదలు పెట్టాడు.

ఇలా ఉండగా ఒక రోజు పోలీసులు వచ్చి ఒక దొంగతనం కేసులో తల్లి ముందే కొడుకుని తీసుకుని వెళ్లారు.

అది చూసి మంగమ్మ బోరున విలపించింది. మొదటిసారి దొంగతనం చేసినప్పుడే మందలించి ఉంటే ఇంత దూరం వచ్చేది కాదు కదా అని కుమిలిపోయింది. ★

## మెదడుకు మేత

ఆకాశంలో 60 గదులు, గది గదికో సిపాయి, సిపాయికో తుపాకీ.. ఏమిటది?

జవాబు : తేనెపట్టు

## మంచిమాట

ఇతరులకు మన మాటలు చెప్పడం కాదు, మన జీవితాన్ని ఆదర్శంగా చూపాలి.



# వారఫలాలు

29 జూలై - 4 ఆగష్టు, 2024




సింహంభట్ల సుబ్బారావు
6300674054


### మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆత్మీయులతో కష్టసుఖాలు పంచుకుంటారు. అనుకున్న రాబడి దక్కుతుంది. ముందడుగు వేసి విజయాలు సాధిస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు ఆశించినంత లాభాలు అందుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు సమస్యలు, వివాదాలు తొలగుతాయి. 3,4 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్యం. శివస్తోత్రాలు పఠించండి.

### వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలు చేపట్టి అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. ఆత్మీయులతో మంచీచెడ్డా విచారిస్తారు. ఆదాయం గతం కంటే కొంత మెరుగు. సమాజంలో విశేష గౌరవం. ఉద్యోగస్తులకు ముఖ్య విషయాలు తెలుస్తాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడా కారులకు విశేష లాభదాయకమైన కాలం. 29,30 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. వృథాఖర్చులు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

### మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొన్ని సమస్యలు తీరి ఊరటచెందుతారు. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఒక సంఘటన విశేషంగా ఆకట్టుకుంటుంది. చిరకాల ప్రత్యర్థులు అనుకూలురుగా మారి సహాయపడతారు. వ్యాపారస్తులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులు అనుకున్న లక్ష్యాలవైపు సాగుతారు. కళాకారులు, రచయితలు, పరిశోధకులకు గతం కంటే మెరుగ్గాఉంటుంది. 2,3 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. శివాష్టకం పఠించండి.

### కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు కొంతమేర పరిష్కారమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. అనుకున్నది సాధించాలన్న పట్టుదల. ఇంటి నిర్మాణాలు. విద్యార్థులకు ఫలితాల ఊరట. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు. ఉద్యోగస్తులకు ఒక సమాచారం మరింత సంతోషం. 1,2 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. విష్ణుసహస్రనామం పారాయణ చేయండి.

### సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఇతరుల కష్టసుఖాలు సైతం పంచుకుంటారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందడుగు వేస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారస్తుల యత్నాలుసానుకూలం. ఉద్యోగులకు విధుల్లో మరింత ఉత్సాహం. పారిశ్రామికవేత్తలు,రచయితలు, క్రీడాకారులకు అనుకూల వాతావరణం. 29,30 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. ఆంజనేయ స్తోత్రాలు పఠించండి.

### కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆర్థిక పరిస్థితి మెరుగుపడి రుణాలు తీరుస్తారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వివాహాది వేడుకల నిర్వహణపై బంధువులతో చర్చిస్తారు. భూములు, ఇళ్ల కొనుగోలు యత్నాలు కొంత కలిసివస్తాయి. ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో అవాంతరాలు తొలగుతాయి. 30,31 తేదీల్లో దూర ప్రయాణాలు. బంధువులతో విభేదాలు. దత్తస్తోత్రాలు పఠించండి.

### తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆలోచనలు కలిసివస్తాయి. ఆదాయం మునుపటికంటే మెరుగ్గాఉంటుంది. సంఘంలో ఆదరణ పొందుతారు. మీ మనస్సును నొప్పించిన వారే ప్రశంసలు కురిపిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి.వాహనాలు, ఆభరణాల కొనుగోలు. దేవాలయాల సందర్శన. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. 2,3 తేదీలలో ధన వ్యయం. శారీరక రుగ్మతలు. కాలభైరవాష్టకం పఠించండి.

### వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థికంగా గతం కంటే మెరుగైన పరిస్థితి ఉంటుంది. విద్యార్థుల శ్రమ ఫలించే సమయం. వాహనాలు, భూములు కొనుగోలు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. శ్రమకు తగిన ఫలితం. వ్యాపారస్తులకు నూతనోత్సాహం. ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతం. కళాకారులు, పారిశ్రామిక వేత్తలు, పరిశోధకుల కృషి ఫలిస్తుంది. 3,4 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

### ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆర్థిక విషయాలు నిరాశాజనకంగా ఉంటాయి. రుణయత్నాలు ముమ్మరం చేస్తారు. ఉద్యోగయత్నాలు మందగిస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగస్తులు మరింత పనిభారం మోయాల్సిన పరిస్థితి. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు ఒడుదుడుకులు, ఒత్తిడులు. 30,31 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. స్వల్ప ధనలబ్ధి. లక్ష్మీదేవి స్తోత్రాలు పఠించండి.

### మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ముఖ్య కార్యక్రమాలను అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు దక్కి ఉత్సాహంగా గడుపుతారు. రావలసిన డబ్బు సకాలంలో అందుతుంది. యుక్తితో కార్యసాధనలో విజయం. కోర్టు వ్యవహారాలలో కొంత అనుకూలత. ఉద్యోగస్తులకు ఊహించని మార్పులు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు గతం కంటే మెరుగైన పరిస్థితులు. 29,30 తేదీల్లో దూరప్రయాణాలు. దేవాలయ దర్శనాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

### కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

నూతన ఉద్యోగాలు దక్కే అవకాశం. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ముఖ్యకార్యక్రమాలలో విజయం సాధిస్తారు. కొన్ని హఠాత్తు నిర్ణయాలు. వ్యాపారస్తులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగులు కొన్ని సమస్యలు అధిగమిస్తారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, కళా కారులకు ఊహించని అవకాశాలు దక్కవచ్చు. 31,1 తేదీల్లో ఖర్చులు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

### మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

చేపట్టిన కార్యక్రమాలు కొంత నిదానిస్తాయి. కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా పూర్తి చేస్తారు. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభించవచ్చు. వ్యాపారస్తులకు కొంత ఆలస్యంగా పెట్టుబడులు. ఉద్యోగస్తులకు విధుల్లో ప్రోత్సాహకరం. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరమైన కాలం. 30,31 తేదీల్లో వృథా ఖర్చులు. దుర్గాదేవికి కుంకుమార్చన మంచిది.

నిర్వహణ : పోపూరి విశ్వనాథ్ 9133197111

# పదరసం-474

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | | 3 | | 4 | | 5 |
| | | | | 6 | | | | | |
| 7 | | | | | | 8 | | 9 | |
| | | 10 | | | | | | | |
| 11 | 12 | | | | | 13 | | | 14 |
| | | | 15 | | | | | 16 | |
| 17 | | | | | 18 | | | | |
| | | | | 19 | | | | | |
| 20 | | | 21 | | 22 | | 23 | | 24 |
| | | | 25 | | | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) జాతర (4)
4) తిరగబడ్డ ఒక పూవు, చర్మవ్యాధి (3)
6) దారు, దండము (2)
7) ఉపద్రవం, గాబరా (3)
8) నెలవు (4)
10) ఒక పని కారణంగా కలిగే పరిస్థితి/ పరిణామం (5)
11) తిరగబడ్డ తలపు, భయం (2)
13) శ్వాససంబంధ వ్యాధి, ధైర్యం (2)
15) నాలుగో భాగం (2)
16) పశువుల కాలి డెక్క (2)
17) తన్మయం, తాదాత్మ్యం (4)
18) నవమల్లిక (4)
19) ..కారం చుట్టడమంటే మొదలుపెట్టడం (1)
20) మన్నన, మంచిగా చూచు (4)
23) ఉత్సవం (3)
25) (శృంగార) గీతావిశేషం (3)

**నిలువు**

1) తాలింపు మరోలా (5)
2) జిల్లాలోని ఒక భాగం పైకొచ్చింది (4)
3) బీడు (2)
4) తెరిపి, ఉపశమనం సరిగాలేదు (3)
5) కుదువ (3)
6) వెన్నెలకు విచ్చుకునేది (5)
8) ఒక ప్రముఖమైన రాగం (6)
9) రోగం కారణంగా తినే తేలికపాటి ఆహారం (2)
12) చెల్లాచెదురు (6)
14) పక్షి (2)
15) త్రాడు, ఉచ్చు (2)
16) పచ్చపిట్ట (4)
21) పైకొచ్చిన చతురత గల స్త్రీ (2)
22) జూదమాడే పలక (2)
23) వరుస (2)
24) సిమెంటు నేల (2)

## పదరసం - 473 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తు[1] | నా | తు[2] | న | క[3] | లు | | | | ని[4] |
| చ | | ద | | డ | | పి[5] | చి[6] | కా | రీ |
| త[7] | న | కు | మూ[8] | లి | న[9] | | రు | | క్ష |
| ప్ప | | | ర్గ | | ఖ[10] | జా | నా | | ణ |
| కుం | | ఏ[11] | ద | కా | శి | | మా[12] | య[13] | |
| డ[14] | ఎం[15] | | ర్శి | | ఖ | | | మ[16] | లి |
| | ద | | | | ప[17] | ప్ర | అ | ధ | |
| వి[18] | రో | ధి[19] | | | ర్యం | | | ర్మ | |
| డ | | అ[20] | య | స్కాం[21] | తం | | తు[22] | రా | యి |
| అ[23] | గ్గు | వ | | దం | | ఓం[24] | | జు | |

అరుణ

'హనుమాన్' వంటి సూపర్ హిట్ మూవీ తర్వాత ప్రైమ్ షో ఎంటర్ టైన్ మెంట్ సంస్థ నుంచి సినిమా వస్తోందంటే సహజంగానే అందరిలోనూ అంచనాలు ఉంటాయి. ప్రభాస్ సూపర్ హిట్ మూవీ 'డార్లింగ్' పేరును దీనికి పెట్టారంటే సమ్ థింగ్ స్పెషల్ ఉంటుందని ఊహించుకుంటారు. 'మల్లేశం', 'బలగం' సినిమాలతోనూ, 'సేవ్ ద టైగర్' వెబ్ సీరిస్ తోనూ ప్రేక్షకుల మనుసుల్ని దోచుకున్న ప్రియదర్శి హీరోగా నటించిన సినిమా అంటే కాస్తంత సెన్సిబుల్ గానో లేక వినోదాత్మకంగానో ఉంటుందని ఆశపడతారు. మరి ఈ అంచనాలను 'డార్లింగ్' ఏ మేరకు అందుకుందో తెలుసుకుందాం.

# అంచనాలు అందుకోలేక తడబడిన Darling



రాఘువ (ప్రియదర్శి)కు చిన్నప్పటి నుంచి మంచిగా చదువుకుని, చక్కగా పెళ్లి చేసుకుని, హనీమూన్‌కు ప్యారిస్ వెళ్లాలనేది కల. ఉద్యోగంలో స్థిరపడినా పెళ్లి కావడం లేదని బాధపడుతున్న రాఘవకు ఎట్టకేలకు సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో పెళ్లి కుదురుతుంది. అయితే ఆమె సరిగ్గా పెళ్లి సమయానికి బోయ్ ఫ్రెండ్‌తో కలిసి వెళ్లి పోతుంది. ఇక జీవితంలో తనకు పెళ్లి కాదనే బాధతో ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్లిన రాఘవకు అక్కడ ఆనంది (నభా నటేశ్) తారసపడుతుంది. ఆమె చెప్పిన మాటలకు కన్విన్స్ అయిన రాఘవ ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమించుకుంటాడు. అంతేకాదు... తనకు ఆనంది నే కరెక్ట్ అని భావించి ఆమెను పెళ్లి చేసుకుని ఇంటికి తీసుకొస్తాడు. అయితే ఆనందితో పాటు తన ఇంటిలో అడుగు పెట్టింది కేవలం ఒక అమ్మాయి మాత్రమే కాదని, ఆమెలోని మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ కారణంగా మరో నలుగురు వచ్చారని కాస్తంత ఆలస్యంగా గ్రహిస్తాడు. ఇలా స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న ఆనందిని రాఘవ్ తిరిగి ఎలా మామూలు మనిషిగా మార్చాడు? ఆనంది, మరో నలుగురు కాకుండా ఆమెలో ఉన్న ప్రియా ఎవరు? ఆమె నేపథ్యం ఏమిటీ? అనేదే 'డార్లింగ్' మూవీ.

విక్రమ్ హీరోగా శంకర్ తెరకెక్కించిన 'అపరిచితుడు'తో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ అనేది ప్రేక్షకుల బుర్రలోకి బాగానే చొరబడింది. ఆ సినిమా సక్సెస్ కావడంతో దానిని కామెడీ ట్రాక్స్‌గా మార్చి దర్శకులు చాలా సినిమాలలో పెట్టేశారు. అయితే... అలాంటి మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డ్ ఉన్న యువతి తన భార్య అయితే... ఆమెను భర్త ఎలా కాపాడుకున్నాడనే కథను 'డార్లింగ్' పేరుతో రాసుకున్నాడు దర్శకుడు అశ్విన్ రామ్. ఎంచుకున్న కాన్సెప్ట్ బాగానే ఉన్నా, మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్‌కు ఆనంది లోనుకావడానికి, ఆయా వ్యక్తుల ప్రభావానికి గురి కావడానికి, ఆ తర్వాత ఆ మానసిక స్థితిని అధిగమించడానికి దర్శకుడు చూపించే కారణాలేవీ కన్విన్సింగ్‌గా లేవు. దాంతో ఇదేదో టైమ్ పాస్ మూవీగా మారిపోయింది. భార్యలోని ఈ వింత రోగానికి భయపడే భర్తగా ప్రియదర్శితో కామెడీ చేయించారు తప్పితే ఇందులో వివక్షకు గురైన మహిళల వ్యథను తెర మీద ప్రభావవంతంగా చూపించలేకపోయారు. దాంతో పైపై పూతగా మల్టిపుల్ పర్సనల్ డిజార్డర్ అనేది మిగిలిపోయింది. సినిమాలోని కొన్ని సన్నివేశాలు ఆసక్తికరంగా ఉన్నా... మొత్తంగా చూసినప్పుడు దర్శకుడు అశ్విన్ రామ్ ఏం చెప్పాలనుకున్నాడో దానిని చెప్పలేదనే విషయం అర్థమైపోతుంది.

నటీనటులలో ప్రియదర్శి తన పాత్రకు చక్కని న్యాయమే చేకూర్చాడు. కానీ మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న యువతిగా నభా నటేశ్ మెప్పించలేకపోయింది. ఆమెపై చిత్రీకరించిన సన్నివేశాలు అమెచ్యూర్‌గా ఉన్నాయి. ఇతర ప్రధాన పాత్రలను మురళీధర్ గౌడ్, కృష్ణతేజ, విష్ణు, కళ్యాణీరాజ్, అనన్య నాగళ్ళ, మొయిన్ తదితరులు చేశారు. బ్రహ్మానందం, సంజయ్ స్వరూప్, రఘుబాబు, జీవన్, నిహారిక కొన్ని సన్నివేశాలలో కనిపిస్తారు. హేమంత్ సంభాషణలు ఫర్వాలేదు కానీ వివేక్ సాగర్ స్వరాలు పెద్దంత ఆకట్టుకునేలా లేవు. సినిమా నిడివి కూడా ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టేదే.

ప్రైమ్ షో ఎంటర్ టైన్ మెంట్స్ అధినేత కె. నిరంజన్ రెడ్డి ఆయన శ్రీమతి చైతన్య 'హనుమాన్' సినిమాతోనే చిత్రసీమలోకి నిర్మాతలుగా అడుగు పెట్టారనే భావన చాలామందికి ఉంది. కానీ వారు అమెరికాలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ రంగంలో కొంత కాలంగా ఉన్నారు. అలాగే తెలుగులో 'హౌస్ అరెస్ట్, బోయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' వంటి చిత్రాలను నిర్మించారు. రాజేష్ టచ్ రివర్ మూవీ 'సైనైడ్'కు నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. అయితే.. 'హనుమాన్' తర్వాత వారు నిర్మించిన స్ట్రయిట్ తెలుగు సినిమా 'డార్లింగ్'. ఈ మధ్యలోనూ కొన్ని అనువాద చిత్రాలను తెలుగులో పంపిణీ చేశారు. ప్రస్తుతం 'జై హనుమాన్'తో పాటు పాన్ ఇండియా స్థాయిలో సాయిధరమ్ తేజ్‌తో మూవీని నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఆగస్ట్ 15న రాబోతున్న పూరి జగన్నాథ్ – రామ్ పోతినేని 'డబుల్ ఇస్మార్ట్' సినిమా ఐదు భాషల వరల్డ్ థియేట్రికల్ రైట్స్‌ను ప్రైమ్ షో ఎంటర్ టైన్‌మెంట్స్ సంస్థే సొంతం చేసుకుంది. మరి 'డార్లింగ్'తో కమర్షియల్‌గా డీలాపడ్డ నిరంజన్‌రెడ్డి 'డబుల్ ఇస్మార్ట్'తో ఆ లోటును అధిగమిస్తారేమో చూడాలి. 'హనుమాన్' నిర్మాత సినిమా అనే భావనతో 'డార్లింగ్'కు వెళ్లే వారికి ఇదో పీడకలగా పరిణమిస్తుందంటే అతిశయోక్తి కాదు!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.90/-



వెల : ₹.390/-




వెల : ₹.220/-




వెల : ₹.360/-




వెల : ₹.200/-




వెల : ₹.360/-




వెల : ₹.300/-



వెల : ₹.200/-




వెల : ₹.90/-




వెల : ₹.100/-




వెల : ₹.250/-




వెల : ₹.799/-




వెల :₹.495/-




వెల : ₹.549/-




వెల : ₹.399/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 38

